

# 587వ అన్నమాచార్య జయంత్యుత్సవ ప్రత్యేక సంచిక



*With Best Compliments From :*



# SREE KANAKA MAHALAKSHMI SILKS

★ ★ ★

**MAIN ROAD**
**JAGADAMBA CENTRE, VISAKHAPATNAM**

శ్రీ తాళ్ళపాక అన్నమాచార్య జయంత్యుత్సవ విశేషసంచిక

( 587 వ జయంతి సందర్భంగా ప్రచురితం )

Nss Sastry
2.10.95.

It has Registered under the societies Registration Act. XXI of 1860 (Society No. 184 of 1987).

## EXECUTIVE COMMITTEE OF ABHINAYA ARTS ACADEMY

| | | |
|---|---|---|
| 1. | President | **Sri K. PARVATI KUMAR,**<br>International Chairman,<br>The World Teacher Trust. |
| 2. | Vice-President | **Sri B.V. Sukumar** |
| 3. | Vice-President | **Smt. B. Rama Devi** |
| 4. | Vice-President | **Sri N.V.S. Murty** |
| 5. | Vice-President | **Dr. H.R. Murty** |
| 6. | General Secretary | **Sri B.V. Krishna Kumar** |
| 7. | Treasurer | **Sri Ch. Sattibabu** |
| 8. | Executive Member | **Sri A. Rami Reddy** |
| 9. | Executive Member | **Sri B. Sitaram** |
| 10. | Executive Member | **Sri B.S. Naidu** |
| 11. | Executive Member | **Sri N.V. Chakravarti** |
| 12. | Executive Member | **Sri K. Sivasankar** |
| 13. | Executive Member | **Smt. N. Nirmala** |
| 14. | Executive Member | **Sri W.B. Sankar** |

అన్న మయ్య సాక్షిగా ---

అభినయ ఆర్ట్ అకాడమీ ఆవిర్భవించి తొమ్మిది సంవత్సరానయింది. ప్రసిద్ధ వాగ్గేయకారుల కీర్తనలను, పదాలను ప్రజలకు సంగీత రూపంలో, నృత్యరూపంలో దర్శింపజేసి వాటి ద్వారా ఆధ్యాత్మికతను, విచక్షణ శక్తిని ప్రజలకు అందజేయటమే పరమావధిగా ప్రారంభమయిన ఈ సంస్థ మీ అందరి సహకారంతో దిన దిన ప్రవర్ధమాన మవుతూ ఎదుగు తోంది. సంస్కృతీ కార్యక్రమాలకు కాణాచిగా రూపు దిద్దు కుంటున్న విశాఖనగరంలో ఒక చక్కని సంస్థగా పేరు నిలబెట్టుకుంది. ఈ ప్రోత్సాహం మాకు మిరింత ఉత్సాహాన్ని కలుగ జేస్తుంది. దానితో బాటు సంస్థకు వున్న గురుతర బాధ్యతలనూ గుర్తు చేస్తోంది. విశాఖనగర సాగర తీరంలో **1992** వ సంవత్సరంలో అత్యద్భుతమైన రీతిలో మలచబడిన శ్రీ అన్న మాచార్యుల వారి విగ్రహ ప్రతిష్ఠపన జరిగింది. అప్పటి నుండీ క్రమం తప్పకుండా అన్న మయ్య పదాలు విశాఖనగర వాసుల వీనుల విందు చేస్తున్నా యి. అన్న మయ్య సాక్షిగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగుతున్నా యి. ఏటా అన్న మయ్య రచనల సారం నిండిన వ్యాసాలు ప్రముఖుల చేత వ్రాయించి వాటిని ప్రచురించి తెలుగు వారికి అందించటమూ తన భాగ్యంగా సంస్థ భావిస్తోంది.

ఈ మహాయగ్న ంలో అనేకమంది అనేకరకాలుగా తమ సహాయం అందజేస్తు న్నా రు. వారందరికీ ఈ సందర్భంగా అకాడమీ మనః పూర్వక కృతజ్ఞతలు తెలియ జేస్తోంది.

అందరికీ నమోవాకాలు

____అభినయ ఆర్ట్స్ అకాడమీ.

సంకీర్తన -----

అభ్యుదయ భావాలకు ఆద్యుడు అత్యద్భుత పదకర్త శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల వారి 588 వ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకుని వెలువరిస్తున్న ప్రత్యేక విశేష సంచిక ఇది.

ద్రవిడాగమ సార్వభౌమునిగా, దేశి కవితోద్యమ నిర్మాతగా, పద కవితా పితామహునిగా 32వేల పదాలను అల్లి తెలుగు వారికి అందించిన అమృతమూర్తి అన్నమయ్య

అసూర్యం పశ్యగా నాలుగు శతాబ్దాలకు పైబడి వుండి పోయిన అమూల్య సాహిత్యం శ్రీ వేటూరి ప్రభాకరుని ప్రయత్నంతో వెలుగు చూడటం, శ్రీ రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మ వంటి మహామహుల పరిశోధనలతో కృతులు వేయి ప్రతులు సంతరించు కోవటం, శ్రీ పి.వి.ఆర్.కె. ప్రాసాద్ గారి సత్ప్రయత్న ఫలితంగా అచ్చులో మరింత ప్రాచుర్యం పొందటం ఇవన్నీ తెలిసిన విషయాలే1

త్యాగరాజు, ముత్తుస్వామి దీక్షితార్, శ్యామశాస్త్రి మొదలయిన మహామహుల పై అన్నమయ్య ప్రభావం ఎంతో వుందనేది విదితమే. వేమన తన పద్యాలలో వెలిబుచ్చిన భావాలు ఎన్నో అంతకు ముందు అన్నమయ్య పదాలలో చోటు చేసుకున్నవే!

ఈ మహాకవి రచనలపై ఎన్నో పరిశోధనలు ఈ మధ్య కాలంలో జరిగేయి! జరుగు తున్నాయి.! అయితే జరగవలసింది ఇంకా ఎంతో వుంది! అకాడమీ అభ్యర్థించిన దేతడవుగా తమ అమూల్య పరిశోధన కృతులను ఈ సంచికలో ముద్రించే నిమిత్తం పంపిన రచయిత లందరికీ నమోవాకాలు.

ఈ రచనలను ఒక చోట చేర్చి పుస్తకంగా రూపాలదించే ప్రయత్నంలో సహాయ పడిన వ్యక్తులకు, చేయూత నిచ్చిన సంస్థలకూ కృతజ్ఞతలు. ఈ సంస్థ సారధి శ్రీమతి రమాదేవి ధన్యురాలు.

'శృతువై శాస్త్రములై పురాణకధలైసుజ్ఞానసారంబులై ---' అంటూ తాతగారి రచనల విలువను వివరించి వాటిని భాండాగారంలో భద్రపరచి ఈ తరానికి అందించటానికి తోడ్పడిన శ్రీ అన్నమయ్య మనుమడు శ్రీ తాళ్ళపాక చిన తిరుమలాచార్యుని కంటే గొప్ప సంపాదకుడు భూమండలం మీద వేరె వరుంటారు? వాటని సంరక్షించు కోలేని అయోగ్యులు కావటం మన దురదృష్టం. హరి అవతార మితడు అన్నమయ్య

అరయ మాగురువితడు అన్నమయ్య

శెలవ్

ద్విభష్యం రాజేశ్వర రావు

9-4-95.

*With best compliments from :*

# SRI SURYA FILMS

**VISAKHAPATNAM**

# A HEALING TOUCH

## T.T. DEVASTHANAMS INTRODUCES
## SRI BALAJI AROGYAVARAPRASADINI SCHEME

For ages, Tirumala, the abode of Lord Venkateswara, has been a great centre of pilgrimage. Thousands of devotees visit the sacred hills every day and offer their solemn prayers to the Lord for their spiritual and physical well-being.

Alleviating human suffering has been a part of dedicated efforts of TTD to the mankind. TTD already manages a Leprosorium, centre for physically handicapped, a poor home and also a central hospital. To provide the most advanced medical technology to the needy, the TTD has launched another monument, a blessing from the Lord by opening Sri Venkateswara Institute of Medical Sciences -- a sophisticated super speciality centre on the lines of AIIMS of New Delhi & JIMPER of Pondicherry and PGI of Chandigarh. Total well being of man is the aim of Sri Venkateswara Institute of Medical Sciences, which apart from offering service, training and education in medical sciences, also encourages Research and development.

The doors to such a state of the art technology should be open to our poor and disabled brethren.

With a view to achieving this, Sri Venkateswara Institute of Medical Sciences has introduced a New scheme Balaji Arogyavaraprasadini Scheme. To accomplish the goal of proving the sophisticated medical technology to every individual at an affordable rate, we invite the generous co-operation of philanthropists and the general public.

### The Scheme in essence :

A donor can make an endowment of Rs. 1000/- or multiples thereof / Rs. 1 lakh / Rs. 5 lakhs / Rs. 10 lakhs to T.T. Devasthanams which will in turn contribute matching grant. The entire amount will be deposited in fixed deposit in a nationalised Bank and the interest accrued on it will be utilised for providing free medical services to the poor and the needy.

A Chair in Sri Venkateswara Institute of Medical Sciences will be named after the donor who contributes Rs. 10 lakhs or above. These endowment chairs are purely research oriented.

- Donations can be made by any individual / family / company / firms etc.
- The name of the donor who endows Rs. 5 lakhs or more will be displayed prominently in the Reception hall of the hospital.
- The discharge ticket of the benefited patient will carry the name of the donor.

### ADDITIONAL BENEFIT AND FACILITIES :

- Donations to Sri balaji Arogyavaraprasadini Scheme are exempted from Income Tax under 80 (G).
- Paid rooms/ Air conditioned rooms will be allotted to family members of the donor in the hospital.
- Paid rooms can be named after donors who contribute a sum of Rs. 5 lakhs or above.
- By paying Rs. 5 lakhs and above, a donor may sponsor one operation per year.
- Donors can sponsor feeding of the in-patients and out-patients. They may also sponsor a travel fellowship for the faculty per year.

All donations, by D.D.s drawn in favour of the Executive Officer T.T. Devasthanams, Tirupati-517 501 (Andhra Pradesh) should reach the Director, Sri Venkateswara Institute of Medical Sciences, Tirupati along with the following particulars.

- Name and address along with the latest passport-size photographs of the family memebers of the donor who contributes Rs. 1 lakh or more.
- Name and address of the person to whom Income Tax Exemption Certificate is to be issued.

The donors are also welcome to offer equipment, vehicles etc. to SVIMS or even sponsor health camps in rural areas. If they so desire. Further details can be had from

**The Executive Officer**
**T.T. Devasthanams, Tirupati**
**or**
**The Director**
**Sri Venkateswara Institute of Medical Sciences, Tirupati**

**EXECUTIVE OFFICER**

# SRI VENKATESWARA NITHYA ANNADANAM TRUST

## TIRUPATI

**TTD Administrative Building, K.T. Road, Tirupati (A.P.)**

Regd. No. 18/94

**N. RAMESH KUMAR,** I.A.S.,
CHAIRMAN

*Dear Donor,*

There is no gift worthier and nobler than Annadana. In our country, giving food to the needy and poor is not merely a service, but a hoary tradition practised since vedic times. It is said that one who offers food is placed among the devas.

Sri Venkateswara Annadana Trust, aimed at providing free and wholesome food to the persons visiting Tirumala launched by the T.T.Devasthanams in 1985, has an over whelming response from philanthropists all over India.

**HOW THE SCHEME OPERATES:**

(I.) Pay a sum of Rs. 5 lakhs or multiples thereof to this scheme by (a) an Individual (b) a Family not exceeding 5 persons or (c) a group of two companies or firms and avail the following privileges:-

1. The Donor's name will be prominently displayed in the Dining Hall.
2. The name and gothram of the donor will be read in Srivari Koluvu by rotation.
3. The donor will be given free furnished accommodation at Tirumala for three days in a year.
4. Free Darshan with Harathi for 5 members during break on the three days will be arranged in a year.
5. The donor will be given a gold plated silver memento embossed with the images of the Lord and Sri Padmavathi Ammavaru (once only).
6. Income Tax Exemption under Section 80(G) of Income Tax Act.

The T.T.Devasthanams will in turn contribute an equal amount towards matching investment and deposit the entire amount in Fixed Deposit in a Nationalised Bank. Only the interest earned on it will be used to feed 15,000 pilgrims every day.

or

(II) Pay a sum of Rs.1,000/- or multiples thereof to the S.V.Nithya Annadana Scheme and get Income Tax Exemption Certificate under Section 80(G) if required.

## HOW TO SEND DONATIONS

The donations can be sent by way of Demand Draft drawn on any nationalised bank in favour of "Sri Venkateswara Nithya Annadana Trust" and send it to the Executive Officer, T.T.Devasthanams, Tirupathi (Andhra Pradesh).

Further details can be had from:-
The Executive Officer,
Tirumala Tirupathi Devasthanams,
T.T.D. Administrative Building,
Tirupati - 517 501.

**JOIN THE NITHYA ANNADANA SCHEME AND HAVE THE PRIDE OF PARTNERSHIP IN THIS SACRED SERVICE.**

With Best Compliments from

# *Subhajit Roy*

**VISAKHAPATNAM**



*With Best Compliments From*

# PRAGATI ART PRINTERS

**HYDERABAD**

# "అన్నమయ్య సంకీర్తనలు - సంగీత వైవిధ్యం"

డా॥ తుమ్మల శ్రీనివాస్.

భక్తుడయిన అన్నమయ్య వేంకటేశ్వరుని కంకితంగా 32వేల ఆధ్యాత్మిక, శృంగార సంకీర్తనలను రాశాడు. ఈ సంకీర్తనలు రాశిలోనూ వాసిలోను గణనీయంగా వున్నాయి. అన్నమయ్య సంకీర్తనల వల్ల ఆనాటి సాంఘిక, రాజకీయ పరిస్థితుల, సంస్కృతి సంప్రదాయాలు తెలుసుకోవచ్చు. తెలుస్తున్నాయి.

అన్నమయ్య సంకీర్తనల్లో వున్న సంగీతాన్ని గురించీ, ఆనాటి గాన పద్ధతులు గురించి తెలుసుకోవడానికి ఆధారాలు తక్కువ కారణం అన్నమయ్య సంకీర్తనల్లో వున్న సంగీతాన్ని గురించీ, ఆనాటి గాన పద్ధతులు గురించి తెలుసుకోవడానికి ఆధారాలు తక్కువ కారణం అన్నమయ్య సంకీర్తనలకు స్వరాలలో కూడిన వర్ణమెట్లు లేక పోవడమే. అందువల్లే ఈనాడు సంగీత విద్వాంసులు పలువిధాలుగా అన్నమయ్య సంకీర్తనలకు స్వర కల్పనలు చేసి తమ ·చేమేరకు పాతుకుంటూ ప్రచారం చేస్తున్నారు. ఇది చాలా వరకు హర్షించదగ్గ విషయమే గానీ, ఇందులో కొంత వివాదం కూడ లేక పోలేదు. ఒక సంకీర్తనకు వివిధ రకాల సంగీత బాణీలు వుండడంవల్ల పది సంప్రదాయ సిద్ధమైన బాణీయే నిర్ణయించడం కష్టం. దీని మూలంగా సంకీర్తన బాణి, స్థిరరూపాన్ని పొందలేక పోతోంది.

15 వ.శ. నాటికి సంగీత పరమైన వర్ణమెట్లు గ్రంథస్థం కాలేదనే చెప్పాలి. నిజానికి వందేండ్లకు పూర్వం సంగీతమంతా మౌఖిక ప్రచారం ద్వారానే కొనసాగి వుండాలి. లేఖనా, అచ్చుసౌకర్యాలు ఏర్పాడ్డాకే సప్తస్వరబంధమైన సంగీతం గ్రంథస్థమై వుంటుంది.

అన్నమయ్య సంకీర్తనల్లోని సంగీతాంశాలు గురించి చాల వివాదం వుంది. ఈ సంకీర్తనలను రాగి రేకులమీదికెక్కించిన వారు రాగాల పేర్లను తెలిపారే గానీ, వాటి తాళగుర్తులను మాత్రం నిర్దిష్టంగా ఇవ్వలేదు. "రాగతాళములలో రాగముకంటె తాళమే ప్రబల తరమైనది. రాగమును మార్చినంత సులభముగా, ధారాళముగా పాట తాళమును మార్చలేము. పాటయందలి యక్షరములు ప్రాయశఃతాళగతిని బట్టియే కూర్చమడియుండును. ఇట్టిచో రాగములను మాత్రము పేర్కొని, రేకులను చెక్కించినవారు తాళములనేల చెప్పరైరో ఊహించుట కష్టము." అంటారు రాళ్ళపల్లి వారు, అన్నమయ్య సంకీర్తనలను పరిశీలిస్తూ.

అన్నమయ్య సంకీర్తనల్లోని సంగీతం బోధపడక పోవడానికి ప్రధానంగా కింది కారణాలను చెప్పుకోవచ్చు. 1. సంకీర్తనలను రాగి రేకుల మీదికెక్కించినవారు రాగాలకు సంబంధించిన స్వర మెట్లునూ, తాళగుర్తులను ఇవ్వక పోవడం. 2. అన్నమయ్య కాలంలో సంగీతం గౌణమై, భక్తి ప్రధానంగా వుండడం. 3. త్యాగయ్యాది వాగేయకారులవలె అన్నమయ్యకు శిష్యపరంపర లేక కోవతంమొదలైనవి.

అన్నమయ్య సంకీర్తనల్లోని సంగీతం కనుమరుగైనంత మాత్రానన ఆయన వాగేయకారుడు కాడా ? అంటే అన్నమయ్య గొప్ప వాగేయకారుడు, సంకీర్తనాచార్యుడు, లక్షణకారుడు, నిద్రావస్థలో అస్తవ్యస్తంగా కొట్టు మిట్టాడుతున్న తెలుగు పదానికి నాజూకైన నడకలు నేర్చిన వాడు అన్నమయ్య. తెలుగు పదానికి సంకీర్తనత్వాన్ని నిర్దేశించిన వాడు అన్నమయ్య. పదరచనా వైవిద్యంలో తరువాత వాగేయ కారులకు మార్గాన్ని చూపెట్టినవాడు అన్నమయ్య. ఇటువంటి మహనీయుణ్ణి గుర్తించి స్మరించడం మన కర్తవ్యంగా భావించాలి.

అన్నమయ్య సంకీర్తనల్లో అమరసింధు, ఆందోళి, ఆవాలి, కొంతమలహరి, దేశాక్షి, పిసాళం, ఫలపంజరం, భలాటి, శుద్ధదేశి, శుద్ధవసంతం, బౌళిరామక్రియ, సామనరాళి మొదలైన అపురూప రాగాలెన్నో వున్నాయి. అరభి, ఆహరి, కన్నడగౌళ, కాంబోజి, కుంతలవరాళి, కేదారగౌళ, గౌళ, తోడి, దేవగాంధారి, దేశి, ధన్యాసి, నాట, నీలాంబరి, బౌళి, భూపాలం, భైరవి, మధ్యమావతి, మలహరి, ముఖారి, రీతిగౌళ, లలిత, వరాళి, వసంత, శంకరాభరణం, శ్రీ, సావేరి, సౌరాష్ట్ర, హిందూళం, మొదలైన రాగాలు ఈ నాటికి బహుళ ప్రచారంలో వున్నాయి.

72మేళ పద్ధతి ప్రకారం అన్నమయ్య సంకీర్తనల్లో వున్న రాగాలను పరిశీలించినట్లయితే జనకరాగాలూ వున్నాయి. జన్యరాగాలు వున్నాయి. జనక రాగాలంటే, ఆరోహణ అవరోహణ స్థాయిల్లో, క్రమపద్ధతిలో సప్తస్వరాలూ వుండే, ఆరోహణ - అవరోహణ స్థాయిల్లో ఒకే రకమైన స్వరస్థానాలు కలిగి వుండాలి. తోడి, మాళవగౌళ, శంకరాభరణం - మొదలైనవి అన్నమయ్య వాడిన జనకరాగాలు.

అన్నమయ్య వాడిన జన్యరాగాల్లో వర్జ్యరాగాలూ, వక్రరాగాలూ, ఉపాంగ రాగాలూ, భాషాంగ రాగాలు వున్నాయి. ఆరోహణ స్థాయిలో గానీ, అవరోహణ స్థాయిలో గానీ లేక రెండు స్థాయిల్లో గాని ఏవైనా కొన్ని స్వరాలు లోపిస్తే వాటిని వర్జ్య రాగాలంటారు. అన్నమయ్య సంకీర్తనల్లో వున్న ఆరభి, కాంభోజి, గౌళ, నాట, మధ్యమావతి, మాళవి, లలిత - మొదలైన వాటిని వర్జ్య రాగాలకు ఉదాహరణంగా చెప్పుకోవచ్చు.

ఆరోహణలోగానీ, అవరోహణలో గానీ లేక రెండుస్థాయిల్లో గానీ స్వరాలు వక్రంగా వుంటే వాటిని వక్రరగాలంటారు. అన్నమయ్య

సంకీర్తనల్లో వున్న వరాళి, గుండక్రియ, ఆహిరినాట - మొదలైన వాటిటి వక్రరాగాలకు ఉదాహరణంగా చెప్పుకోవచ్చు.

ఉసాంగ రాగాలంటే అన్య స్వరాలకు వీలులేని రాగాలు, అన్నమయ్య వాడిన హిందోళం, భూపాలం - మొదలైన వాటిని ఉపాంగ రాగాలుగా పేర్కొన వచ్చు.

అన్య స్వరాలకు వీలుండే రాగాలను భాషాంగ రాగాలంటారు. కాంభోజి, భైరవి - మొదలైన వాటిని అన్నమయ్య వాడిన భాషాంగ రాగాలకు ఉదాహరణంగా తీసుకోవచ్చు.

అన్నమయ్య సంకీర్తనల్లో నిషాదాంత్యరాగాలూ (నాగగాంధారి), దైవతాంత్య రాగాలూ (కురంజి) శుద్ధఛాయలో, సంకీర్ణ రాగాలూ (శంకరాభరణం, కాంభోజి, ధన్యాసి), ముక్తాంగ కంపిత, అర్ధకంపిత, కంపనిహీన రాగాలూ (మాళవగౌళ, హిందోళం, కుంతల వరాళి), సూర్యాంశ, చంద్రాంశ, సంధి ప్రకాశ రాగాలూ (శంకరాభరణం, కాంభోజి, బౌళి, వరాళి), సార్వకాలిక రాగాలూ (భైరావి, శంకగాభరణం), ఘనరాగాలూ (నాట, గౌళ, వరాళి, ఆరబి, శ్రీ), రక్తిరాగాలు (తోడి, శంకరాభరణం, హిందోళం) - మొదలైన రాగవిభజనకు చోటుంది.

అన్నమయ్య సంకీర్తనల్లో రాగాంశాలకే కాకుండ, తాళ గతులలకు కూడ సముచిత స్థానముంది. ఈ సంకీర్తనలకు 'ధాతు' (సంగీతం) కల్పన చేసిన రాళ్ళపల్లి, డా. పినాక పాణి, నేదుమారి కృష్ణమూర్తి, మంచాల జగన్నాధరావు మొదలైన ప్రముఖ సంగీత విద్వాంసులు, డా. వేటూరి ఆనందమూర్తి వంటి సాహితీ వేత్తలు - అన్నమయ్య సంకీర్తనల్లోని తాళాంశాలను గురించి చర్చించారు. ఈ సంకీర్తనల్లో వున్నటువంటి నడకనుబట్టి ప్రసిద్ధి చెందిన పదతాళాల్లోనూ (ధ్రువ, మధ్య, త్రిపుట, ఝంపె, అట, రూపక, ఏక), ఐదు జాతుల్లోను (తిశ), చతురశ్ర, ఖండే, మిశ్ర, సంకీర్ణ) ఈ సంకీర్తనలు ఒదిగి పోతాయని చెప్పడంలో సందేహం లేదు.

అన్నమయ్య సంకీర్తనల్లో 'దేశి - మార్గ' కవితా పద్ధతులు రెండూ కలసివున్నాయి. కాబట్టి వీటిలో జానపద, శాస్త్రీయ సంగీత బాణీలు రెండూ చోటు చేసుకున్నాయి.

*ఉదా. 1. ''కొలని దోపరికి - గొబ్బిళ్ళోయదు*
*కుల స్వామికిని - గొబ్బిళ్ళో''*
*2. ''సకలం హే సఖి జానామిత*
*త్ప్రకట విలాసం - పరమందధసే''*

ఈ మధ్యకాలంలో అన్నమయ్య సంకీర్తనలకు పలువురు సమకూర్చిన స్వరమెట్లును పరిశీలించినట్లుయితే పై విషయాలు స్పష్టంగా తెలుస్తాయి.

జానపద సంగీత బాణీలో సాగే అన్నమయ్య సంకీర్తనలను మాతు (సాహిత్యం) ప్రధాన రచనలనీ, శాస్త్రీయ సంగీత బాణీలో సాగే సంకీర్తనలను ధాతం (సంగీతం) ప్రధాన రచనలనీ, ధాతు-మాతు ప్రధాన రచనలని పేర్కొనవచ్చు.

సంగీతంతో కూడివున్న నాద బంధాన్ని ధాతు వనీ, సాహిత్యంతో కూడివున్న శబ్ద బంధాన్ని మాతు వని అంటారు. శబ్ద బంధం స గురు లఘువుల క్రమంలో సాగిందో, నాద బంధం కూడ అదే గురులఘువుల క్రమంలో సాగేటట్లు గానం చేస్తే దాన్ని మాతు ప్రధాన గాన పద్ధతంటారు. 'మాతు'వులో వున్నటువంటి భావాన్ని 'మాతువు' ద్వారా కాక, 'ధాతు'వు ద్వారా అంటే రాగాదుల్లో ఆవిష్కృతం చేసి గానం చేసే పద్ధతిని 'ధాతు' ప్రధాన గానపద్ధతంటారు. సంగీత సాహిత్యాలకు సమ ప్రాధాన్యతనిచ్చి గానం చేసే పద్ధతిని 'ధాతు -మాతు' ప్రధాన గాన పద్ధతంటారు.

జానపద సంగీత బాణీలో సాగే అన్నమయ్య సంకీర్తనల్లో ప్రధానంగా అల్లోనేరేళ్ళు, ఉగ్గు, ఏల, గొబ్బి, జాజర, తందానాన, మేలుకొలుపులు, మంగళహారతులు, లాలి, శోభనం, సువ్వి, సోది, తాత్త్విక గేయాలైన చిలక, తుమ్మెద హంస, జీవాత్మ, పరమాత్మ మొదలైన పదాలు కనబడుతాయి. ఈ జానపద సంకీర్తనల్లో సంగీతం పరిమిత స్థాయిలో వుంటుంది. రాగ స్వరూపం పరిమితం. వీటిలో తాళగతులు సులభశైలిలో వుంటాయి. జానపద బాణీలో వుండే సంకీర్తనలను నేర్చుకోవడం, ప్రదర్శించడం సులభం.

శాస్త్రీయ బాణీలో వున్న అన్నమయ్య సంకీర్తనల్లో సంగీత స్వరూపం విస్తృతంగా వుంటుంది. ఉదాహరణకు - రాళ్ళపల్లి వారు స్వరపరిచిన ''బ్రహ్మ కడిగిన పాదం'' )రాగం - ముఖారి, తాళం - ఆది) డా. పినాక పాణి గారు స్వరకల్పన చేసిన ''రాముడు రాఘవుడు రవికులదితడు'' (ధర్మవతి రాగం, ఆదితాళం) నేదునూరి కృష్ణమూర్తి గారు స్వర రచన చేసిన ''భావములోన - బాహ్యమునందును'' (రాగం, శుద్ధ దన్యాసి, తాళం, ఆది) మొదలైన సంకీర్తనల్లోని స్వరరచనలను పరిశీలించినట్లయితే పై విషయాలు తలుస్తాయి.

అన్నమయ్య రాసిన శృంగార సంకీర్తనలు, భక్తి సంకీర్తనలు, నృత్య సంకీర్తనలు మొదలైన వాటిని ధాతు-మాతు ప్రధాన గాన పద్ధతిలో చూడవచ్చు. నేదనూరి కృష్ణమూర్తి గారు స్వరపరిచిన ''ఏమొకొ చిగురుటధమున'' (రాగం-తిలంగ్ , తాళం-రూపకం) తిరుమల నల్లాన్ చక్రవర్తి వేంకట నారాయణాచార్యులు స్వరపరిచిన ''పొడగంటి మయ్య మిమ్ము పురుషోత్తమా'' (రాగం-శంకరాభరణం, తాళం-మిశ్రచాపు), రాళ్ళపల్లి వారు స్వరిపరిచిన ''అవరులు గురియగ ఆడినదే'' (శంకరాభరణరాగం, ఆదితాళం) మొదలైన సంకీర్తనల్లో వున్న విషయం తెలుస్తోంది.

అన్నమయ్య సంకీర్తనల్లో ప్రధానంగా ఆహిరి, కాంభోజి, కేదార్‌గౌళ, గుందిక్రియ, గౌళ, కాంభోజి, తోడి, ధన్యాసి, దేవగాంధారి, దేశాక్షి, దేశి, దేసాళం, నాట, నాద నామక్రియ, పాడి, బౌళి, భూపాలం, భైరవి, మధ్యమావతి, మలహరి, మాళవగౌళ, ముఖారి, రామక్రియ, లలిత వరాళి, వసంత, సాళంగం, సాళంగనాట, హిందోళ వసంతం - మెదలైన రాగాలున్నాయి.

అన్నమయ్య రాసిన మేలుకొలుపుల్లో భూపాలం, సువ్వి పాటల్లో కేదారగౌళ రాగాలు ప్రధానంగా వుంటే, అల్లో నేరేళ్లలో దేసాలం, సామంతం, భైరవి రాగాలు ప్రధానంగా వున్నాయి. గొబ్బి పాటల్లో దేసాళం, భైరవి, జాజర పాటల్లో ఆహిరి, కాంభోజి, భైరవి, మాళవ గౌళ, ముఖారి, సామంతం, హిందోళ వసంతం మెదలైన రాగాలు ప్రధానంగా వున్నాయి. అన్నమయ్య సోదిపాట తెలుగు కాంభోజి రాగంలో వుంది.

తందనాన పాటలో భైరవి, ఏలపాటలో దేసాళ రాగాలుంటే కోలాటపు పాటల్లో లలిత, వసంత, ముఖారి, శంకరాభరణం, బౌళి రామక్రియ, వసంత, పాడి, వరాళి సామంతం మొదలైన రాగాలు ఎక్కువగా వున్నాయి. చందమామ పాటల్లో రామక్రియ, సామంత రాగాలు ప్రధానగా వున్నాయి.

అన్నమయ్య శోభనపు పాటల్లో వరాళి, శంకరాభరణం, నాగవరాళి, సామంతం, దేశి, శుద్ధ వసంతం, వసంత, బౌళి, మాళవి పాటల్లో బౌళి, మాళవి, లలిత, భూపాలం, సాలంగనాట - మొదలైన రాగాలుంటే, హారతి పాటల్లో బౌళి, లలిత, శ్రీ, దుంగళ కౌశిక రాగాలు ప్రముఖంగా వున్నాయి. నివాళి పాటల్లో శంకరాభరణం, మలహరి, ఉయ్యాలపాటల్లో ఆహిరి ప్రధాన రాగాలుగా వున్నాయి. లాలి పాటల్లో శ్రీ, శంకరాభరణం, జోల పాటల్లో దేపాళం, మంగళగీతాల్లో లలిత రాగాలు ప్రముఖంగా వున్నాయి.

అన్నమయ్య తాత్విక గేయాలైన తుమ్మెద, చిలుక, హంస, జీవాత్మ, మనసుకు సంబంధించిన పాటల్లో ఆహిరి, కాంభోజి, గుండక్రియ, గౌళ, దేసాళం, పాడి, భూపాలం, భైరవి, జౌళి, ముఖారి, రామక్రియ, లలిత, శ్రీ, సామంతం మొతలైన రాగాలు ప్రధానంగా వున్నాయి.

అన్నమయ్య సంకీర్తనలు ఎక్కువ భాగం సామంత, ఆహిరి, కాంభోజి, దేశాళం, నాదనామక్రియ, పాడి, జౌళి, ముఖారి, రామక్రియ, లలిత, వరాళి, శంకరాభరణం, శ్రీ, సాళంగనాట మొదలైన రాగాల్లో వున్నాయి.

ఆబాలి, గమ్మ కాంబోది, ఘంటారవం, చెంచుమలహరి, జాళి, నారాయణి, దేశాక్షి, పిసాళం, ముఖారి పంతు, సౌరాష్ట్ర, కన్నడ బంగాళం, కోకిల పంచమం, కౌళి, ఛాయ, దేవక్రియ, పూరిభి, సామ, సావేరి, సౌరాష్ట్రగుర్జరి - మొదలైన రాగాల్లో అన్నమయ్య సంకీర్తనలు చాలా తక్కువగా వున్నాయి.

పై విధంగా అన్నమయ్య సంకీర్తనల్లోని సంగీత వైవిధ్యాన్ని పరిశీలించిన కొద్దీ - కొన్ని విషయాలు బయట పడుతూ వుంటాయని చెప్పడంలో సందేహంలేదు.

*With Best Compliments From*

# Coromandel Fertilisers Limited

P.B.No. 125
Visakhapatnam - 530 001

| Regd. Office |
| --- |
| 1-2-10 Sardar Patel Road, P.B.No. 1589<br>Secunderabad - 500 003. |

# అన్నమయ్య అధ్యాత్మసంకీర్తనలో ఆత్మ విచారం

MBSS
2.10.95

ఆర్. శివప్రసాద్

పద కవితాపితామహుడైన అన్నమాచార్యులు పదిహేనవ శతాబ్దంలో రాయలసీమలో అవతరించిన వైష్ణవ భాగవతోత్తముడు. ఇతడు వేలాది సంకీర్తనలు రచించి కలియుగ ప్రత్యక్ష దైవం అయిన తిరుమల వేంకటేశ్వరునికి అంకితం చేసిన త్యాగమూర్తి. ఇతని అధ్యాత్మ సంకీర్తనలలో శ్రీమహా విష్ణువు అవతార లీలలు, భక్తి జ్ఞాన వైరాగ్య నీతి బోధలు మిక్కుటంగా కనిపిస్తాయి. మహాత్ములు బాధా బందీలు లో చిక్కు కున్న మానవు లకు, అక్రమ మార్గంలో నడుస్తున్న మానవు లకు హిత బోధలు చేయడమే కాక తమ లో దోషాలు న్నా లేక పోయినా తమకు తాము ఆత్మబోధ చేసుకుంటారు. ఆత్మ పరిశీలన చేసుకుఒని తమను తాము దిద్దుకునే వారే జ్ఞానులు. అన్నమయ్య తాను వ్రాసిన వేలాది సంకీర్తనల్లో తనకు తాను అవి అన్నమయ్య కే కాక ఇతరులకు కూడా వర్తిస్తాయి. ఈ లోకం లోని బంధాలు, బంధువులు ఎప్పటికైనా తొలగి పోయేవే. వీటి వల్ల వట్టి ప్రయాన తప్ప, ప్రజలకు ఉద్ధరిచడానికి శేశాచలం పై అవతరించిన శ్రీనివాసుడే శాశ్వతం. ఆ స్వామి యే జీవుల బాధలను తొలగించే వాడు అని ఆత్మ విచారం చేసుకుంటూ అన్మమయ్య వ్రాసిన సంకీర్తనలను కొన్నిటిని ఇక్కడ పొందు పరచడం జరిగింది.

నారాయణా ! నీవు పంపడం వల్లనో, నాభగ్యం కొద్దీ అంటు కొని పిలువని పేరంటానికి వచ్చిన విధంగా అణగారిన కామాదులు ఒక్కొక్క నెపాన తిరుగుతూ బంధువుల వలె మధ్యకు చొచ్చుకొని తమను తామే చేయించి పడిపడి సేవకుల వలె తిరుగు తున్నాయి. చూడ కపోయినా చెడ్డగుణాలు తప్పులు పరిశీలించడానికి వూరూరా తలారులవలె వస్తున్నాయి. బంధాలనేవి ఎక్కడున్న విడిచి పెట్ట కుండా ఎదుటనే తోడు నీడల్లా తిరుగుతున్నాయి. తలుచుకోకుండా వున్నప్పటికీ సుఖాలనేవి తనువు తోపోరాడి చెల రేగి చెట్ల వలె పాతుకొని పోతున్నాయి. కాబట్టి వేడుక తోనీ రూపం నామనసులో నిలు పవయ్యా అంటూ అన్నమయ్య.

నారాయణ నీ పంపోనా భాగ్యమో ఇది
పేరు కొని పిలువని పేరటమై వున్నది||

వుడిగినా గామాదు లొక్కొక్క వ్యాజానవచ్చి సు
డిసి నడుము చొచ్చు చుట్టాలవలె ||
తడవ కున్నా గర్శలు తమ్ము దామె సేయించీ
బడి బడి దిరుగును బంట్లవలె ||

చూడకున్నా దుర్గుణాలు సొంట్లు సోదించవచ్చే
వాడ వాడ ల దల వరులవలె
యెడనున్నా లంపటాలు యెదుట నేపొలసిని
జోడువాయనాక తోడు నీడల వలె |

తల చుకున్నా భోగాలు తనువుతో బెన గీని
చెల రేగి గరడి లో జెట్లవలె
బలిమ శ్రీ వేంకటేశ భావము లో నీమూరితి
నిలుపవే యెందుకైనా నిగిడే నామానసు || (2-331)
అనే సంకీర్తన రచించాడు. .

అలాగే మరో సంకీర్తనలో అసలు తక్కినవన్ని ఎందుకు. చంచల మైన మనస్సును నిగ్రహించు కోవడమే ముక్తి. ఎక్కడి స్వర్గలోకం. ఎక్కడి వైభవం. ఎక్కడున్నాయి ఇవి అన్నీ. స్వర్గం ఎక్కడో లేదు. ఇక్కడే వుంది. యితరుల మంచి కోరడమే పుణ్యం. కాబట్టి వెంటనే ఈ ఇహాన్ని పరం చేసుకోవాలి. చుట్టాలెవరు. బంధువు లెవరు యింత మంది ఎందుకు. వెలుగైన లక్ష్మీ రమణుని తల చుకొని సుఖించడమే ముక్తి. ఎంత మంది దైవాలు. ఎందరు దేవతలు. ఎందుకు యింత మంది. దారి తెలుసు కొని వేంకట రమణుని పూజిస్తే ఇహం ఇదే పరం ఇదే అని ముక్తి మార్గాన్ని చూపుతూ అన్నమయ్య

ఇతరము లన్నియు నేమటికి
మతి చంచలమే మాను టపరము ||

ఎక్కడి సురపురమెక్కడి వైభవ
మెక్కడి విన్నియు నేమి టికి
యిక్కడనే పరహితమును బుణ్యము
గక్కున జేయుగ గల దిహ పరము ||

యెవ్వరు చుట్టము లెవ్వరు బంధువు
లెవ్వరిందరును నేమిటికి
రవ్వ గులక్ష్మీ రమణుని దలపుచు
యివ్వల దా సుఖియించుట పరము||

యెందరు దైవము లెందరు వేల్పులు
యెందరిందురును నేమి టికి
కందువెఱిగి వేంకటగిరి రమణుని
చింద లేక కొలచిన దిహపరము ||
అనే సంకీర్తన రచించాడు. (1-86)

తమకు కలుగు తున్న కీడుకు తమకు కర్మమే కారణం. ఇంత కన్నా ఏమి చేయవచ్చు. అనేక రకాలుగా బాధపడి నరుడు. తనకు తానై అనేక రకాల పనులు చేసి లేని పోని బంధాలకు లోనై. కష్టాలకు అధీనుడై తిరిగి

చనిపోవడమే గాని. బ్రాహ్మణుడై సాటిలేని వేద శాస్త్రాలన్నీ చదివి ఎంత లేని కోరిక తో అతిపాప పరుడై భయంతో అతి శయించి విరగబడడమే గాని. బ్రహ్మ విద్యామహా సుఖం పొందడం లేదు. లేనివి కావాలను కోవడం లేదు. ధీరమతులై తమ మనసుల్లో శ్రీ వేంకటేశ్వరుని కోరి చేరి సేవించడం ఎప్పుడు అని అన్నమయ్య విచారిస్తూ---

లేదు బ్రహ్మ విద్యా మహా సుఖమాం తమ
కీడు తమ కర్మ మేమి సేయ గవచ్చు||

నానా విధుల బొరలి నరుడు దానై వివిధ
మైన కర్మ ములే అను భవించి
లేని లంపటములకు లోనై దురితా ధీనులై క్రమ్మర దిరిగి పోవుటే కాని ||

పరగ నిన్ని ట బొడమి బ్రాహ్మణుడై
సరిలేని వేద శాస్త్ర ములు చదివి
అరుదయిన కాంక్ష చేన తిపాపపరులై
వెరవున బొడవెక్కివిరుగ బడుటే కాని||

చేరని పదార్థములే చేరగోరుట కాని చేరువనేయ మేలు సిద్ధింపదు
ధీరులై తమ లోన దిరు వేంకటేశ్వరుని
గోరియిటు భజింప గూడు టెన్న డు గాన||

అనే సంకీర్తన రచించాడు. **(1-254)**

ఇంకో సంకీర్తన లో మోక్షానికై పెద్ద గా శ్రమ పడవలసిన పని లేదు. సూక్ష్మం లోనే మోక్షం ఉంది. తరగని విజ్ఞానమే గొప్ప ఫలం. పాప చింతన మనసు లో ప్రవేశించ కుండా ఆపి తే గొప్ప దానాలు చేసినంత ఫలం. అలాగే కోపం అనే మంటలో కోరికల్ని కాల్చి వేస్తే పెద్ద ఎత్తున యజ్ఞాలు చేసినంత ఫలం. బంగారం పై ఆశవదులుకుంటే తనకు వేలకి వేలు ఘోర తపస్సులు చేసినంత ఫలం. అలాగే స్త్రీల వ్యామోహా బంధాలలో పడకుండా ఉండగలిగితే తీర్థాలు తిరిగి నంత ఫలం. శ్రీ వేంకటేశ్వరుని చేరి పూజించడమే అంతు లేని జన్మ ఫలం. అలాగే సావధానులై విన మ్రులై గురువు గారి పాదపద్మాలను సేవించడమే సర్వ శాస్త్రార్థ ఫలం అని అన్నమయ్య మానవుడు ఎలా ప్రవర్తించి తరించాలో చెబుతూ ----

ఏమియు జేయుగవద్దు యింతలోనె మోక్షము
దీమపు విజ్ఞానమే దివ్వోత్తు ఫలము ||

పాప చింత మదిలోన బారకుండా నిలిపితే
చేపట్టి దానములెల్లా జేసినంత ఫలము

కోపానలము లోన కోరికలు వేల్చి తేనే
యేపున యజ్ఞాలు సేసి యే చినంత ఫలము||

కనకముపై యాన కాదని పోదొబ్బి తేనే
తనకు వేవేలు ఘోర తపముల ఫలము
వని తల మోహముల వల బడకుండి తేనే
దినము కోటి తీర్థాలు దిరిగిన ఫలము ||

శ్రీ వేంకటేశ్వరు జేరి కొలుచుటే
ధావతి లేని యట్టి తన జన్మ ఫలము
భావించి యాచార్య పాదపద్మమూలమే సావధానమున సర్వ శాస్త్రా ర్థ ఫలము ||
భావించి యాచార్య పాద పద్మ మూలమే
సావధానమున సర్వ శాస్త్రార్థఫలము ||

అనే సంకీర్తన రచించాడు.

మనసు అతి చంచల మయింది. కాబట్టి జీవుడు ఈ శరీరంలో బలవంతంగా తిరుగాడు తుంటాడు. జీవుడు పుట్టినప్పటి నుండి గిట్టే వరకు వుండే అద్యంతాలు లేని మోహ పాశాలు వదిలి పెట్టేది ఎలా. వీటిని వదిలించు కోవడానికి ఏం చేయాలి. లేక పోతే స్థిరంగా వీటిలో పడి దొర్లాడ వలసిందే. తుది లేని జన్మ సమూహాలు ఎప్పటికీ కడుగ వశం కాని కర్మ అనే రొంపి వీటిని వదలి పెట్ట డం ఎలా. వదిలించుకోవడానికి ఏం చేయాలి. లేక పోతే వదలని బాధల తో అలమటించ వలసిందే. కాబట్టి ఈ శరీరం లోని జీవుడు ఎప్పుడైనా ఒక్కసారి దారి తెలుసు కొని జ్ఞానమార్గాలలో చక్కగా శ్రీవేంకటేశ్వరుని సేవిస్తే అంతు లేని సుఖాలను పొందు తాడు. అని అన్నమయ్య జీవుడికిని జమైన సుఖం ఎప్పుడు వస్తుందో చెబుతూ ---

చిత్తమతి చంచలము చేత బలవంతము
తిత్తిలో జీవుడి టు దిరిగాడు గాక||

కదిసి జీవుడు పుట్టగా బుట్టినటు వంటి
మొదలు తుది యును లేని మోహపాశములు
వదలు టెటు వలె దారు వదలించు టెటు వలెను
పదిలముగ వీని చే బడి పొరలు గాక||

కడలేని జన్మ సంగ్రహములై యెన్నడను
గడుగ వసములుగాని కర్మ పంకములు

విడు చుటుటు వలె దారు విడిపించు మైటు వలెను
విడువని విలాపమున వేగుటలు గాక ||

యిందు లోపల జీవుడెన్న డే నొకమాటు
కందు వెఱిగి వివేక గతుల భాగ్యమున
అందముగ దిరువేంకటాద్రీశు సేవించి
అందరాని సుఖంబు లందు గాక ||

అనే సంకీర్తన వ్రాశాడు. **(1-147)**

అలాగే ఇంకో సంకీర్తనలో పది మొదలు పది చివర ఈ బాధలు తనను విడిచి పెట్టె దెప్పుడు వున్న హృదయమే తోడి దొంగై వేగంగా తనను వలలో పెడితే ప్రోగు అయిన కర్మలను దాటడం ఎప్పుడు. బారులు తీరిన రాగ బంధాలను తెంచుకొనేది ఎప్పుడు. సమూహాలైన తలపు లే దైవ ధ్యానమై మతి నుండి తనను మరిగిస్తుంటే ఎదురు లేని ఆపదలు పోయే దెప్పుడు. అలాగే ధైర్యాన్ని కోల్పోయిన ఆశ తీరే దెప్పుడు. పెరిగిన మమతే భూతమై తనను పట్టి బుద్ధి బోధిస్తుంటే యిక వేంకట పతిని చూసే భాగ్యం ఎప్పుడు తుది లేని పుట్టుకలు తొలగి పోవడం ఎప్పుడు అంటూ అన్నమయ్య ఆత్మవిచారం చేసు కుంటూ___

పది కడ దీని కేది మొదలు వట్టి
వేదనలు తన్ను విడుచు టెన్నడు||

తొడరిన హృదయమే తోడి దొంగయై
వడి గొని తన్ను వల బెట్ట గాను
కడగి కర్మముల గడచు టెన్నడు
నిడివి బంధముల నీగు టెన్నడు ||

తతి గొన్న తలపు లేదైవ యోగమై
మతి నుండి తన్ను మరిగించ గాను
ప్రతి లేని యాపద బాయు టెన్నడు
ధృతి మాలిన యాస దీరు టెన్నడు ||

పొదలిన మమతయే భూతమై తన్ను
బొదిగొని బుద్ధి బోధించ గాను
కదిసి వేంకటపతి గనుట యెన్నడు
తుద లేని భవముల దొలగు టెన్నడు ||

అనే సంకీర్తన రచించాడు. **(1-225)**

ఈ విధంగా అన్నమయ్య అధ్యాత్మ సంకీర్తనాల్లో ఆత్మవిచారానికి సంబంధించిన విషయాలు సామాన్య ప్రజలందిరిగీ అర్ధమయ్యేలా వివరించాడు. ఈ సంకీర్తనలు ప్రజలందరికి ఆత్మ జ్ఞానాన్ని కలిగించి మనశ్శాంతి ని చేకూర్చు తాయని విశ్వసించ్చు.

## అన్నమయ్య శృంగార సంకీర్తనల్లో పురుష ధర్మాలు

డా. పన్నా లీలావతమ్మ

తిరుమల తిరుపతి దేవస్థానం వారి మహదాశయం వల్ల తొలి తెలుగు సంకీర్తనాచార్యుడైన అన్నమయ్య ఘనత ఒక్క ప్రాంతానికే కాక దేశ దేశాలకు, ఖండ ఖండాంతరాలకు వ్యాపిస్తూంది. విశ్వ విభుడైన శ్రీ వేంకట నాథుని దీప్తి దశదిశలా మహా జ్వలంగా ప్రసరిస్తూంది. ఇంకా సాహిత్య కళా సంస్థలు, విద్యాలయాలు సంగీత సాహిత్య అభినయ కార్యక్రమాల ద్వారా, విద్యాబోధన, పరిశోధనల ద్వారా అన్నమయ్య సంకీర్తనలను ప్రచారం చేస్తున్నాయి. స్వామి కార్యమే స్వకార్యంగా భావించు కొని అన్మమయ్య సంకీర్తనారాధన చేస్తున్న సంస్థలు ప్రశంస నీయమైనవి. వివిధ రకాలైన దిన,వార, పక్ష మాస పత్రికలు అన్మమయ్య సంకీర్తానా సాహిత్యాన్ని ప్రజలకు చేరువ చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. అన్నమయ్య సంకీర్తానా వాఙ్మయం అదొక దివ్య ప్రపంచం. ఆ ప్రపంచంలో విహరించ గల గడం మహా భాగ్యం.

అన్నమయ్య అధ్యాత్మిక సంకీర్తనల్లో శ్రీ వేంకటేశ్వరుని అవతార మహిమలు, భక్తి జ్ఞాన వైరాగ్య నీతి బోధలు, తాత్విక సామాజిక సంగీత నృత్య శాస్త్రాంశాలు మొదలైన వాటిని అనేక రకాల గేయ రీతుల్లో రచించాడు. శృంగార సంకీర్తనల్లో దివ్య దంపతులైన పద్మావతీ శ్రీనివాసుల్ని నాయికా నాయకులుగా చేసి వారి ప్రణయం, విరహం, సఖీజన హితవచనం, మధుర భక్తి తత్వం, వాత్సల్యం మొదలైన అంసాల్ని పండిత పామర జనరంజకంగా వర్ణించి చమత్కరించారు. నాయిక పాత్రలోను, చెలికత్తె పాత్రలోను అన్నమయ్య అంతర్లీనంగా వుంటాడు. కొన్ని సంకీర్తనల్లో తానే నాయికాగ, చెలికత్తెగా వ్యవహరిస్తున్నట్లు స్ఫురిస్తుంది. మధుర భక్తి తత్వం లో కవి లేక భక్తువే తనను స్త్రీగా భావించు కొని పరమ పురుషుడైన పరమాత్మ కోసం తపన పడతాడు. రాధ, గోపికలు, గోదాదేవి, మొల్ల , మీరా, తరిగొండ వెంకమాంబ మొదలైన భక్తురాండ్రు ఈ విధమైన భక్తి మార్గంలో పయనించి, ఆరాధించి స్వామి పాదార విందా లను చేరుకున్నారు.

దైవ సంకల్పం వల్ల ఆ విర్భవించిన మానవులు తమ భక్తి కొలది, శక్తి కొలది తమ కున్న వస్తువుల్ని, పదార్థాల్ని దైవానికి సమర్పించి దాన్ని ప్రసాందంగా కన్నులకు అద్దుకొని స్వీకరిస్తారు. అలాగే అన్నమయ్య మానవ సహజ ప్రవర్తనను, మనస్తత్వాన్ని ప్రేయసీ ప్రియ ధర్మాలను అలమేల్మంగా శ్రీ వేంకటేశ్వరులకు ఆపాదించి తద్వారా ఇహలోక దంపతులకు, స్త్రీ పురుషులకు నీతి బోధ చేశాడు.

నాయిక నాయకుని మీద అలిగి నప్పుడు చెలికత్తె ప్రవేశించి 'మానవే మానవే నీ మంకు తనము

మాన రాని విభునితో మరి యేటి చలము' అని అధిక్షేపిస్తుంది.

అలాగే నాయకుని చేష్టల్ని బయట పెట్టి నప్పుడు 'గుట్టుతో నుండు టే మేలు గుణవంతిరాలికి' అని సౌమ్యంగా హెచ్చరిస్తుంది. ఈ విధంగా చెలికత్తె నాయికకు నీతి బోధ చేసి నట్టే నాయకు నికి కూడా నీతి గరపడం కనిపిస్తుంది.

పురుషాధిక్య సమాజంలో సాధారణంగా లోకులు పురుషునిలో ఎన్ని దోషాలున్నా అతనికి బుద్ధులు చెప్పరు. దోషాలు లేక పోయినా స్త్రీ లకే అందరూ నీతులు చెప్పి సహించు కోవాలని ఉచిత సలహా లిస్తుంటారు. కానీ న్యాయ వేత్త, సత్యవాది, మానవతావాది అయిన అన్నమయ్య పది హేనవ శతాబ్దంలోనే స్త్రీకి పురుషుని తో పాటు సమానత్వం, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు కాంక్షించి __

పొలతులు జీవులే పురుషులు జీవులే
తల పభావ భేదమే గాని
బలిమి స్వతంత్రము పరతంత్ర మొకరికి
ఎలమి చెల్లే నిందులో హీనాధికములే

అనే సంకీర్తనలో స్త్రీ కూడా మనిషేనని ఆమెను పరతంత్రగా చేయడం హీనమని, ఆమె కూ వ్యక్తిత్వం అవసరమని లోకానికి ఎలుగెత్తి చాటాడు. అన్నమయ్య వనితాభ్యుతయాభిలాషి. అందుకే అతని భార్య తాళ్ళపాక తిమ్మక్క తొలి తెలుగు కవయిత్రి కాగల్గింది. "అవని లో తాళ్ళపాకన్నయ్య గారి తరుణి తమ్మక్క చెప్పె, సుభద్రా కల్యాణ మను పాట కడు మంచి తేట" అని ఆ విదుషీమణి పేర్కొనడంలో ఆరచన వెనుక అన్నమయ్య చేసిన సహకార ప్రోత్సాహాలు వ్యక్తమవుతాయి. లోకంలో వనితలందరు ప్రగతి పథంలో నడిచి సుఖశాంతులతో, భక్తి ప్రపత్తులతో విరాజిల్లాలని అన్నమయ్య తపించాడు. కాబట్టి అన్నమయ్య తన శృంగార సంకీర్తనం ల్లో నాయకుడు నాయకతో కలహించి నప్పుడు, ఏదైనా తప్పిదం చేసి నప్పుడు నాయిక ద్వారా గానీ లేక చెలికత్తె ద్వారా గానీ ధార్మిక ప్రబోధా చేయిస్తాడు.

శ్రీ వేంకటేశ్వరుడు శృంగార నాయకుడు. అనేక నాయికలను కలిగినవాడు, అందరికి దగ్గరకు వెళ్ళి అర్ధరాత్రి వేళకు ఒక నాయిక ఇంటికి వెళ్ళినప్పుడు ఆమె అతని తో నిష్ఠూరంగా __నీకు, మాకు ఇంక సంబంధం ఎందుకు ? అర్ధరాత్రి దాకా అక్కడ ఇక్కడ వుండి వచ్చావు. నీకు ఇంతగా ఇష్టం వుందీ లేని విధంగా వుంటే వద్దు పోరా ! కంటికి నిద్ర లేకుండా నీకోసం పుండగలమా! విరహతాపం అధికమై సహించలేక వేడి పుట్టి కళ్ళు కనిపించక తిరుగుతున్నావు. నీకు కోరికలు తీరడానికి చాలా మంది వున్నారు. అందగాడవైన శ్రీ వేంకటేశా ! అనేక గృహాలకు అతిధివయ్యావు. ఒక స్త్రీ పై నీకు ప్రేమవుందా ! బాధ కలిగి చనువుతో మాటలాడాము గానీ ఈ మాత్రం గౌరవం ఎప్పుడూ ఉంటేచాలు అని సౌమ్యంగా అతని బహునాయికా సరసాలను ఎత్తి చూపుతూ, తన అవ్యాజ ప్రేమను కూడా వ్యక్తం చేయడం ___

## శ్రీరాగం

ఏ వూరికే వూరు యెక్కడికి నెక్కడ
నీవు మాకు ని కనేల నిజమైనా జెప్పరా ||
అద్దమారాతిరిదా కానందు నిందు నుండి వచ్చి
వద్దు వోరానీకు నింత వలసి నొల్లములు
నిద్దుర గంటికి లేక నీకు నుండ వారమా
వొద్దిక చాలని వారముంది నానుండితిమి ||
వేకమైన పరితాప వేదన బొరల లేక
కాక పుట్టి తీరిగేవు కన్ను గాన లేక
యే కట దీర నీకు నెందరు గలరని
వోకల పులును కలువుల బుచ్చవలెనా ||
అందగాడ తిరు వేంకటాద్రీశ పెక్కిండ్ల
విందవైనీ వొక తెపైన వెచ్చ దనమున్నదా
మందె మేళ మున నీతో మాటలా దితిమెగాక
కందు వ మన్నన చాలు కలకాల మెల్లను|| **(12-1)**

అనే సంకీర్తనలో కనిపిస్తుంది. ఈ సంకీర్తనలో నాయికలేక ప్రేయసి పలికిన "నిజమైన చెప్పరా, వద్దు వోరా'వంటి ఆక్షేపాత్మక పదప్రయోగాలను గమనిస్తే స్త్రీకి పురుషునికి నిలదీసి అడగడానికి, నీతి బోధించడానికి అన్నమయ్య ఒసగిన అధికారం, చనువు, స్వాతంత్ర్యం వ్యక్తమవుతుంది. అన్నమయ్య భావస్పష్టత కోసం "ఏవూరి కేవూరు యెక్కడికి నెక్కడ" అనే సామెతను ప్రయోగించాడు.

మానవంతు డైన ఏమగవాడైనా తన ఇల్లాలు పర పురుష సాంగత్యం చేస్తే ఓర్చు కోడు అలాగే మానవతి అయిన ఏ స్త్రీ అయినా తన భర్త పరస్త్రీ సాంగత్యం చేస్తే వూరు కోదు. అతని లోని ఈ గుణాన్ని నిలదీసి ఖండిస్తుంది. అలాగే అన్నమయ్య సంకీర్తనల్లో కూడా దక్షిణ నాయకుడైన తన ప్రియుడు అనేక స్త్రీలతో సరసాలాడుతూ తనను సమీపించ డానికి వచ్చినపుడు అతనికి నీతి బోధ చేస్తూ__ఛీ ! నీకు జ్ఞానం లేదు. నేర్పరిని అంటావు. బొందలిలో జాజి వువ్వుల్ని పలుమార్లు వేయిస్తున్నావు. ఒక జవరాలు నీకు తాంబూలం మడిచి ఇస్తుంటే, నీవు బంగారు తూకు మంచంపై వుంటూ, వుంగరాల వ్రేళ్ళతో ఆమె మొలత్రాటి సమీపంలో చాచిన ఆ చేతితో నన్ను తాకుతున్నావు. ఒక వనిత నీకు పాదాలు ఒత్తుతుంటే కర్పూర పాన్పు పై నీవు వుంటూ మిక్కిలి మోహంతో నీవు ఎక్కడో మొపాలను కున్న పాదాల్ని నాపై విసర చాచు తున్నావు. పేమతో ఒక స్త్రీ తన వక్షస్థలాన్ని ప్రత్యక్షంగా చూపి స్తుంటే పచ్చ రత్నాలు పొదిగిన మేడపై నీవు వుండి, వెచ్చని నీ శరీరం తో నన్ను కలసి, కౌగిటిలో నన్ను అలసట పెట్టావు అని పరస్త్రీ సంగమం చేస్తు న్నందుకు ఛీకొట్టి బుద్ధి గరపడం __

సంగతెఱగవు చీ జాణ నందవు
మంగలాన జాజులు వేమారు వేచేవు ||

అంగన వొకతె నీకు ఆకు మడి చియ్యగా
బంగారు తూగు మంచము పైనీవుండి
వుంగారాల వేళ్ళతో ను విదమొల నూళ్ళ
చెంగట జాచిన ఆ చేత నన్నంటేవు||

పడతి వొక్కతె నీకు పాదము లొత్తగాను
బడలి కప్పు రశయ్యపై నీవుండి
కడు దమ కమున నెక్కడో మోవ జాచిన
పడిగపు బాదాలు నాపై బార జా చేవు ||

ఇచ్చల నొక్కతె గుబ్బలేదురు చూపగను
పచ్చలు దాచిన మేడపై నీవుండి
వెచ్చని మేనితో గూడి వేంకటేశుడనీ
వెచ్చపు గౌగిట నన్ను వేసాల బెట్టేవు (12-4)

అనే సంకీర్తనలో వ్యక్తమయింది. అన్నమయ్య శృంగార సంకీర్తనలలో నాయికా నాయకుల విరహం, అలుక వర్ణించ బడిన సంకీర్తనల్లో కూడా చివర్లో నాయికా నాయకుల సమైక్యత కనిపిస్తుంది. దీని వలన జీవాత్మ పరమాత్మతో సంయోగం చెందవలసిన అవసరం ఉందని, జీవాత్మ పరమాత్మతో కలసి నపుడే చిత్త శాంతి పొందుతుందనే సత్యం గోచరిస్తుంది. అన్నమయ్య నాయికగా, తన ప్రియనాయకుడైన శ్రీ వెంకటేశ్వరుని విరహాన్ని తాళ్ళ లేక సంకీర్తనల్ని ఇలా సంయోగాంతం గా ముగిస్తుంటాడని కూడా చెప్పవచ్చు. ఈ సంకీర్తనలో నీయిక మానసక్లేశాన్ని వ్యక్తం చేయడానికి అర్ధ స్ఫూర్తి కోసం "మంగలాన జాజులు వేమారు వేచేవు" అనే సామెతను అన్నమయ్య ప్రయోగించాడు. ఉవిద మర్మస్థానం అని సూటిగా చెప్పకుండా "ఉవిద మొలనూళ్ళ చెంగట" అని ధ్వన్యాత్మకంగా చెప్పడం అన్నమయ్య వాచక సౌకుమార్యం వ్యక్తమవుంతుంది.

ప్రియుని పై అనేక కారణాల వల్ల కోపోద్రిక్తురాలైన ఒక అభిమాన వతి విజృంభించి అతనితో ___ఇంతగా మమ్మల్ని ఇలా సమీపించ వద్దురా. ఓరీ! నీ పంతాలన్నింటినీ వెలికి తీస్తాను. అహంకారంగా మాట్లడ వద్దురా ! ఓరీ ! ఏకాంతంగా ఉన్న నావల్ల నీవు మిక్కిలి నొచ్చుకుంటావు. ఇతరుల లాగా నను లెక్కించ వద్దురా! ఓరీ! నీ బుద్ధిలో ప్రవేశించి నీతనువును మరిపిస్తాను. మితి మీరి అతిశయాలు చేయవద్దురా! ఓరీ! ఈ వాడి గోళ్లతో నిన్ను అతిక్రమిస్తాను. బెద్శిరింపు చూపులతో వైరాన్ని చాట వద్దురా! ఓరీ ! ఎంతైనా నిన్ను ఇంక పోనివ్వను. ఇతరుల

స్నేహ సంభందాల్ని తలచ పద్దురా!ఓరీ ! శ్రీ వేంకటేశా ! నా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తాను అంటూ అతను ఏమేమి చేయకూడదో ఆక్షేపిస్తూ, ఒక వేళ ఆ పనులు చేస్తే తాను ఏ యే చేష్టలు చేస్తుందో ధీరంగా వ్యక్తం చేయడం, మాటి మాటికీ "రా, ఓరీ! అనే కోపస్థితిలోని సంబోధనలతో పేరు పెట్టి పిలిచి నిలదీయడం ___

### ఆహిరి

ఇంత మమ్మి ట్ల నెల యించకురానీ
పంతములన్నియు బార బట్టింతు నోరి ||

అతి రాజసపు మాటలాడకు రాయే
కతమైన నాచేత గడు నొత్తు వోరి
ఇతరుల వలె నన్ను నెంచకురానీ
మతి చొచ్చి నీమేను మఱపింతునోరి ||

చెల గుచు గుంపెనలు సేయకురానీ
సిలుగు మాటల నిన్ను జిక్కింతునోరి
చలివల పులు మాపై జల్లకు రాయీ
కులుకు గోళ్ళ నిన్ను గుంపింతు నోరి ||

జంకెన చూపుల బగ చాటకురా నే
నింక నిన్ను బోనియ్య నెంతైన నోరి
లంకెల నీ పొందులు దల చకురా తిరు
వెంకటేశ నా నేరుపు వెచ్చింతు నోరి || (12-10)

అనే సంకీర్తన ద్వారా వ్యక్తమవుతుంది.

నాయకుని పై వున్న పరస్త్రీ సంగమగుర్తుల్ని చూసి నాయిక అతన్ని నిరసిస్తూ ___ తగినదంటూ వచ్చి విజృంభిస్తున్నావు. ముందు నుంచీ ఈ విధంగా ఎంత మందితో పెనగులాడావో !

ఆపలేని మోహంతో ఆశపడుతున్నాను గానీ ఇంత సేపు నీతో మాట్లాడటం ఎందుకురా ? దాచు కోవడానికి వీలు లేని మన్మథ ముద్రలు నీ శరీరంపై భ్రాంతితో ఎవ్వతె చేసెనవో !మనసు వుండలేక నీవద్దనే ఉసురు మంటున్నాను కానీ ఇంతగా బాధ కలిగిస్తే ఈ ప్రాణమెందుకురా ! పుండు అయ్యేలాగా నాచిత్తాన్ని దుఃఖింప జేసావు. నీవు నా సమీపంలో వుంటూనే ఎవతెకి అమ్ముడు పోయావో ! తృప్తి తీరక నేను ఇంతగా దగ్గరకు రానిచ్చాను కానీ చనువుతో నిను చేయి చోచనిస్తానా ! గొప్ప వాడవైన శ్రీ వేంకటేశ్వరా ! మంచి వాసన కల్గిన ఈ పువ్వులు ముందు ఎవతె నీ పై ముడిచిందో అని తన బాధను, ప్రేమను వ్యక్తం చేస్తూనే నీతి బోధించడం ___

## శ్రీ రాగం

చెల్లు నంటా వచ్చి చెట్ట పట్టేవు
తొల్లియు నెందరినిట్టే దొమ్ముల బెట్టితిలో ||

ఆ పరాని తమకాన నాస చేసే గాక యింత
మాపు దాకా నీతోడి మాటలేలరా
దాపరాని మదన ముద్రలు మేనక వె నీకు
నేపుచు భ్రమల బెట్టి యెవ్వతె సేసినవో ||

ఉండలేక నీ వద్ద నేపు సురంటి గాక యింత
బండు బండు సేసిన యీ ప్రాణ మేలరా
పుండుగా గ జిత్త మెల్లా బొక్క బొక్క జేసితివినా
యండనుండే యెవ్వతెను నమ్మడు లోయితివో ||

తని వోక నేనింత దగ్గర నిచ్చితి గాక
చనువున నిన్ను జేయి చాచనిత్తునా
ఘనుడ వేంకటరాయ కమ్మని యీవిరులు
మునుపనెవ్వతో నీపై ముడిచి వేసినవో || (12-29)

అనే సంకీర్తన లో వ్యక్తమవుతుంది.

కొంత మంది పురుషులు తమ భార్యల వస్త్రాల్ని, నగల్ని తీసుకొని పోయి పరస్త్రీల కిచ్చి వారిని సంతోష పెట్టుతూ ఆనందిస్తుంటారు. కొంత మంది స్త్రీలకు ఇలాంటి విషయాల్లో ప్రశ్నించే ధైర్యం, హక్కు లేక పోయినా మనసులోనే బాధ పడుతుంటారు. కొంత మంది నిల దీసి ప్రశ్నిస్తుంటారు. అన్నమయ్య సంకీర్తనల్లో ఇలాంటి సన్నివేశాలు కూడా కనిపిస్తాయి. తన వస్తువుల్ని తీసుకెళ్ళి పరస్త్రీ కిఇచ్చిన భర్తను రోషం వున్న ఒక భార్య___ ఇంక మాటి మాటికీ నీకు చెప్పలేము. నీవు దారి తప్పి తిరుగుతున్నావు. ఇది నీకు న్యాయమేనా ? ఓరీ ! ఎంతో ప్రేమించిన వాడిలాగా నాకొప్పులోని నవరాన్ని తీసుకుని పోయి అపుడే ఒకతెకు ఇచ్చావు. ఓరీ ! ఇందంతా నాతప్పు గానీ నీతప్పు కాదు. తుద లేని మోహం వున్న వాడిలాగా నాచీరను ఎవతెకో ఇవ్వాలనుకొని నీవు వెనుక చిక్కుకొని వేగంగా వెళ్ళుతున్నావు. ఓరీ ! నన్ను ఇంత తొందర చేసి ఇలా చెయ్యాలా ! ఓరీ ! నావ్రేలి లో వున్న నాకు ఇష్టమైన వుంగరాన్ని నీవు గొప్పగా తీసుకొని పోయావు. ఓరీ ! శ్రీ వేంకటేశా ! నీ గుణాల్ని చక్కదిద్దలేము. నాకు అనుకూలంగా వుంటూ నన్ను వదల కుండా వుండరా! అని రా, ఓరీ ! అనే సంబోధనలతో తన ప్రేమను, అధికారాన్ని వ్యక్తం చేస్తూ, అతని లోగల పరస్త్రీ వ్యామోహాన్ని ఖండించడం ___

## సామంతం

సారి సారి విన్నవించ జాలమి కనీవు
దారి దప్ప దిరిగేవు తగవా వోరి ||

చెప్పరాదు కడు వలచిన వాని వలెనా
కొప్పులోని నవరము కొంట బోయి
అప్పుడే వొక్కతికిచ్చి తటవోరినా
తప్పుగాని నీవల్ల దప్పులేదు వోరి ||

కడలేని మోహంబు గల వాని వలెనా
కదితాను చీర నీవు కాసె వోసి
వడిగా నే గెదవు యవ్వతి కియ్యవలెనో నన్ను
వది బెట్టి యింత సేయవలెనా వోరి ||

ముద్దుల నా వేల నున్న ముద్దు టుంగరము నీవు
వుద్దందాన గొంట బోతి వోరి
తిద్దలేము నీ గుణాలు తిరు వేంకటేశ నీవు
వొద్దికతో నన్ను బాయకుండరా వోరి ||

అనే సంకీర్తన ద్వారా వెల్లడి అవుతుంది.

సాధారణంగా ఎదుటి మనిషి వల్ల తనకు బాధ అధిక మైనప్పుడు "ఇదంతా నా తప్పే కానీ నీ తప్పేమీ కాదని అంటూ ఊరట చెందడం బాధలకు గురి అయిన మానవుల్లో కనిపిస్తుంది. ఇలాంటి మానవ సహజ స్వభావాల్ని, మాటల తీరును అన్నమయ్య సరళ సుందరంగా చిత్రించాడు.

నాయకుడు మితి మీరి తన ఇష్టం వచ్చినట్లు తన శరీరం పై శృంగార చేష్టలు చేస్తున్నందులకు నాయిక నాయకుని అధిక్షేపిస్తూ ___ నీవు విజృంభించి నన్ను కూరాకులా నుగ్గు నుగ్గు చేస్తున్నావు. నేను నీ తల మీద వుండే స్త్రీని (నిన్ను అదుపులో వుంచు కొన్న స్త్రీని అని అర్థం కావచ్చు). నా శరీరాన్ని పెక్కు సార్లు పిసుకవద్దు. కంది పోతుంది. దీన్ని ఇంతగా సహించ గల్గిన వనితనుకాను. పలుమార్లు నలుపవద్దు. నా చిక్కు నొప్పిగా వుంది. నేను ముఖాన్ని నొక్కే స్త్రీని కాను. నిన్ను నిద్రపుచ్చిన వారు అడుగడుగునా భూమిలో ఎంత మంది లేరు! నే నెవ్వితిని! అక్కడ ఇక్కడ నన్ను అదుముతూ నన్ను కౌగిటి వేడిలో కందింప జేయవద్దు. లక్ష్మీ నాథువైన శ్రీ వేంకటేశా! నీరతి క్రీడా పొందు నా మైమరపులకు స్థానమయింది. అని నీతులు చెప్పుతూనే, అతని పొందు వల్ల కలిగే పరమానందాన్ని వ్యక్తం చేయడం ___

చెలగి కూరా కుగా జేసేవు నీ
తల మీద నుండే తరుణి బోనేను ||

పిసుకకు పలుమారు పసురు వేసీనంత
వసివాడు కోర్చిన వనిత గాను
పసరేచి నీవింత పాలించు తొల్లిటి
సిసువయిన నీ పెట్టు జెట్ట బోనేను ||

చిదుమకు పలుమారు చెక్కు నొచ్చీ నీవు
వదనము నొక్కేటి వనిత గాను
ఎదురెదురనే భూమి నెందరు లేరు నీ
నిదుర వుచ్చునవారు నేనెవ్వతిని ||

కందించకు నన్ను గౌగిట కాకల
అందునిందును గడు నలముచును
ఇందిరాపతి వేంకటేశ నీరతుల
పొందు నాకిదె మఱపుల కెల్ల నెలవు || **(12-194)**

అనే సంకీర్తన ద్వారా తెలుస్తుంది.

నేటి ఆధునిక కాలంలో సంఘ సంస్కర్తలు గావించిన సాంఘిక విప్లవాల వల్ల స్త్రీలు పురుషులతో సమానంగా చదువు కుంటున్నారు. అన్ని రంగాల్లోనూ వుద్యోగాలు చేస్తున్నారు. అత్యంత వైభవంగా అభ్యుదయాన్ని సాధిస్తున్నారు. అయినా ఈ చైతన్యం, ఈ ఉజ్జీవనం అందరు స్త్రీల లోను రావలసి వుంది. నేటికీ తమకు జరుగుతున్న అన్యాయాల్ని, నయవంచనల్ని మనసు విప్పి చెప్పలేని వనితలు చాలా మంది వునారు. స్త్రీ స్వేచ్ఛ కోసం రచనలు చేస్తూ జీవితాంతం స్త్రీ జీవితాన్ని గూర్చే ఆలోచిస్తూ ఆవేదన పడిన మహాశయుడు శ్రీ గుడిపాటి వెంకటాచలం ఆశించినట్లు "స్త్రీకి ఇంటా, బయటా అధికారం మాట అటుంచి తనమీద, తన శరీరం మీద, తన జీవితం మీద, తన మనసు మీద ముందుగా సంపూర్ణాధికారం కావాలి" అన్నట్లుగా ఆనాడే అన్నమయ్య సంకీర్తనల్లో అలాంటి దృక్పథం కూడా కనిపిస్తుందన డానికి ఇలాంటి సంకీర్తనల్ని నిదర్శనంగా చెప్పవచ్చు. ఈ సంకీర్తనలో నాయిక తన శరీరం పై పెత్తనం చేసి బాధ కలిగిస్తున్న నాయకుని ధైర్యంగా నిల దీసి ప్రశ్నిస్తూ అలా చేయవద్దని నీతి చెప్పడం కనిపిస్తుంది.

తన నాయకుని బహు నాయికత్వాన్ని సహించలేక అలిగి వున్న నాయికను నాయకుడు లాలిస్తుంటే ఆమె అతని చేష్టల్ని నిరసిస్తూ ____ ఎత్తిపొడుపుల మాటలు కల్గిన నీవు ఇప్పుడు పెద్దరికంతో మురిపాలు వెదజల్లు తున్నావు. వద్దన్నా మానడం లేదు. నేను నీకు ఎవ్వతెరా ! నీ నిద్ర చూపుల్ని నా పై హారతి పట్టు తువన్నట్లు

ప్రసరింప జేస్తున్నావు. నీలోని బొంకు తనాలు కనిపిస్తున్నాయిరా. ఇప్పుడు ఈ ముద్దు మాటలు చెప్తుతూ ముఖం వంచుకుంటున్నావు. నే నింక నీహృదయంలో ఎందుకురా ! నన్ను సమీపిస్తూ ఈ చేష్టలతో నన్ను విసిగిస్తు న్నావు. నీకు కింది చూపులు ఎక్కడ దొరికాయిరా! ఎర్ర తామర లాంటి చేతుల తో నా పైట కొంగు పట్టు కుంటున్నావు. బిగువులు నీకు ఎవ్వతె నేర్పించిందిరా ! కుంకుమ పూతల్ని చెరగుతో కప్పు తున్నావు. ఇంక ఇవన్నీ ఎందుకు నీకు ! శ్రీ వేంకటేశ ! వేడుకతో నాకౌగిటిలో కలశావు. అని నిష్ఠూరాలా డుతూ నీతులు చెప్పడం, చివరికి అతని తో కలసి పోవడం ___

## సామంతం

అద్దిరా చిమ్ముల మాటల ప్పటి నీకు
పెద్దరికాల నె మురిపెములే చిమ్మేవు ||

వద్దన్న మానవు నేనెవ్వతెరా నీకు నీ
నిద్దుర చూపులు నా పై నివాళించేవు
బద్దులెల్ల నేడ నగపడెరా నీకు యీ
ముద్దుల మాటలాడుచు మోమే వంచేవు ||

డెందములో నేని కనే టికిరా నీకు నీ
యందిపాటు చేతల నన్న లయించేవు
కింది చూపులేడ దొరకెరా నీకు నీ
చెందమ్మి చేతుల నా చెఱగు వట్టేవు||

బింకము లెవ్వతె నేరి పెరా నీకు నీ
కుంకుమ పూత లే చెర గున గప్పేవు
యింక నిన్నియు నేల యిదె నీకు తిరు
వేంకటేశ నా కౌగిట వేడుక గూడితివి || (12-327)

అనే సంకీర్తనలో వ్యక్తమవుతుంది.

లోకంలో కింది చూపులు చూసే వాడిని 'దొంగలా కింది చూపులు చూస్తాడు' అని అనడం పరిపాటి. ఈ సంకీర్తనలో 'కింది చూపు లే దొరకెరా' అనే వాక్యం లో దొంగలా కింది చూపులు చూస్తున్నావు. అనే అర్థం స్ఫురిస్తుంది. ఇలాంటి చోట్ల అన్నమయ్య పదలాఘవాన్ని అలా ఎక్షరాల్లో అనల్పార్థరచనను గమనించవచ్చు.

కొంత మందికి ఎన్ని సార్లు బుద్ధులు చెప్పినా తమ స్వభావాన్ని మార్చు కోరు. ఇలాంటి వారిని గమనించే వేమన 'ఎంత చదువు చదివి ఎన్ని విన్నను గాని, హీనుడవ గుణంబు మాన లేదు" అని నిర్ధారణ చేసి చెప్పారు. అన్నమయ్య కూడా "భారమైన వేప మాను పాలు పోసి పెంచి నాను తీరని చేదే గాక తియ్యనుండీనా' పాలు పోసి పెంచినా వేప చెట్టుకు దాని చేదు పోని విధంగా, ఎంత చెప్పినా మనిషిలోని సహజ దుర్గుణాలు పోవు అని తేల్చిచెప్పాడు.

ఇలాగే శృంగర సంకీర్తనల్లో ఒక నాయిక తన నాయకునికి నీతులు ఎన్నో సార్లు బోధించి ఫలితం లేక పోయే సరికి విసుగు చెంది అతనితో జాజి పువ్వు జాజి పువ్వే అవుతుంది కానీ దిరిశన పువ్వు అవుతుందా ! నీతత్వాన్ని నీవు ఎంతైనా మాను తావా ! సంపెంగ పుష్పాల్ని మాటి మాటికీ వాసన చూసినా వాటి వాసనే ఉంటుంది కానీ అందులోని వేడి పోతుందా ! కొంతమందికి అనురాగాలు, కొంత మందికి ద్వేషాలు చూపుతున్నావు. నీవైఖరిని నీవు పదలు తావా ! పొగడ పుష్పాల్ని ఎంత ఇష్టంగా వాసన చూసినా అందులోని వాసనే వుంటుంది కానీ దాని మదం (ఘాటు) పోతుందా! ఆవిధంగానే మితి మీరిన నీ చేష్టలు నీలాంటి వారికీ గాక తిరిగి నీ బుద్ధులు మంచివి అవుతాయా ! ఆశపడి కలువల్ని కళ్ళకు అద్దు కొన్నా గానీ మన్మథ బాణాలు వీటిని వదలు కుంటాయా ! ధీరుడవైన వేంకటేశా! వీడని బంధాల వసంతంలో మా కోరికిల ఆశ మానుతుందా ! అని కొన్ని సామెతల ద్వారా అతనికి నీతి గరపడం, తన ప్రేమను వ్యక్తం చేయడం ___

## పాడి

జాజు జాజే కాక దిరిశపు బువ్వౌనా
నీజాతెంతయిన నీవు మానేవా ||

సంపెంగ పూవుల లోన సారెకు జూచిన
తన కంపేకాక తన కాక మానీనా
యింపులు గొందరికి యీర సాలు గొందరికి
జంపుల నీ గుణముల జాడమానేవా ||

పొగ పూవుల లోన పొందుగ జూచినాతావి
తగు గాక తామ దము మానీనా
నిగిడిన నీ చేత ని బోంట్లకే కాక
మగిది నీ గుణములు మంచి వయ్యీనా ||

కామించి కలువలు కన్నుల నద్దు కొనిన
కాము నమ్ములు నేడు గాక మానీనా
దీ మనపు వెంకటేశ తెమల ని కూడముల
ఆమని మా కోరికల ఆసమానీనా|| (12-368)

అనే సంకీర్తనలో వ్యక్తమవుతుంది.

ఇంత వరకు వివిరించిన సంకీర్తనల్లో నాయిక నాయకునికి హితోక్తులు చెప్పడం, అతని లోని అవగుణాన్ని అధిక్షేపించడం, సహజ సిద్ధమైన తన ప్రేమను వ్యక్తం చేయడం కనిపిస్తుంది. కొన్ని సంకీర్తనల్లో నాయకుడు నాయికపై అలిగి వున్నప్పుడు చెలికత్తె ప్రవేశించి నాయకునికి నదుక్తులు చెప్పి అలుక పోగొట్టి నాయిక పై అనురక్తి కలిగించడం కనిపిస్తుంది.

నాయికను మాటి మాటికి వలపు లతో బాధ పెట్టు తున్నావు. జగన్మోహిని అయిన ఆమెను బాధ పెట్టడం నీకు పాడి కాదు. అంతకు ముందు మామాటల్ని వినడానికి సమయం లేక ఇప్పుడు వచ్చావు. చెప్పడానికి అలవి కాని వాటన్నిటిని చప్పర మంచంలో వున్న చక్కని కోమలాంగికి చెప్పి చూద్దువు గాని. నీవు అలసి పోయినందువల్ల మాకు మాటలు ఆనతివ్వ డానికి సమయం లేక ఇప్పుడు ఇంతలోనే ఆసక్తి తోవచ్చావు. ఇవి మాయ మాటలు కావు. మేడపైన చెలుల మీద ఒరిగి వున్న మెరుగుల గుబ్బలాడి అయిన ఆమెను నీవే చూడు.

విరహతాపం అను భవిస్తున్న ఆ రమణిని చూచి వేగంగా రాలేక పోయావు. ఇంతటికీ నీ మనసు మాగి పోయింది. శ్రీ వేంకటేశ! నీవు వేగంగా వచ్చి దయ చూపి ఆమనోహరిని కౌగిటిలో చేర్చు కోఅని నాయకుని తో చెలికత్తె తక్కిన చెలికత్తెలందరి పక్షన హితవచనాలు చెప్పి విరహ వేదన చెందుతున్న నాయికను కని కరించ మని వేడు కోవడం___

## కాంబోది

పొద్దు వొద్దు కును వలపుల నే చేవు వద్దు
బుద్ధి గాదు నీకు నే ప భు వన మోహినిని||

అప్పుడు మా విన్న పము లాలకించ బద్దు లేక
యిప్పుడు విచ్చేసి నాడవి కనైనాను
చెప్పరాని వినియును చిత్తగించి చూతుగాని
చప్పర మంచము లోని చక్కని కోమలిని ||

అలసి మాతోడ మాటలాన తియ్య వేళగాక
యెలయించ వచ్చినాడ వింత లోననే
సొలపు మాటలు గావు చూడు నీవే మేడమీద
చెలులపై నొరగిన జిగి గుబ్బలాని ||

వేగెది రమణి జూచి వేగినంతకు రావైతి
మాగెగా యింతట నీమనసైనాను
వేగు వచ్చెనా నీకు వేంకటేశకృప జూడు
కాగిట నవధరించు కన్నుల కలికిని || **(12-16)**

అనే సంకీర్తనలో వ్యక్తమవుతుంది.

ఇందులో చెప్పరాని విన్నియును చిత్తగించి చూతుగాని' వంటి వాక్యాల్లోని శైలి, సంభాషణాతీరు సహజ రమ్యంగా వుంది.

నాయిక చేష్టల్ని చెలికత్తె నాయకునికి వివరిస్తు ___ నీ చిత్తమేఆమె అదృష్టం. ఇంక చెప్పడానికి మాకు వీలు

కాదు. నీ పాదాల పై ఒట్టు. వియోగ బాధలో వున్న నాయిక. వంటచేసే సతి భోజనం ఆరగించమని తొందర చేస్తూ ఎంతగా ప్రధేయ పడుతున్నా గానీ వీడని త్వరత తోవుంటూ అలసి పోయి తన ఇష్టసఖిపై ఒరగి వుంది. నీపాదాల పైఒట్టు. తాంబూలం ఇచ్చే సతి తాంబూలం తీసుకో మంటూ కర్పూరపు రేణువులు అందిస్తే కోపమో, మైమరపో గానీ తుది చూపులతో కూడా చూడకుండా వుంది. వీవెనలు విసిరే అతివలను వద్దు అని ఆక్షేపించదు. పైట సవరించు కోదు. వేంకటేశ! ఆమె ఏమవుతుందో! ఇప్పుడె వెంటనే నీవుఆమెను ఆదరించక పోతే నీపాదాలపై ఒట్టు. అని అభ్యర్ధిస్తూనే ధర్మబోధ చేయడం ___

## భైరవి

వనిత భాగ్యంబు దేవర చిత్తము ___మాకు
బనిగదు యింక నీపాదంబు లాన ||

అడ బాల సతి బోన మారగించు మటంచు
బడి బడిని కడు విన్నవము సేయుగా
ఉడుగని పరాకుతో నుండి నెచ్చెలి మీద
బడలి వొరగినది నీ పాదంబు లాన ||

అడపంబు సతి వీడెమవధరింపు మటంచు
అడరి కప్పురపు బలుకం దీయగా
కడకంట జూడదిదె కాతాళమో మరపో
పడతి యిప్పుడు నీపాదంబులాన ||

ఆల వట్టము విసరు అతి వలన వలదనదు
పాలిండ్లవై కొంగు పచరించదు
యేలాగవునొ వేంకటేశ నీవిపుట్టె
వాలించ కున్న నీపాదంబు లాన || (12-23)

అనే సంకీర్తన ద్వారా తెలుస్తుంది.

నాయికపై అలిగి వున్న నాయకునితో చెలికత్తె___ పోనీ పోనీ లె. నీతో కలయిక లెందుకు! అయ్యో నీ అలుకా! నీముఖం స్వేదమయం అయ్యింది. అమ్మా పాదాలపై ఒట్టు పెట్టితే వచ్చావు. కానీ కానీలే. నీవు ఎక్కడికి పోయావో ! అభిమానవతిపై ఇంకా బిగువులు మానవా ! నీ శరీరమంతా అలసి పోయింది. ఎందుకింకా అలుక ! బంగారు దుప్పటి కొంగు పట్టు కోగానే అంగడి వీధిలో నే పెనగు లాడు తావు. అవునులే. మెరుగైన సతి కోపం నీవు ఇంకా తెలుసు కో లేదా ! నీ వాలిన రెప్పల నీటిలో నీ అలుక స్ఫురిస్తూంది. ఆమె నిన్ను అరగంటితో తిట్టి గానే తెలివి మరుగై నీవు బిగుసు కున్నావు. మనసు కరిగి ఆమెను కలశావు. నీవు వేంకటగిరి పైనున్న ధీశాలి వయిన విట్టలు డవు. అని అతని అలుకను ప్రస్తావిస్తూ అతని చేష్టల్ని ?యుక్తిని పేర్కొంటూ సూక్ష్మంగా హితోక్తులు చెప్పడం _

పోనీ పోనీ లే నీ పొందు రే టికి నీ
యానసము చెమరించెసయ్యో నీయులుకా!
ఆన వెట్టగా విచ్చేసేపమ్మ పాదాల మీదనే
కానీ కానీ లే యెక్కడికో నీవు
మానవతితో బింకాలు మానవాయింకానునీ
మేనెల్లా బడలెను యేమిటికి నీ యలుక ||

బంగారు దుప్పటి కొంగు పట్టగానే పెనగేవు
అంగడి వీధిలో నవులే నీవు
రంగైన సతి కోపమెరగవా యింకాను నీ
తొంగలి రెప్పల నీట దో చీలేనీయక||

తెరవ నిన్న రగంట దిట్ట గానే బిగిసేవు
మఱపు దెలివి తో మతియు నీవు
కరగి కూడితివి వేంకటగిరి మీద నున్న
నెరజాణ విట్టలుడ నీడుగా నీ యులుక ||

అనే సంకీరతనలో వ్యక్తమవుతుంది. (12-27)

ఇందులో "పోనీ పోనీలే కానీ కానీ లే పంటి సహజ సద్ధమైన ప్రయోగాలు ఆయా మానసికావస్థలల్లో వ్యక్తుల సంభాషణలో వెల్లడి అవుతుంటాయి. ప్రజల మనస్తత్వాల కు తగిన విధంగా అతి సన్నిహితంగా రచన చేయడానికి అన్న మయ్య ఇలాంటి పదప్రయోగాలు చేశాడు.

స్వల్ప కారణాలకే నాయికపై కోపించి వున్న నాయకునికి చెలికత్తె ధర్మబోధ చేస్తూ ___ ఈ చంద్రముఖిపై ఎప్పుడూ నీవు ఈ విధంగా కోపగించు కోలేదు. ముఖమంతా ఇప్పుడు వివర్ణమై వింతగా వుంది. ఇంత మాత్రమైన పనికే ఎంత చేశావు ! ఆమె నిన్నటి నుండి నిద్ర పోలేదు. భోజనం వడ్డించే సతులందరూ చాలాసార్లు బలవంతం చేసినా ఆమె దిగులుతో పళ్ళెంపై చేయి కూడా చాచ లేదు. ఏమి చేయాలను కొని ఏమి చేశావో! వ్యాయామానికి కూడా ఆమె రావడం లేదు. దోమతెరమంచం పై కొప్పు వీడి పోగా తలనొప్పిగా వుందంటూ బద్ధకించ లెయ్యకుండా వుంది. ఎవ్వరిని దూషించవచ్చు. ఎవ్వరున్నారింక ! పూల బుట్టపై ఆమె శరీరం వేడెక్కి పోయింది. వేంకటగిరి రమణ! వేడు కతో ఆమె నీ కౌగిటిలో పవ్వళించి ఇంతలోనే పరవ శించింది. అని వివిరించడం ___

శ్రీ రాగం

ఎన్నడును గోపగించ విందు ముఖినీవెట్లా
విన్నని వదనమెల్లా వింత లాయ నిపుడు ||

ఇంతలో ని పనికి గా నెంత చేసినా డవు
కాంత నిన్న టినుండి కనుమూయ దాయను
బంతి కూటి సతులెల్లా బలుమారు నేపగా
చింతతో బళ్ళెము మీద జెయి చాచ దాయెను ||

ఏమిసేయ బోయి నీవు యేమి సేసినాడవు
**సాముకు విచ్చేయదు జవరాలు నేడు**
దోమతెర మంచము పై తురుము వీడగను
తామ సించి లేవదిదె తల నొచ్చీ ననుచు ||

ఎవ్వరిని దూరవచ్చు నెప్పరు న్నారి కను
పువ్వు సజ్జమీద గాగె పొల తికి దేహము
రవ్వగ వేంకటగిరి రమణ నీ కౌగిట
బవ్వళించి యింత లోనె పరవశమందెను|| **(12-41)**

అనే సంకీర్తన ద్వారా తెలుస్తుంది.

ఈ విధంగా మధుర భక్తి పూరి తమైన శృంగార సంకీర్తన ల్లో దివ్యనాయకుని పరంగా వ్యక్తమయిన ధర్మాలు మానవ లోకం లోని పురుషులందరికీ వర్తిస్తాయి. మానవతా దృష్టితో, అనుకూల్యా చిత్తం తో మగువల మనసెరిగి పురుషుడు ప్రవర్తించాలనే పరమార్థాన్ని ఈ సంకీర్తనల ద్వారా గ్రహించ వచ్చు. సంకీర్తనల్లో మొదటి నుంచీ విరహం, ఆగ్రహం వర్ణించ బడినా ముగింపు లో నాయికా నాయక సమైక్యత చెప్పబడి వుంటుంది. జీవాత్మ పరమాత్మలు, భాగవత భగవంతులు, నాయికా నాయకులు అలా ఐక్యభావంతో వుండాలని అన్నమయ్య భావన కావచ్చు.

అన్నమయ్య సంకీర్తనా రచనా విధానంలోని తేట తెనుగు నుడి కారపు సొంపు, జాతీయాల పెంపు, మధు ధారలను పోలిన కవితా ధార, వ్యావహారిక శైలీ రమ్యత, పాత్రల సంభాషణా చాతుర్యం హృదయానందకరంగా అత్యంత సహజ సుందరంగా భాసిల్లు తున్నాయి. పాఠకులు నిశ్చల మనస్సుతో జిజ్ఞాసతో అన్నమయ సంకీర్తనల్ని చదువు తున్న పుడు రంగ స్థలం పై పాత్రలు ప్రవేశించి సంభాషిస్తున్నట్లు ప్రత్యక్షంగా దర్శిస్తున్నట్లు రసాను భూతి కలుగు తుంది. కామ క్రోధంలో మోహామద మాత్సర్య పూరితమైన మలిన మనస్సులకు, సత్య దూరులకు, భక్తి హీనులకు అన్నమయ్య సంకీర్తనా పఠనం దివ్యమైన ఒక దృశ్య వినోదం. ఆరని ఒక విజ్ఞాన తేజం. అన్నమయ్య మనస్సును అన్నమయ్య సంకీర్తనలను అర్థం చేసు కోవడం ఒక మహా తపస్సు.

అన్నమయ్య శృంగార సంకీర్తనల్లో ఈ నాటి ఆధునిక స్త్రీ లోకం మెచ్చే చైతన్యం తిలివి తేటలు, ప్రత్యేక వ్యక్తిత్వం స్త్రీ పాత్రలకు అన్నమయ్య ఆరోపించడం పురుషునికి ధర్మ ప్రబోధం చేయించడం గమనిస్తే ఈ నాటి ఆధునిక కాల పరిస్థితుల్ని అన్నమయ్య అనాడే ముందే వూహించిన కాల జ్ఞానిగా తోస్తుంది. ఇలాంటి సంకీర్తనల్ని మనసు పెట్టి చదివితే స్త్రీ వాదులే కాక మానవతావాదు లందరూ కూడా ఆశ్చర్యానందాలు పొంది అన్నమయ్యను చేయెత్తి జేకొట్ట కుండా వుండలేరు. శిరసు వంచి సమస్కరించ కుండా వుండలేరు.

"వలచిన వాడు కైవసమయి మచ్చిక సేసు
తల పొక్క కైన వాడు దాటడు మాట"

__అన్నమయ్య

## అన్నమయ్యగీతి _అవిష్కరించే నీతి

*డబ్ల్యూ.యం. సీతాలక్ష్మి.*

మానవ జీవితం విలువైంది. పరిమితమైంది. మహాత్ముల జీవితం ఆదర్శప్రాయమైంది. ప్రతి ఒక్కరి జీవితం లో అనుకో కుండా ఏవో పొరపాట్లు జరుగుతుండటం సహజం. ఆ పొరపాట్లను సరిదిద్దు కుంటూ పురోగమిచడమే వివేక వంతుల లక్షణం.

అవివేకుల దోషాలు గుణాలుగా భావిస్తారు. అధోగతి పాలౌతారు. ఇలాంటి వారి దుస్థితికి విచారిస్తూ మహాత్ము లెందరో నీతి ప్రబోధం చేశారు. సన్మార్గంలో పెట్ట డానికి ప్రయత్నించారు.

ఇలా ఉండు, ఇలా ఉండ కూడదు ఇలా చెయ్యి, ఇలా చెయ్యకూడదు. అని పెద్దలు లోకులకు బోధిస్తారు. తాము ఇతరుల ద్వారా గ్రహించిన వాటిని, తమ అనుభవాల ద్వారా గ్రహించిన వాటిని లోకులకు తెలియజేస్తారు. వీటినే నీతులని చెప్పుకోవచ్చు. ఒక్కమాటలో చెప్పాలంటే "బ్రతికే రీతిని చెప్పే దే నీతి."

మన సాహిత్యంలో ఇలాంటి నీతులు కోకొల్లలుగా కన్పిస్తాయి. ఆది కవి నన్నయ నుంచి, ఆధునిక కవి నారాయణరెడ్డి దాకా అందరూ నీతులు చెప్పిన వారే. ప్రత్యేకించి శతక సాహిత్యంలో నీతులు కోకొల్లలు.

వాగ్గేయకారులు కూడా తమ పదకవితల్లో నీతులు పల్లవింప జేశారు.

తొలి తెలుగు వాగ్గేయ కారుడు కూడా తమ పదకవితల్లో నీతులు పల్లవింప జేశారు.

తొలి తెలుగు వాగ్గేయ కారుడు అన్నమయ్య కూడాల తమ కీర్తనల్లో ఎన్నో నీతుల్ని ఆవిష్కరించాడు. వాటిలో కొన్ని టిని పాఠకుల దృష్టికి తీసుక రావడమే ఈ ప్రయత్నం.

ఆశ జీవియైన మానవుడు అన్నిటికి పరుగులు తీస్తాడు. అందని వాటి కోసం అర్రులు చాస్తాడు. విశ్వప్రయత్నం చేస్తాడు. చివరకు విఫలు లౌతాడు. తన కర్మ ఫలాను సారమే ప్రతిదీ జరుగుతుందని గ్రహించలేడు. అలా గ్రహించ నందు వల్లనే అశాంతి, అలజడి అతన్ని ఆవహిస్తాయి. దేవుడికి సైతం దూరమౌతాడు. ఆ వాస్తవాన్ని

గ్రహించ నప్పుడు సంతృప్తి, శాంతి అతనిలో ఏర్పడతాయి. అందువల్లనే ఈ వాస్తవాన్ని అన్నమయ్య అతి రమ్యంగా ఆవిష్కరించాడు.

"వివరము మాలినట్టి వెట్టి దేహి తొల్లి
జవ కట్టినంతే కాక చంది పోర నేటికే
మనసంతే మంగళము మరి యెంత పొరలినా
తనువు కొలది యే అసత్వము లెల్లాను
------------------------
------------------------------
చెంది విత్తిన కొలదీ చేరి మొల చేటి పైరు
అంది ఆ కటికొలదే ఆహారమెల్ల
ముందు వెనక చూడక మొక్కలపు పరు వేల
అందని మాని పంటికి నాసపడవచ్చునా" (3-96)

అన్నమయ్య లోకం తీరును బాగా అకళింపు చేసుకున్నాడు. అందలి మంచి -చెడులను గ్రహించాడు. వాటి పర్యవసానాన్ని పసి గట్టాడు. అజ్ఞానులకు తెలియజేసి పుణ్యం కట్టు కున్నాడు. లోకపు రీతితో బాటు, నీతిని తెలియజేశాడు.

"----------------------------
---------------------------------
ధరలో యాచకునకు ధర్మాధర్మ ము లేదు
సిరులగాముకునికి సిగ్గు లేదు
పరమ పాతకునకు భయమంచుకాలేదు
---------------------------------
మించిన కృతఘ్ను నికి మేలెన్న డును లేదు
చంచల చిత్తునకు నిశ్చయమే లేదు
అంచల నాస్తికునుకు నాచారమే లేదు
-------------------------------------
మదించిన సంసారికి మరి తని వేలేదు
పొదిశాన మూర్ఖునకు బుద్ధే లేదు
---------------------------------------
--------------------------------------- (3-121)

సర్వోన్నతుడు, సర్వాత్మనా ఆప్తుడు, సర్వేశ్వరుడు. అతనిని సేవించడం సముచితం. అతని సేవించవల్సిన అవయవాలతో అన్యులను సేవించడం అనుచితం, వ్యర్థం, శర్వ్యం. కాబట్టే అన్యులను సేవించడం మాని, హరినే సేవించాలని పరోక్షంగా ఆదేశించాడు.

"గరిమల నెరగరు గాక మానవులు
సిరుల దియ్యని నోర జేదు మేసేదా
హరి నారాయణ యని యెది నోరను
ధరనితరుల పేళ్లు దడవుటెట్లు
సరవితో వేదములు చదివేటి నోరను
పరులమీది పదాలు పాడేదా

మును పశ్రీపతికి మ్రొక్కిన చేతుల
నరుమాలకు దంతమనుట యెట్ట
మునుకొని పూవులు ముంచిన సిరసున
కనలకట్టె మోచి కాక య్యేదా

బలిమి శ్రీ వేంకటపతి గొలిచిన వారం
తెలియ కల్పుల గొల్చి తిరుగు టెట్లు
జలధి దాటే వాడు సరినోడ పుండగ
వలవని జోలతో వదరు వట్టేదా" (3-456)

ప్రతి వారిలోనూ కొన్ని బలహీనతలుంటాయి. అవగుణాలుంటాయి. కొందరు ప్రయత్న పూర్వకంగా వాటిని ఆశ్రయిస్తే ఇంకొందరు తమ ప్రయత్నం లేకుండానే వాటి ఆధిక్యతకు లోబడతారు. వీటిలో కొన్నిటిని పేర్కొని వాటి విషయంగా విముఖత చూపడం, ఎంత విశిష్టమో వివరించాడు.

"దేవుడొక్కడే గురి తెలిసి నవారికి
యీ వలావల చూచినా నికలేదు తెలుగు

కోపము మాని తేనే కోటి జపాలు సేయుట
పాపము సేయకుంటేనే బలుతపము
లోపల తానూరకుంటే లోక మెల్లా జరించుట
మాపు దాకా వెదకినా మఱి లేదు

పరకాంత నంటకుంటే బలుపుణ్యాలు సేయుట
సొరిది నాసమానుటే సోమపోనము

సరి మొనాన నుందు టే సన్యాసము చేకొనుట
యిరవైతే నంత కంటే నిక లేదు తెలుగు" (2-241)

చేయదశిన వాటిని చేయడం, చేయతగని వాటి జోలికి పోకుండ డం, మంచి బుద్ధి లక్షణమని అన్నమయ్య తెలియజేశాడు. మంచి బుద్ధి గలిగి మనుగడ సాగించమని హితవు చెప్పాడు.

"విష్ణుడే యింతానని భావించుటే బుద్ధి
వైష్ణవుడై యాచార్య సేవ సేయుటే బుద్ధి

కొండవంటి తన లోని కోపము రేగ వచ్చితే
దండ నే యెచ్చరి పూరకుండుటే బుద్ధి
మెంతునా బరకాంతల మీది తమి పుట్టితేను
అందు కాచందుకు భ్రమయకుండు టే బుద్ధి

అట్టె యెవ్వరయినా గృహారామాదులపై నాస
వుట్టించితే వాని వెంట బోని దే బుద్ధి
చుట్టపు సమ్మంధాన సోకి తే పరబాధలు
చుట్టు కోక లోను గాక జనుగు టే బుద్ధి

తప్ప దింతా దైవిక మే తన వద్ద నున్న వారి
దప్పులు వట్ట నిదే తగిన బుద్ధి
యెప్పుడూ శ్రీ వేంకటేశు దేవలోస నున్న వాడు
చొప్పెత్తి యాతని మూర్తి చూచు టే బుద్ధి." (2-195)

జన్మను పొందిన మానవుడు దాన్ని సార్థకం చేసుకోవాలి. బ్రతుకు తీరు తెలిసి, బ్రతికి నప్పుడు మాత్రమే. బ్రతుకు ప్రకాశిస్తుంది. సార్థకమౌతుంది. అందువల్ల ఒక బ్రతుకు తీరును అన్నమయ్య ఒక గేయంలో ప్రతి పాదించాడు.

"ఎందునైనా మీర బోతే నెవ్వరికి జవిగాదు
యిందరిలో దనకొల దెంచు కొన వలెను

మంచి తనమే వలె మాటలాడే యప్పుడెల్లా
కొంచి కొంచి యుండవలె కోపపు వేళ
వంచన యెప్పుడూ వలె వరుస ఘనుల గంటే
చంచలము మానవలె సతతము దేహికి

భ్రమయకుండ గలవలె పతతుల గండేసు
తమ కించ కుండవలె తన్ను దిట్టితే
సుముఖులై యుండవలె చూచిన వారికి నెల్ల
అమరియుండగ వలె నన్నిటాను దేహికి
కైవశమై యుండవలె ఘనపుణ్యములకెల్ల
దైవము నమ్మ గవలె తను వెత్తితే
యీవల శ్రీ వేంకటేశు దితనికే శరణని
భావించి బ్రతుక వలె పని వతి దేహికి" (3-158)

నీతి నిండిన గేయాలు, అన్నమయ్య సాహిత్యంలో అసంఖ్యాకంగా ఉన్నాయి. కొన్ని పారమార్థిక విషయాల్ని ప్రతి పాదిస్తే, మరికొన్ని ఐహిక విషయాల్ని ఆవిష్కరించేవి. ప్రాపంచిక పారమార్థిక విషయాలను కలగాపులగంగా తెలియజేసే వి ఎన్నో. అన్ని టిని చదివి అందలి అందాన్ని, సందేశాన్ని గ్రహించి ఆచరణలో పెట్టు కొని, మంచి అనుభూతి పొందాలనే ఆకాంక్ష. వ్యాస విస్తరణ భీతి వల్ల కొన్ని టిని మాత్రమే ఇక్కడ పొందు పరచడం జరిగింది. వీటిని విశ్లేషణా త్మకంగా అధ్యయనం చేసి, విషయాన్ని గ్రహించి, విలువైన జీవితాన్ని రూపొందించు కొంటారని విశ్వాసం.

**W.M. Seethlakshmi** (ph.D)
Research Scholar
Department of Telugu Studies
S.V. University, Tirupati.

## అధ్యాత్మ సంకీర్తనల్లో అన్నమయ్య హృదయం

యదాయదాహి ధర్మస్యగ్లా నిర్భవతి భారత
అభ్యుత్థాన మధర్మస్య తదా ఒ త్మానంసృజామ్యహమ్

అని భగవద్గీత -నాల్గవ అధ్యాయమైన జ్ఞాన యోగంలో శ్రీ కృష్ణ పరమాత్మ అర్జునునితో చెప్పినట్లు ధర్మానికి హాని కలిగి అధర్మం మితి మీరి నప్పుడు భగవంతుని నుండి మహాను భావులు ఉద్భవిస్తుంటారు. అలా లోక శ్రేయస్సు కోసం శ్రీ వేంకటేశ్వరుని నందకాంశం నుండి అవతరించిన పరమ భాగవతోత్తముడు శ్రీ అన్నమయ్య. వేద, శాస్త్ర, పురాణ, రామాయణ, భారత, భాగవతాది పవిత్ర గ్రంథాల్లోని భక్తి, జ్ఞాన, మానవత్వపు విలువలు ఆబాల గోపాలానికి అర్థం కావని వాటి సారాంశాన్ని, ముఖ్యాంశాల్ని స్వీకరించి సంగీతాత్మకమైన సంకీర్తనా వాఙ్మయం ద్వారా లోకానికి అందించాడు. ఈయన రచించిన శృంగార ఆధ్యత్మ సంకీర్తనలు టి.టి.డి. వారి అత్యంత శ్రద్ధానక్తుల వల్ల వెలికి వచ్చాయి. వాటిని పొందగల్గడం మన భూలోక వాసుల అదృష్టం. శృంగార సంకీర్తనల్లో

మధుర భక్తి, భావనలు గుబాళిస్తే, ఆధ్యాత్మ సంకీర్తనల్లో జ్ఞాన జ్యోతులు ప్రకాశిస్తున్నాయి. ఈ అధ్యాత్మ సంకీర్తనల్లో అన్నమయ్య నిర్మల హృదయం. నిరహంకార తత్వం సకల మానవారికి ఆదర్శ నీయమయింది.

అన్నమయ్య ఉగ్గుపాల ప్రాయం నుంచి స్వామి భక్తి కలిగిన వాడు. అస్వామినే తల్లి, తండ్రి సఖుడు, గురువు, దైవం, సర్వస్వం గాభావించి మనసా, వాచా, కర్మణా, సర్వకాల సర్వవస్థల్లోనూ ఆస్వామినే కీర్తించిన భాగ్యశాలి. ఇంతటి ఘనుడైన అన్నయమ్య తనను న్యూనపరచు కొన్న వైఖరి సామాన్యులకు అశ్చర్యం కలిగిస్తుంది. మహాత్ములు ఎప్పుడూ తమను తాము అల్పులుగానే భావిస్తారు. ఓర్వలేక ఎదుకిటి వారికి హానిచేయడం తప్ప ఏమీ తెలియని దురహంకారలు తమను తాము ఘనంగా ఊహించు కుంటారు. ఇలాంటి వాళ్ళు లోకంలో నిత్యజీవితంలో అడుగడుగునా తారసపడుతుంటారు. మహనీయులు అత్యంత అరుదుగా కనిపిస్తుంటారు. వీరు తాము ఏది సాధించినా అదంతా దైవానుగ్రహం అని చాటుతారు. విశ్వ మయుడైన అభగవంతుని ముందు తను అల్పుడని, నీచుడని జంతువని భావించుకుంటాడు. అలాంటి జ్ఞాన ధనుల్లో అగ్రేస్వరుడైన అన్నమయ్య కూడా తనను తాను అణుపంతగా భావిస్తాడు. దైవానుగ్రహం వల్ల తాను ఇంతటి స్థితికి వచ్చానని నమ్ముతాడు. లోకం లోని మానవులందరూ ఇంతటి వినయ వివేకాలను కలిగివుండాలని ఈ నిరహంకార తత్వానికి సంబంధించిన సంకీర్తనలవల్ల ద్యోతకమవుతుంది. తాను మూఢులలో మొదటి వాడని, సాటి లేని గర్వమనే సామ్రాజ్యాన్ని పాలించేవాడని, అనేక యోని కూపాల సంపదలో తేలే వాడని, స్వామికి తన హృదయ వేదనను, పాశ్చాత్తాపాన్ని విన్నవిస్తూ ఇలాంటి నన్ను విడువదగునా అని దీనంగా పార్ధించడం ____

అతి మూఢులలో న నగ్రే సరుడ నేను
ప్రతి లేని ఘన గర్వ పర్వతమసం
తతి బంచేంద్రిదుుముల ధనవంతు డను నేను
వెతికి నాపంటి వాని నిడువగ జెల్లునా ||

మహిలో సంసారపు సామ్రాజ్య మేలే వాడనేను
-----------------------------------------
బహు యోని కూప సంపద దేలే వాడనేను
-------------------------------------|| **(3-48)** అనే

సంకీర్తనలో వ్యక్తమవుతుంది. లౌకిక లంపటాల్లో పడి కొట్టు మిట్టాడి చివరికి జ్ఞాన వంతుడై పశ్చాత్తాపం పొందిన జీవుని అవేదనగాను లేక ప్రతి మానవుడు జీవితంలో ఏదో ఒక దశలో ఈ విధమైన చిత్త, సంస్కారం పొందాలనే సందేశం గాను కూడా దీన్ని అర్ధం చేసు కోవచ్చు.

మూఢత్వం, గర్వం, ఇంద్రియలోలత్వం, సంసార బంధాల్లో చిక్కుకోవడం, కర్మ పాశాల్లో బందీ కావడం, స్త్రీ భోగం ఆశించడం మొదలైన వన్నీ జీవుని అధమ గతికి చేర్చుతాయి. ఇలాంటి నైచ్యాన్ని దైవం ముందు పేర్కొని తనను కాపాడమని ప్రాధేయపడడం వైష్ణవ సిద్ధాంతంలో ముఖ్యమైన విషయం.

నీవు సకలగుణ సంపదకలవాడవు. నేనొక దుర్గుణుడను. మానవుడైన నన్ను ఎదురుగా పెట్టుకొని మనసు

చూడటం ఎందుకు ? నీవు సర్వాంతర్యామివి. నేను అణుమాత్రమే. అలోచిస్తే నీవేస్వతంత్రుడవు. నేను పరతంత్రుడను. నీవు దయగలవాడవు. నేను దయా డను. ఇలాంటి నాచేతల్ని నీవు లెక్కించడం ఎందుకయ్యా? శ్రీ వేంకటేశ్వరుడవు నీవు. నేను నీసేవకుడను. నీవు అన్ని వైపులా దాతవు. నేను రుచించే వాడిని నీవే రక్షించడానికి కర్తవు. నేను శరణు జొచ్చినవాడను అని అన్నమయ్య తనను అల్పమాత్రంగాను స్వామిని అనంత, అత్యంత వైభవ మూర్తి గాను స్వామికి వ్యక్తీకరించి, తన తప్పులెంచడం ఎందుకని వేడు కోవడం ____

నీవు సర్వగుణ సంపన్నుడవు నేనొక దుర్గుణిని
మానవు నన్నొక యెదురు చేసుకొని మనసు చూడనేలా అయ్యా||

అంతర్యామిది నీవు అంగమాత్రమే నేను
చింతింప గ నీవే స్వంతంత్రుడవు జిగినే బరతంత్రుడను
ఇంత నీవేదయ గల వాడవు యెప్పుడునే నిర్దయుడను
చింతల నన్నొక మొన నేనుక నా చేత లెంచనే లా అయ్యా||

శ్రీ వేంకటేశ్వరుడవు నీవు సేవకుడను ఇటు నేను
ఆవల నీవల దాతవు నీవు యాచకుడను నేను
నీవీ కావగ గర్తవు నేను శరణాగతుడను
కైవశమగునను ప్రతి వెట్టుక నాకథలు యెంచ నేలా అయ్యా||

యేలిన వాడవు నీవు ఇటు నే గొలిచిన వాడ
పాలింపగ నీవే దేవుడవు భువి నేనొక జీవుడను
పాలించే వాడవు నీవు బ్రదికే వాడను నేను
తొలి మినన్నొక సరిచేసుక నను దప్పులెంచ నేల అయ్యా **(2-514)**

అనే సంకీర్తనలో తెలుస్తుంది.

శరీర ధారులైన జీవుల్లో గమనిస్తే తానొక కీటకమని, ఇలాంటి కీటకాలు, చీమలు లోకంలో రాజరికం చేయలేవని ______

తనువులు మోచినతగు ప్రాణులలో
గనుగొన నొక మశకమనింతే
మును కొని కీటకములు చీమలు నిల
చెనకి దొరతనము సేసీనా **(2-71)**

అనే సంకీర్తనలో వ్యక్తం చేశాడు.

పాతకాలు చేసిన చేతులతోనే నిన్ను పూజించే పాపాత్ముడే నైన నాకు పుణ్యా మెక్కడ దొరుకు తుందని,

చైతన్యం పోసే దయాహృదయం నీదే. నేను రాతి బొమ్మను. భారం నీదే నని. ఎంగిలి నోటితో గొప్ప వాడైన నిన్ను పొగడే హీన జంతువునైన నాకు పుణ్యా మెక్కడిదని. తేనె పూసి నీవు ఇలా తిప్పగానే తిరిగేది మాని బొమ్మనని. సంసారసాగరంలో పడి మునిగే కుత్సితుడను. నాకెక్కడి ధైర్యం !ఏమీ తెలియని తన కెక్కడి పుణ్యాం ! దుష్టుడను. నాముందర వున్న దైవమా ! పాలు పోసి పెంచిన శ్రీ వేంకటేశా ! నేను తోలు బొమ్మను . అని తనను తాను కీటకంగా. పాతకుడుగా. దుష్టుడుగా. రాతి బొమ్మగా. మాని బొమ్మాగా. తోలు బొమ్మాగా. తోలు బొమ్మగా చెప్పుకొని అలాంటి నన్ను నీవే రక్షించు అని మొరపెట్టు కోవడం. ____

ఏమి నెఱగని నాకేడ పుణ్యము
తామసుండ జుమ్మీ ముందరనున్న దైవమా ||

పాతకపు జేతులనే పట్టి నిన్ను బూజించు
ఘాతకుడ నాకు నెక్కడి పుణ్యము
చేతనము బోది సేయు చిత్తము నీదే కాన
రాతి బొమ్మ జుమ్మీ భారము నీది దైవమా ||

పూనిన యెంగిలి నోర నొప్పగు నిన్ను బొగడు
హీన జంతువునకు నాకే టి పుణ్యము
తేనె పూసి నీవిట్లా దిప్పగానే తిరిగేటి
మాని బొమ్మ జుమ్మీ నామతి లోని దైవమా ||

జాలి బడి సంసార జలధిలో మునిగేటి
కూళడ నాకే టి తేకువ పుణ్యము
పాలు పోసి పెంచిన నాపాలి వేంకటేశ నే
తొలి బొమ్మ జమ్మి కాతువు గాని దైవమా (1-286)

అనే సంకీర్తనలో వ్యక్తమవుతుంది.

నేను పరమ పాతకుడను. భవ బంధాల్లో చిక్కుకున్న వాణ్ణి. పవిత్రత. శుభపరం పర లేని వాణ్ణి. పుణ్యాం పోగొట్టు కున్న వాణ్ణి. దుర్మార్గుణ్ణి. దూషించబడినవాణ్ణి. బుద్ధి హీనుణ్ణి దయలేని వాణ్ణి. పోల్చలేని వ్యసనపరుణ్ణి. మోహం. భయం కలవాణ్ణి. ఇలాంటి నిన్ను తలచు కోవడానికి. మోక్షాన్ని పొందడానికి. ఘనులు. పుణ్యాత్ములు యోగ్యులే కానీ నేను అర్హమైన వాడనా అని తన స్వామిని దీనంగా అడగడం ____

పరమపాతకుడ భవబంధుడశ్రీ
హరి నిను దలచ నేనరుహుడనా||

అపవిత్రుడనే నమంగళుడ గడు
నపగత పుణ్యుడ నలసుడను

కపట కలుష పరికర హృదయుడనే
నపవర్గమునకు నరుహుడనా||
అతి దుష్టుడనే నధిక దూషితుడ
హాత వివేకమతిని దయుడను
ప్రతి లేని రమాపతి మిము దలచలే
నతుల గతికి నేనరుహుడనా||

అను పమ విషయ పరాధీనుడనే
ననంత మోహ భయాతురుడ
వినుతింప గ దిరు వేంకటేశఘను
లనఘులు గాక నేనరుహుడనా **(1-336)**

అనే సంకీర్తన ద్వారా వ్యక్తమవుతుంది.

తనను పరిగెలేరేటి వాడు, కుక్కలనువండుకుని తినే కులహీనుడు, చెడ్డ దైన దోమ అని హీనంగా పోల్చుకొని ఇలాంటి నీచస్థితి లో ఉన్న తనను శ్రీ వేంకటేశ్వరుడు పట్టపు రాజుగా, ఉత్తమ కులస్థుడైన బ్రాహ్మణునిగా, సింహ కిశోరంగా చేశాడని ఇత్తడిని అపరంజిగా, హీనపు రాయిని కోరిన కోర్కెలు తీర్చే రత్నంగా మార్చాడని, తన స్వామి వారి ఉత్తమోత్తమ సుగుణాల్ని ప్రశంసించడం ______

పరిగెలేరేటి వాని బట్టపు రాజుగా
నిరత భోగము లిచ్చు నివిపినట్లు
ధరలోన నతి పాతకుని నన్ను నిట్లు
అరయునిత్తడి దెచ్చి యపరంజి జేసె||
కుక్కల పండుక తినే కులహీనుని దెచ్చి
నెక్కసపు బాపని గావించినయుట్లు
దిక్కులె అగ గ గష దేహిని నన్ను దెచ్చి
గక్కన దెలు పిండి కస్తూరి సేనె||
చెడుగైన దోమ దెచ్చి సంహపు గొదమగా
బోడిదంపు ప్రేమ తోడ బెంచిన యట్లు
కడునధముని వేంకటపతి ననునిటు
చిడిపిరాయి దెచ్చి చింతామణి నేసె

**(1-282)**

అనే సంకీర్తనలో వ్యక్తం చేయుబడింది.

అలాగే మరో సంకీర్తనలో _నీవు పురుషోత్తముడవు. నేను పురుషుల్లో అధముణ్ణి. నాలో మంచి తనం ఏదీ !

తుది లేని అపరాధాలు మేము చేసేవి. అనంతమైన దయనీది. నిన్ను తెలుసుకోలేని నీచబుద్ధి నాది. నన్ను వదల కుండా ఉండే బుద్ధి నీది. అంతటా యాచించడమే నాకు పని. సంకల లోకాలను రక్షించడం నీ పని. ఎప్పుడూ నిన్ను దూషించే పలుకు నాది. అతిశయించి నన్ను రక్షించే తత్వం నీది. నేరమంతా నాది. నైపుణ్యమంతానీది. నేను అజ్ఞానిని. నీవు జ్ఞానివి. నన్ను ఈ విధంగా రక్షించావు. ఈ భూమిపై నీ బలాధిక్యం నిండి పోయింది. అని తన అల్పత్వాన్ని, స్వామి ఔన్నత్యాన్ని, స్వామికి తనపై వున్న అవ్యాజబంధాన్ని స్వామి ముందు ప్రకటించడం ___

పురుషోత్తముడనీవు పురుషాధముడనేను
ధరలో నాయందు మంచి తన మేది||

అనంతాపరాధములు అటు మేము సేసేవి
అనంత మయిన దయ అది నీది
నిను నెఱగ కుండేటి నీచుగుణము నాది
నను నెడయు కుండే గుణము నీది||

సకల యాచక మే నరుసనాకు బని
సకల రక్షకత్వము సరినీ పని
ప్రకటించి నిన్ను దూరే పలుకే నాకెప్పుడూ ను
వెకలి నై నను గాచే విధము నీది||

నేరమింతయును నాది నేరు పించయును నీది
సారెకు అజ్ఞాని నేను జ్ఞానివి నీవు
యీరీతి శ్రీ వేంకటేశ యిట్టె నన్ను నేలితివి
ధరణిలో నిండెను ప్రతాపమునీది (2-53)

అనే సంకీర్తన ద్వారా తెలుస్తుంది. అన్నమయ్య తనకు ప్రాణబంధువైన శ్రీ వేంకటేశ్వరుని దర్శించిన తర్వాత ఆస్వామిని రకరకాల ఉన్నతోపమానాలతో ఆత్మీయంగా స్తుతించాడు. తనను, తనవాళ్ళను, లోక ప్రజలను వదల వద్దని వేడు కున్నాడు. పురుషోత్తమా ! మిమ్మల్ని కనుగొన్నాను. కోనేటిరాయుడా! మమ్మల్ని విడువవద్దు. ఇష్టపడి మమ్మల్ని కాపాడిన కులదైవమా ! పెద్దలు ఇచ్చిన నిధానమా! మన్నించి మాదాహం తీర్చే నల్ల ని మేఘమా! మాకు సన్నిహితంగా మనసులో వున్న శ్రీనివాసుడా ! విచారించగా మాకు వశమై కోరిన కోర్కెలు తీర్చే పారిజతమా! మమ్మల్ని ఘనంగా సంరక్షించిన చింతామణి! ప్రీతితో కోరికలు తీర్చే కామధేనునువా! మాకు స్థానమై రక్షించే భూమిని ధరించినవాడా! చెడిపోకుండా బ్రతికించే సిద్ధ మంత్రమా! వ్యాధుల్ని నయం చేసి రక్షించే దివ్యమైన ఔషధమా! వదలి పెట్టకుండా తిరిగే ప్రాణ బంధుడా ! మమ్మల్ని గట్టెక్కించి ప్రసిద్ధుల్ని చేసిన శ్రీ వేంకటనాథుడా ! అని తన ప్రియదైవమైన స్వామిని కొని యాడటం ___

పొడగంటిమయ్య మిమ్ము పురుషోత్తమా మమ్ము
నెడయుక వయ్యా కోనేటి రాయుడా||

కోరి మమ్ము నేలినట్టి కులదైవమా, చాల
నేరిచి పెద్దలిచ్చిన నిధానమా
గారవించి దప్పిదీర్చు కాలమేఘమా, మాకు
చేరువ చిత్తములోనే శ్రీనివాసుడా||

భావింప గైవసమైన పారిజతమా, మమ్ము
చేపదేర గాచినట్టి చింతామణీ
కామించి కోరికలిచ్చే కామధేనువా, మమ్ము
తానై రక్షించేది ధరణీధరా||

చెడనీక బ్రతికించే సిద్ధమంత్రమా, రోగా
లడచి రక్షించే దివ్యౌషధమా
బడి బాయక తిరిగే ప్రణ బంధుడా, మమ్ము
గడియించినట్టి శ్రీ వేంకటనాధుడా||

అనే సంకీర్తన ద్వారా తెలుస్తుంది.

అన్నమయ్య తన సంకీర్తన రచనా యజ్ఞం పూర్తి అయిన తర్వాత ఆసంకీర్తనల్ని స్వామికి సమర్పిస్తూ — ఇవి నేను చేసిన పూజలు, వీటిని నీపాదాల దగ్గర దాచుకో అయ్యా !ఇవి నీకీర్తి రూపంలో వున్న పువ్వులు. మమ్మల్ని రక్షించడానికి ఒక్క సంకీర్తనే చాలు. మిగతా సంకీర్తనలన్నీ ఈ భండారంలో దాగీ వుండనీ. ఘనమైన నీ నామం వెల చాలా తక్కువ. కానీ ఫలితం మాత్రం చాలా అధికం. నీవు నాకు దక్కుగా ఉండి నన్ను కాపాడావు. అయ్యా! ఈ సంకీర్తనలు తరగని నాధనం. నా నాలుక మీదుగా రకరకాల సంకీర్తనల్ని నీవే పూనుకొని నాచేత ప్రస్తుతింప చేశావు. వెయ్యి నామాల విష్ణుమూర్తి ! నిన్ను కొని యాడటానికి నేను ఎంత వాడిని ! నీవు ఇష్టపడి నాకు ఈ పుణ్య ప్రసాదించావు. ఇంతేనయ్యా ! ఈ మాట గర్వం కాదు, నీ మహిమనే కీర్తించాను. ప్రయత్నించి నాస్వాతంత్ర్యంతో చెప్పలేదు. నియమంతో పాడే వాడిని. నానేరాలు లెక్కించవద్దు సుమా. పాప హారణుడమైన లక్ష్మీ నాధా ! నేను నీదాసుడిని. అని తన నిరహంకార చిత్తాన్ని, స్వామి ఘనతను గూర్చి విన్న వించిన సన్నివేశ దృశ్యీకరణ —

దాచుకో నీపాదాలుకు దగనే జేసిన పూజలివి
పూచి నీకీరితి రూప పుష్పము లివి యయ్యా ||

వొక్క సంకీర్తనే చాలు వొద్దికై మమ్ము రక్షించగ
తక్కినవి భండారాన దాచి వుండనీ
వెక్క సమగు నీనామము వెలసులభము ఫలమదికము
దిక్కె నన్నే లితివిక నని తీరని నాదమయ్యా||

నానాలికపై నుండి నానా సంకీర్తనలు
పూని నాచే నిన్ను బొగడించితివి
వేనామాల వెన్నుడా వినుతించ నెంత వాడ
కానిమ్మని నాకే పుణ్యము గట్టితి వింతేమయ్యా||

యీమాట గర్వము గాదు నీమహిమే కొని యాడితి గాని
చేముంచి నా స్వాతంత్ర్యము చెప్పిన వాడ గాను
నేమాన బాడే వాడను నేరము లెంచకుమీ
శ్రీమాధవనే నీదాసుడ శ్రీవేంకటేశుడవయ్యా|| **(2-338)**

అనే సంకీర్తన ద్వారా తెలుస్తుంది. అన్నమయ్య స్వామి తో చనవుగా అనిన ____

నేనొక్కడ లేకుండితే నీ కృపకు బాత్రమేది
పూనినావల్లనే కీర్తి బొందేవు నీవు|| **(3-48)**

అనే సంకీర్తనలోని వాక్కుల్ని గమనించి అన్నమయ్యను అపార్థం చేసుకొనే వారికి ఈ సంకీర్తనలు అన్నమయ్య నిరహంకారి, నిగర్వి అని సాక్ష్యాలు చెబుతుయి. ఈ విధంగా అన్నమయ్య స్వామి పదకమలాల ముందు తన హృదయ పద్మాన్ని విచ్చి వినయ సౌరభాన్ని వెదజల్లాడు.

అన్నీ ఉన్న విస్తరి అణగి మణిగి వుంటుంది. ఏమీ లేనిది ఎగిరెగిరి పడుతుందనే సామెత రీతిగా లోకంలో మిడి మిడి జ్ఞానంతో కన్నూ గానక ప్రవర్తించే ధూర్తలకు కొదువలేదు. సకల సద్గుణాలు, సకల విద్యలు, సత్ప్రవర్తన, పరోపకారభావన అన్నీ వున్న మహనీయులు నిండుకుండల్లా పదిలంగా ఉంటారు. తాము తెలుసుకోవలసింది చాలా ఉందను ఉంటారు. అన్నమయ్య సాక్షాత్తూ శ్రీనివాసుని ప్రతి రూపమే అయినా, నిరుపమాన భక్తి, జ్ఞాన, వైరాగ్య సంపన్నుడైనా, లోక కల్యాణ కారి అయినా తనను తాను అల్పంగా భావించుకున్నాడు. క్షమించమని, కాపాడమని స్వామికి మొరపెట్టుకున్నాడు. మేరు పర్వతమంతటి ఈ పుణ్య పురుషుని ముందు మనం ఏపాటి? అని లోకం లోని ప్రతి మానవుడు తనను తాను ఆలోచించు కొని తనను తాను సరిదిద్దు కొని, పశ్చాత్తపం చెంది ఇతరులకు హాని చేయని, నొప్పించని ఉత్తమ మానవుడుగా, భక్తి తత్పరుడుగా, నిరహంకారిగా మారడానికి ఈ సంకీర్తనలు దోహదం చేస్తాయి.

**యం. ఊర్మిళ**
**డా. పొన్నా లీలావతమ్మ**
సీనియర్ లెక్చరర్, తెలుగువిశ్వ విద్యాలయం
రాజమండ్రి ప్రాంగణం
బొమ్మూరు -533 124
తూ. గో. జిల్లా.

# అన్నమయ్య సందేశం

__జి. బాల కృష్ణప్రసాద్

తెలుగు సారస్వత చరిత్రలో తాళ్ళ పాక అన్నమాచార్యుల సాహిత్యానికి ప్రత్యేక స్థానం వున్నది. సంకీర్తనా చార్యుడనీ పదకవితా పితామహుడనీ కీర్తింప బడిన అన్నమాచార్యుని సాహిత్యం వేలాది అపురూప భావ చిత్రాల కాణాచి. మానవుని స్వభావాన్ని, సహజ గుణాలను, ఆదర్శాలను, కర్తవ్యాలను ఇంకా ఎన్నో విశేషాలను తన సంకీర్తన రాశిలో కుప్పలు కుప్పలుగా వర్ణించాడు. పద్యరచనకు, కావ్యాలను పట్టం కట్టే ఆనాటి సమాజంలో తన సంకీర్తన రచనోద్యమంతో తెలుగు సాహితీ స్రవంతిని మలుపు తిప్పిన మహాకవి అన్నమయ్య. ఏకోణంలోంచి చూసినా ఇతర కవులకు భిన్నంగానూ మహోన్నతం గానూ దర్శన మిస్తాడు అన్నమయ్య. అసలు అన్నమయ్య సాహిత్యం చదవక పోతే సిసలైన జాను తెనుగు పరిమళాన్ని ఆస్వాదించలేమని జగద్విఖ్యాతులైన తెలుగు సాహితీ ప్రకాండులు ఘోషించిన విషయం మనకు తెలిసిందే.

అన్నమయ్య చరిత్రను ద్విపద కావ్యంగా రాసిన చిన తిరుమలా చార్యులు ఒక చోట "అన్నమయ్య వైరాగ్య గీతాలను విన్న శ్రీ వేంకటేశుడు విరాగియై, శృంగార పదాలను విని నవయౌవన వంతుడైనాడు"__ అంటాడు. ఈ సంకీర్తనల రుచి మరిగిన ఎవరైనా ఈ విషయాన్ని నిరభ్యంతరంగా ఒప్పుకుంటారు.

అన్నమయ్య దృష్టిలో అంతా వేంకటేశ్వరుడే. పిండి కొలది రొట్టెగా, నీరు కొలది తామెరగా, శైవులకు శివుడుగా, శాక్తేయులకు శక్తిగా, వేదాంతులకు పరబ్రహ్మంగా __ఎంత మాత్రమున ఎవ్వరు దలచిన అంతమాత్రమే నీవు __అంటూ స్వామిని వర్ణించాడు. అటుభక్తి శృంగారాలతో పాటు, ఇటు నీతిబోధకాలు, సందేశాత్మకాలు అయిన పాటలు ఎన్నో మనకు కనిపిస్తాయి. అన్నమయ్య రచనలలో. అందుకే ఈ నాటికీ ఆ మహాత్ముని వర్ధంతులు జయంతులు మనం ఎంతో వైభవోపేతంగా జరుపు కుంటున్నాము.

సామాజిక స్పృహ కలిగిన కవిగా, సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని ప్రవచించిన కవిగా అన్నమయ్య పాటలను కొన్నింటిని మనం ఇప్పుడు తలచుకొందాం.

మానవుడు సహజంగా భోగప్రియుడు. కోటి విద్యలు కూటి కొరకే అని సామాన్యంగా చెప్పుకున్నా నిజానికి మానవుడు పొట్టకు మాత్రమే సంపాదించి తృప్తి చెందడం లేదు. దీనికి కారణం దురాశ. అన్నమయ్య ఇలా అంటాడు ____ "జుట్టెడు కడుపుకై చొరని చోట్లు చొచ్చి, పట్టెడు కూటికై బతిమాలి ---మనుజుడై పుట్టి మనుజుని సేవించి అనుదినమును దుఃఖమందనేల?__" ఇది ఎంత రోతైన బతుకు. పొట్టకోసమే ఇంత కష్టపడితే వైభవోపేతమై జీవితం గడపడానికి ఇంకా ఎంతో సంపద కావాలి. దానికి ఎన్నో అకృత్యాలు చెయ్యాలి. కానీ దానివల్ల సుఖం లేదు. అందుకే ఇలా అంటాడు. "ఎంత విభవము కలిగె నంతయను ఆ పదని చింతించినది కదా చెడని జీవనము." ధనార్జనే ప్రధానమైతే"చలము, కోపము, పరనింద, ఆత్మవంచన, ఆశ" ఇవి లేనిదే కుదరదు. కానీ ఈ గుణాలు మంచివి కావు. అదే అంటాడు అన్నమయ్య ____"చలము కోపంబు తను చంపేటి పగతులని తెలిసినది యది కదా తెలివి ! తలకొన్న పరనింద తనపాలి మృత్యువని తొనగినది యది కదా తుద గన్న ఫలము."____ ఈనాడు ధనమదంతో మనం పరనింద చేయ వచ్చు కానీ కాలం మారి రేపు ఆవ్యక్తి మనని మించితే మన పైన

పగదీర్చుకోక వదలి పెడతాడా ! ఇవన్నీ మనం కోరి తెచ్చుకొనే కష్టాలే కదా ! అందుకే "ఆశ"చెడ్డది. " పరివోని ఆశ తను పట్టుకొను భూతమని వెరచినది యది కదా విజ్ఞాన మహిమ" అంటాడు అన్నమయ్య.

పోనీ ___ఎన్నో కష్టాల కోర్చి మనం ధనం సంపాదించాము. మహా రాజులమైనాము. చివరికి తినేది పట్టెడన్నమేకదా! ఎంత రాజాధిరాజైనా అతనిని ఈ లోకం ఎన్నాళ్ళని మదిస్తుంది? ఈనాటి వరకూ మనం గుర్తుంచుకున్న వ్యాస వాల్మీకాదులు హరి నెరిగిన పుణ్యాత్ములే తప్ప మరేమీ కాదు కదా. ఈ భావం ఈ కీర్తన లో చూడవచ్చు. వెనకటి బ్రహ్మలు వేవేలు సంఖ్యలు ఎనసి బ్రహ్మాండము లేవిరట. పెన గొని వారల పేరులు మరచిరి. మనుజ కీటకముల మరెవ్వడెరుగు. హరియే యెరుగును అందరి బ్రతుకులు. యిరవై యీతని యెరుగుటె మేలు" ____అంటాడు. నిజమే. ఇప్పటి వరకు ఈ బహ్మాండాలను ఏలిన బ్రహ్మలు వేలాది గా వున్నారు. ఒక్క బ్రహ్మ పేరు కూడా మనకు తెలియదని మనకు తెలుసు. అలాంటప్పుడు మనుజకీటకములు ఎంత సంపాదించి మాత్రం ఏం సాధిస్తాయి. అందుకే అందరి బతుకులు ఎరిగిన ఆ హరిని ఎరుగుటే మేలు అంటాడు అన్నమయ్య.

మనిషి ఎలా సుఖంగా గౌరవంగా జీవించాలో ఈ పాటలో చెబుతున్నాడు. ___

"అప్పులేని సంసారమైన పాటే చాలు"
తప్పులేని జీతమొక్క తారమైన చాలు.

కంత లేని గుడి సొక్క గంపం తైనా చాలు
చింత లేని అంబలొక్క చేరెడే చాలు
జంత (ధూర్తురాలు) కాని తరుణి యే జాతైనా చాలు
వింత లేని సంపదొక్క వీసమే చాలు

తిట్టులేని బ్రదుకొక్క దినమైన చాలు
తిట్టు లేని బ్రదుకొక్క దినమైన చాలు
ముట్టు లేని కూడొక్క ముద్దడే చాలు
గుట్టు చెడి మనుకంటె కొంచెపు మేలైన చాలు

వట్టి జాలి పడుకంటె వచ్చినంతే చాలు.

---------------------------------

ఇటు వంటి జీవన సత్యాలు అన్నమయ్య పాటలలో ఎన్నో కనిపిస్తాయి.

ధనాశ. కీర్తి తరువాత మానవ జాతిని పీడిస్తున్న పెద్ద జబ్బు జాతి కుల. మత భేదాలు.

"జాతి భేదములు శరీర గుణములు

జాతి శరీరము నరి తోడనె చెడు" అంటాడు అన్నమయ్య.

వ్యాఖ్యానం కూడా అవసరం లేనంత సులభంగానూ, అందంగాను వేదశస్త్ర సారమైన గీతా వాక్యాన్ని ఒక పాటలో ఇంత అందంగా చెప్పడం అన్నమయ్యకే సాధ్యమైంది. అదే పాటలో _____

"ఈతల హరి విజ్ఞానపు దాస్యం బిది యొక్క టెపో సుజాతి" అని తీర్మానించాడు. ఉదా హరణంగా ఆపాట పల్లవి లోనే ____"విజాతులన్నియు వృధా వృధా ____ అజామిళాదుల కది యే జాతి" అని ప్రశ్నిస్తాడు.

సంకీర్తన మాధ్యమంగా రచన సాగించి ఎన్నో విషయాలను తరచి తరచి సత్యాలను బోధించిన అన్నమయ్య మరొక పాటలో "ఇందులో (భూమిలో ) జంతుకుల మింతా నొకటే. అందిరికి శ్రీహరే అంతరాత్మ "అని చెబుతూ "కందువగు హీనాధి కములిందులేవు" అంటాడు. "బ్రహ్మమొక్కటే"అని చాటి చెప్పే ఈ తందానా పదంలో

"నిండార రాజు నిద్రించు నిద్రయు నొకటే
అండనే బంటు నిద్ర అదియు నొకటే
మెండైన బ్రాహ్మణుడు మెట్టు భూమి యొకటే
చండాలుడుండేటి సరి భూమి యొకటే||

-----------------------------------------------

కడగి యేను గు మీద కాయు యెండొకటే
పుడమి శునకము మీద పొలయు యెండొకటే
కడుపుణ్యులను పాప కర్ములను సరిగావ
జడియు శ్రీ వేంకటేశ్వరు నామ మొకటే " అంటాడు

తవ్విన కొద్ది అర్థాలు వచ్చే పాటలు, తీసిన కొద్దీ పుట్టలుగా వచ్చే అన్నమయ్య సాహిత్యం తెలుగువారి పుణ్యఫలమనే చెప్పాలి. ఏ తత్వాన్ని ప్రచారం చెయ్యడానికైనా శ్రావ్యమైన పాట ద్వారా అయితే చాలా బాగుంటుందని అందరికీ తెలుసు. అందుకే పాటల్లోనే పరమార్థాన్ని ప్రవచించాడు అన్నమయ్య.

మానవుడు ఆదర్శ జీవిగా వుండాలి. దానికి ఒక పద్ధతి కావాలి. దాన్ని సాధనతో సాధించాలి. సాధనకు కొంత జ్ఞానం కావాలి. దాన్ని విద్య వల్ల, వినయం వల్ల, గురుసేవ చేసి గురువు వల్ల పొందాలి. వీటన్నిటికీ ముందు తను బాగు పడాలన్న కోరికతో చేసే ప్రయత్నం కావాలి. అదే ఉద్యోగం. అందుకే అన్నమయ్య ఇలా అన్నాడు.

"మహి నుద్యోగి కావలె మనుజుడైన వాడు
సహజి వలె నుండే సాధింపలేడు
పొదలి నడచితేను భూమెల్లా మెట్టి రావచ్చు
నిదిరించితే కాలము నిమిషమై తోచు ||

వేడుకతో చదివితే వేద శాస్త్ర సంపన్నుడే
జాడలో నూరకుండితే జడుడౌను

పోడక తపసియైతే పున్నతోన్నతుడౌ
కూడక సోమరియైతే గుణహీనుడౌను ||"

పై పాటలో చెప్పినట్లు "నిదిరించితే కాలము నిమిషమై తోచు". ఇది సత్యము అందుకే మనం వెంటనే మేలుకోవాలి. కాలం విలువ తెలుసుకోవాలి. లేదా -- ఏమీ సాధించకుండానే ఈ జీవితం గడిచిపోతుంది. మన బాధలు మనకు ఎప్పుడూ వుండేవే. అదే అంటాడు అన్నమయ్య.

"ఏది తుద ! దీనికేది మొదలు!

ఎన్ని బాధలు తనకు ఎన్ని లంపటములు
ఎన్ని వేదనలు మరి ఎన్ని దుఃఖములు
ఎన్ని పరితాపంబులెన్ని తలపోతలు
ఎన్ని చూచిన. మరియు ఎన్నైన కలవు"

అందుకే మన జాగ్రత్తలో మనం వుండాలి. కాలం వ్యర్థం కారాదు.

"నిదురచే కొన్నాళ్ళు నేరముల కొన్నాళ్ల
ముదిమిచే కొన్నాళ్ళు మోసపోయి
కదిసి కోరినను గతకాలంబు వచ్చునే
మది మదినె యుండి ఏమరక బదుకుటగాక ||

నిమిషమెడ తెగక హరి నిన్ను దలచి
మమత నీ మీదనే మరపి బదుకుటగాక ||

అలాకాక మనం ఈ రొంపిలో చిక్కుకుంటే కాలమంతా తప్పు చేయడానికి, (జ్ఞానోదయమైతే) తప్పు దిద్దుకోడానికే చాలదు. అదే అన్నాడు అన్నమయ్య - "కడు నిడుసుచొచ్చోరనేల! కాళ్ళు కడుగగనేల ! కడలేని జన్మ సాగర మీదనేల !" అని మానవ జన్మకు పరమావధి ఆనందమయ జీవనం. సంసారం పైన మోజు దీనికి ప్రతి బంధకం. ఈ బంధం నుండి, ఈ మోజు నుండి బయట పడితే మోక్షం -- అదే అఖండ దివ్యానందం అందుకే -- "మోహాము దీరుటె మోక్షమది" అన్నాడు.

"ననిచిన తన జన్మము కర్మము తన -
పనియు నెరుగుటే పరమ మది !

తరి తరి ప్రేమపు తలిదండ్రులను
ఎరగనిదే కులహీనతది
కమ్మర కమ్మర కామభోగముల
నమ్మి తిరుగుటే నరకమది ||

కేవలం భక్తుడుగా కాకుండా -- జీవితాన్ని తరచి చూచిన ఒక వేదాంతిగా, దేశ దేశాలు సంచరించిన ఒక అనుభ శాలిగా తన అనుభవ సారాన్ని నింపి సంకీర్తనలను రచించాడు అన్నమయ్య. ఆ సంకీర్తనలలో కమ్మని తెలుగుదనముంది. పుష్టికరమైన సాహిత్యముంది. మనిషిని కదిలించే రసపోషణ వుంది. భక్తి వుంది. ప్రబోధముంది. మొత్తం తెలుగు బాష వుంది. అందుకే అన్నమయ్య పండిత పామరులకందరికీ ఆరాధ్యుడైనాడు. తిరుమల తిరుపతి దేవస్థానం వారి అన్నమాచార్య ప్రాజెక్టు వంటి పెద్ద సంస్థ, మరెన్నో ఇతర సంస్థలు ఏటేటా అన్నమయ్య వర్ధంతులు, జయంతులు జరుపుతున్నారు. వేలాద సంగీత సాహిత్య కోవిదులు, బుధులు ఈ సంకీర్తనలను పాడి, వాటిలోని మహత్తరమైన అర్ధ భావాలను తలచి, ప్రవచించి ఆనందించి అన్నమయ్యకు తమతమ నివాళులర్పిస్తున్నారు.

బాలకృష్ణప్రసాద్

## అన్నమయ్య సంగీత సేవ


కుమారి (కర్నూలు) కె. విజయలక్ష్మి,
B.Com., L.L.B.
S.P. మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి.


శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యులు 15 వ శతాబ్దానికి చెందిన వాడు. ఆధ్యాత్మ భావ బంధురమైన వీరి రచనలు తెలుగు సంగీత సాహిత్య రంగాలలో నూతన శకానికి నాంది పలికినవి. ఆ కాలంలో సంగీతము ఇప్పుడున్నంత పక్వదశలో లేదు. అప్పటి సంగీత రచనలు నాద ప్రధానములు కావు. రచనలన్నీ సాధారణంగా నిర్దిష్టమైన కొన్ని లయ బద్ధమైన సంగీత స్వరకట్టు మూసలలోనూ, ప్రసిద్ధమైన కొన్ని రాగాలలో - వాటికి గల అల్పమైన పరిధిలోనూ సాగినవి. సాధారణంగా సాహిత్య భాగమంతా సందర్భోచితమైన తత్కాల కల్పిత, జానపద సరళిని సాగినవే. పెళ్ళి పేరంటాలకు, శ్రామికులు పొలంపనులు. చేసుకునేటప్పుడు, పిల్లలను నిద్ర పుచ్చడానికి, వారికి పాలు త్రాగించే సమయంలో - ఇలా వివిధ సందర్భాలలో ఈ రచనలు రూపుదిద్దుకునేవి. కొన్ని భజన శైలిలో బృందగానాలుగా పాడుకోడానికి, ఆలయోత్సవాలు మొ. సందర్భాలలో ఆడి పాడటానికి అనువుగా సాగినవి. ఏమైనా అవన్నీ సాహిత్య ప్రధానాలే. ప్రజలకు బాగా వినికిడి వుండి పరచయమైన కొన్ని సంగీత బాణీలలో రచింపబడినవే. సంగీత పోకడలలో నవ్యత చూపడానికి సాధారణంగా ఎవరూ ప్రయత్నించేవారు కాదు. రాగాలు బహు స్వల్పం. రచనలు ఏకధాతుకంగానో ద్విధాతుకంగానో సాగేవి. పల్లవికి చరణాలకు అన్నిటికీ ఒకే సంగీత బాణీ ఉంటే అది ఏక ధాతుకం ; వాటికి వేరు వేరు సంగీత రూపాలుంటే అవి ద్విధాతుకం. వీటిలో ఏక ధాతుకమే బహుళ ప్రచారంలో వుండింది. అన్నమయ్య కాలంలో మన దేశంలోని సంగీత పరిస్థితి చాలా భాగం ఇదే.

అన్నమయ్య తెలుగు భాషలో అసమానమైన పండితుడు. ప్రజలలో భగవత్తత్త్వ ప్రచారానికి ఈ భక్తకవి ద్విధాతుకమైన సంకీర్తన రచనా ప్రక్రియను ఎన్నుకొన్నాడు. ఆ కాలపు సంగీత రీతులను బాగా ఆకళింపు చేసుకొన్న వాడు. అప్పటికి జనసామాన్యంలో పాదుకున్న అన్ని రకాల శైలులలోనూ 32 వేల సంకీర్తనలు రచించి - సంకీర్తనా సంప్రదాయాన్ని సంస్కరిస్తూ కొత్త ఊపిరిని పోశాడు అన్నమయ్య. ప్రజలాతనిని సంభావించినట్లు నిజంగా సంకీర్తనాచార్యుడైనాడు.

యతిప్రాసల నియమాన్ని పాటిస్తూ సాగిన అతని సంకీర్తన రాశికి వాడిన రాగాల సంఖ్య సుమారు 100. సాధారణంగా ప్రతి సంకీర్తనకు పల్లవి, 3 చరణాలు వుంటాయి. సంస్కృతంలో, సంకీర్తన లక్షణమనే ఒక గ్రంథం రచించాడు అన్నమయ్య. సాహిత్య పరంగా సంకీర్తన రచనా విధానాల గురించే కాక కొన్ని రాగ తాళాల ప్రసక్తి కూడా వుంది ఆ గ్రంథంలో. శార్జ్గ దేవుని (సారంగ దేవుడని కూడా అంటారు) సంగీత రత్నాకరం అనే గ్రంథంలోని కొన్ని అంశాలను ఉదహరించాడు కూడా. ఈ గ్రంథం మనకు దక్కకపోయినా - సాక్షాత్ అన్నమయ్య మనుమడైన చిన తిరుమల్లాచార్యులు అనువదించిన తెలుగు రచన 'సంకీర్తన లక్షణం' అనే పరునే లభ్యమౌతున్నది. ఇతడు తన తాతగారైన అన్నమాచార్యుల జీవిత చరిత్ర కూడా తెలుగులో ద్విపదశైలిలో రచించి మనకందించాడు.

తాళ్ళపాక కవిత్రయంగా ప్రసిద్ధికెక్కిన అన్నమా చార్యులు, అతని కుమారుడు పెద తిరుమలాచార్యులు, అన్నమయ్య మనుమడు చిన తిరుమలాచార్యులు ఈ సంకీర్తన గాన పద్ధతిని ప్రచారంలోకి తెచ్చి స్థిర పరచడానికి ఎంతో కృషి చేశారు. వారి రచనలు వారి బాణీలలోనే పాడి ప్రచారం చేయడానికి కొంతమంది భక్త కళాకారులను నియమించారు. సంకీర్తనలు చెక్కబడి వున్న కొన్ని రాగి రేకులను తీసికొని దేశంలోని భిన్న ప్రాంతాలలో ఈ కీర్తనలు గానం చేస్తూ భక్తి ప్రచారం చేసేవారు ఈ కళాకారులు. రాజాస్థానాల నర్తకీ మణులు, మరి కొంతమంది దేవదాసీలు కూడా ఈ సంకీర్తనలకు నృత్య కల్పన చేసి అభినయించినట్లు మనకు ఆధారాలున్నవి. ఈ ప్రచారయజ్ఞం ఒక 100 సంవత్సరాల వరకూ సాగిందని చెప్పవచ్చు. ఆదరణ, పోషణ లోపం వల్ల ఈ ప్రచార సరళ క్రమేణా అంతరించింది. దక్షిణ దేశంలోని కొద్ది చోట్ల మాత్రం ఈ సంప్రదాయం ఇటీవలి కాలం వరకు లేశ మాత్రంగా మిగిలి వున్నది. తరువాతి వాగ్గేయకారులైన శ్రీ భద్రాచల రామదాసు, శ్రీ త్యాగరాజు మొ. వారి రచనలకు అన్నమాచార్యుల వారి సంకీర్తనలు స్ఫూర్తినిచ్చిన వన్ని మనం నమ్మవచ్చు. క్షేత్రజ్ఞులు మాత్రం పూర్తిగా అన్నమయ్య శృంగార సంకీర్తనా శైలిని పుణికి పుచ్చుకొన్నాడు

త్యాగరాజ స్వామి 'కృతి' రూపకల్పనకు ప్రధానాంశమైన అనుపల్లవి అన్నమాచార్యుల రచనలలో కూడా మనకు అక్కడక్కడ దర్శనమిస్తుంది. మాళవి రాగంలోని 'ఇందుకొరకా' ; కాంభోజి రాగంలోని 'ఉప్పవడుము' ; శ్రీరాగంలోని 'ఇతరులకు నిను నెరుగ' మొ. కీర్తనలను ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. ఈ ప్రభావంతోనే త్యాగయ్యగారు పల్లవి, అనుపల్లవి, చరణంతో 'కృతి' కి రూపకల్పన చేసివుంటారేమో !

'దేశి సూళాది' రచన మనకు అన్నమయ్య అందించిన మరొక మణి. కన్నడ భాషలోని రచనలలో ఇవి అసంఖ్యాకంగా వున్నా, మనకు అందిది ఒకే ఒక అన్నమయ్య సుళాది. మనం పోగొట్టుకున్న 18000 అన్నమయ్య రచనలలో మరికొన్ని సుళాదులు పోయివుండవచ్చునేమో ? ఏది ఏమైనా తెలుగులో సుళాది రచనకు ఆద్యుడు అన్నమయ్య.

అన్నమయ్యకు సుమారు 50 సం. పూర్వపు వాడైన శ్రీ విద్యారణ్యులు తన కాలంలో ప్రచారంలో వుండిన జనక, జన్యరాగాల ప్రస్తావనలో 15 జనక రాగాలను మేళ రాగాలుగా, 50 జన్యరాగాలుగా ప్రకటించాడు. ఇవన్నీ తాళ్ళపాకవారి రాగి రేకులపైన మనకు కనిపిస్తాయి. విద్యారణ్యులు చెప్పని మరికొన్ని రాగాలు కూడా రాగిరేకుల పైన కనిపిస్తున్నవి. తాళ్ళపాక అన్నమయ్య వాడిన 17 రాగాల గురించి మనకు ఇంతవరకూ ఏ లక్షణ గ్రంధాలలోనూ ఆచూకి కనబడలేదు. అవన్నీ, లేద - వాటిలో రాయగౌళ, కౌశి, మంగళ బౌళి, మొ. కొన్ని రాగాలైనా అన్నమాచార్యుల వారు సృష్టించి వుండవచ్చునేమో అని సందేహించే వీలు వున్నది.

మొత్తం మీద దక్షిణ దేశ సంగీత చరిత్రలో అన్నమయ్య కొక ప్రత్యేక స్థానమున్నది. అతడు సంకీర్తన, పదం, కృతి, సుళాది, మొ. రచనలను ఆవిష్కరించడమే కాదు సంకీర్తన ద్వారా భగవత్తత్త్వాన్ని తనదైన ఒక విశిష్టమైన బాణీలో ప్రపంచానకి చాటి చెప్పిన ఘనుడు.

## అన్నమయ్య ఆత్మ విమర్శ

డా. జె. మునిరత్నం
లెక్చరర్ తెలుగు అధ్యయనశాఖ
యస్.వి.యూనివర్శిటి
తిరుపతి

ప్రతి వారిలోనూ ప్రగతిని సాధించాలన్న ప్రగాఢ వాంఛ ఉంది. ప్రయత్నమూ ఉంది. అయితే అందరూ విజయం సాధించడం లేదు. ప్రాపంచిక పారమార్థిక రంగాలు రెంటిలోనూ ఈ పరిస్థితి సమానంగానే కొనసాగడం గోచరిస్తూ ఉంది. కారణం ఏమిటి ? అందరిలోనూ ఈ ప్రశ్న లేసుకొని నిర్మాణాత్మకంగా ఆలోచిస్తే తామెందుకు ప్రగతిని సాధించలేక పోతున్నారో తెలిసిపోతుంది. ఆ పైన తమ లోపాలను సరిదిద్దుకొని బంగారు భవిష్యత్తును రూపొందించుకోవచ్చు.

ఇక్కడ నిర్మాణాత్మకమైన ఆలోచన అంటే ఏమిటి ? అన్న ప్రశ్నకు సముచిత సంబంధిత ప్రశ్నలు వేసుకొని సమాధానాలు పొందడమే అని చెప్పుకోవచ్చు. తాము సాధించాల్సింది ఏమిటి ? దానికి చేయవలసిందేమిటి ? ఇప్పుడు చేస్తున్నదేమిటి ? తమ లక్ష్య సాధనకు తాము ఉండవలసిన తీరు ఏమిటి ? ఇప్పుడు తానున్న వైనం ఏమిటి ? ఉండవలసిన తీరుకు, ఉన్న తీరుకు మధ్య ఉన్న అంతరం ఎంతటిది ? ఇలాంటి ప్రశ్నలు వేసుకొని తమలోంచే సమాధానం రాబట్టు కోవాలి. ఇలా తమను గురించి విమర్శించుకోవడాన్నే 'ఆత్మ విమర్శ' అంటారు.

దురదృష్టవశాత్తు నేడు ఆత్మవిమర్శకు ప్రాధాన్యం తగ్గిపోతూ ఉంది. ప్రతి వారు తమకంటే మించిన గొప్పవారు లేరనే భ్రాంతిలో ఉన్నారు. ఈ భ్రాంతి వల్ల తాము పొందే నష్టపరిణామాన్ని గూడా గుర్తించలేని స్థితిలో ఉన్నారు. అందువల్లనే ఆశించిన ఫలితాలు రావడం లేదు. ఆశించిన దుష్ఫలితాలు వస్తూ ఉన్నాయి. ఈ తీరు మారాలంటే ఆత్మ విమర్శను ఆశ్రయించడం తప్ప అన్యధా శరణం లేదు.

మహనీయులుగా మాన్యత పొందిన మనపూర్వులెందరో ఆశించిన ఫలితాలను అవలీలగా సాధించుకొన్నారు. సామాన్య మానవ స్థితి నుంచి మహోన్నత స్థితికి తమను పెంచుకొన్నారు. దీనికంతటికీ కారణం వారంతా కూడా తమ స్థితిని ఎప్పటికప్పుడు గుర్తించడమే. తమ లక్ష్యాని కనుగుణంగా తమను మార్చుకొని పురోగమించడమే. ఇలా ఆత్మవిమర్శ చేసుకున్న వారు భక్తి సాహిత్యంలో కోకొల్లలుగా కనిపిస్తారు. శైవభక్తులైన నాయన్మార్లు, వైష్ణవ భక్తులైన ఆళ్వార్లు, కన్నడ హరిదాసులు భక్తి సుధను తెలుగునేల నాలుగు చెరగులా పారించి ; మధురానుభూతిని పండించిన ఆంధ్ర వాగ్గేయకారులు ఈ కోవకు చెందిన వారే.

తిరుమంగై ఆళ్వార్ తన నొక అజ్ఞానిగా, ఇంద్రియ వశవర్తిగా, శునక ప్రాయుడుగా ఆత్మ నింద చేసుకున్నాడు. కళల నభ్యసించలేదు. పంచేంద్రియాల ఇచ్ఛానుసారంగా, విషయాల మీదికి బుద్ధి పోనిచ్చాను. అందువల్ల

అవివేకినైన నేను క్షేమం పొందలేక పోయాను. విశాల విశ్వంలోని ప్రాణులందరికి కీడునే కోరి చరిస్తున్నాను.

పెరియతిరుమొళి **1-1-8**

నమ్మాళ్వార్ తనని విమర్శించుకొని ఆవేదన వెలిబుచ్చాడు. 'యాచకులకు భిక్ష పెట్టి ఎరగను, దాహాము తీర్చి ఎరగను. పంచేంద్రియాల్ని జయించలేదు. నియతున్నై కాలోచితంగా పుష్పార్చన చేసి స్తుతించి ఎరగను. మౌర్ఖ్య కాఠిన్యాలతో కూడిన మనసులో ; ఆశ ఎక్కువ కాగా అవివేకముతో పాపినైన నేను, చక్రపాణిని సందర్శించేందుకు వెదుకుతున్నాను'

తిరివాయ్‌మొళి **4-7-9**

ఏషాంతిరువాయ్

మొషి - పద్యం - **9**

తొలి తెలుగు వాగ్గేయ కారులైన అన్నమయ్య వేంకటేశ్వర నుద్దేశించి చెప్పిన తన కీర్తనలలో ; తన కీర్తిని గురించి చెప్పుకోలేదు. ఆర్తిని గురించి చెప్పుకొన్నాడు. తన లోపాలను తెలియజేశాడు. తన దుస్థితిని స్వామికి నివేదించాడు. ఇలాంటి దీన, హీన స్థితిలో ఉన్న తనను ఆదుకొని అండ జేర్చుకొమ్మని అర్థించాడు.

ఎన్ని చదువులు చదువుకున్న, ఎన్ని విషయాలు తెలుసుకున్నా, వాటిని అనుభవంలోకి తెచ్చుకోలేకపోతున్నాం. ఆచరణలో పెట్టలేక పోతున్నాం. తన విషయంలో కూడా ఆ మాటే అంటున్నాడు అన్నమయ్య.

'విడిచితినా పాపము సేయక వేవేలు చదివిన యంతనే' **(2-210)**

ఉన్నత కులస్థులు ఉత్తమ జ్ఞానులని, నిమ్న కులస్థులు అజ్ఞానులని భావించబడే రోజులవి. తన కులంచేత మాత్రమే తాను తత్త్వరహస్యం తెల్సుకోలేదని చెబుతూ, కులాలు పట్టి ఆడంబరాలని, అడ్డుగోడలని ధ్వనింపజేశాడు.

'తెలిసితినా తత్త్వరహస్యం తిరముగ కులజు డ నయినంతనే'. **(2-210)**

సుగుణవంతులైన చుట్టాలు ఎందరున్నా వారినుంచి సుగుణాలు గ్రహించడం ; అటుంచి దుర్గుణాలైన వదులుకోలేని దుర్బలుడు మానవుడు ఈ అంశాన్ని అన్నమయ్య తన మీదనే ఆరోపించుకొన్నాడు.

'వదలితినా నా దుర్గుణములు వరుసతో జుట్టాలు గలిగినంతనే' **(2-210)**

మనుష్యుల ఆశల్లో ముఖ్యమైనవి మూడు ; భూమి మీద ఆశ, భామ మీద ఆశ, ధనాశ. ఇవి మనసునంతా ఆక్రమించి, మరే ఆలోచనకు తావివ్వవు. ఇవి ప్రగతికి పెద్ద ప్రతిబంధకాలు. వీటిని తగ్గించుకొంటేనే విజయం వైపు తేరిపార చూసేందుకైనా వీలౌతుంది. వీటివల్ల తాను పడ్డ అవస్థలను సంకీర్తనాచార్యుడు అద్భుతంగా ఆవిష్కరించాడు.

"అంగనల పసం జిక్కి అలయుకలే కంట

బంగారు వెంటం దగిలి భ్రమ గంటిని

ముంగిట క్షేత్రాల వంటి ముంచి వెట్టసేయం గంటి" **(2-256)**

మదాన్ని కలిగించే ఎనిమిదింటిలో వయసు కూడా ఒకటి. మదము చుట్టూరా ఉన్న వారినే కాక, అది పట్టిన వారిని కూడా ఇబ్బంది పెడ్తుంది. ఈ నడించుకొనేట్టు చేస్తుంది. ప్రతి వారికీ వచ్చే మదం, తన్ను కూడా విడువలేదని అన్నమయ్య ఆవేదన పడడం అత్యంత సహజంగా ఉంది.

"మట్టులేని వయసుతో మదముగంటి" **(2-256)**

చదువుల వల్ల అజ్ఞానమూ, విశాల దృక్పధమూ రావాలి. అయితే వాటివల్ల కుయుక్తి, సంకుచితతత్త్వము ఏర్పడి విభేదాలకు దోహదం చేస్తున్నాయి. ఈ విషయాన్నే పదకవితా పితామహుడు స్పష్టం చేశాడు.

"వింత చదువుల వల్ల వేవేలు మతాలు గంటి" **(2-256)**

అనేక రకాల కర్మలకూ అలవాటు పడిన మనిషి ; అలమటించవల్సిందే. అందుకే అన్నమయ్య ఇలా తెలియజేశాడు.

"సంత కర్మముల వల్ల సాము గంటిని" **(2-256)**

తన దోషాలు గురించి, హీన స్థితిని గురించి అన్నమయ్య స్వామికిలా నివేదించాడు.

'అనంతా పరాధి నేను అటుగాన శరణంటిని

-----------------------------------

యెగ్గు లెంచితే నా వల్ల నెన్ని లేవయ్యా

-----------------------------------

పొదుగా విచారించితే బలుమూఢుండనయ్యా **(2-323)**

ఎక్కడ ఏది జరిగినా అది తన ప్రతాపమే అనుకోవడం మానవ నైజం. అది సరికాదని తెలిసినా అలా అనుకుంటూనే ఉంటాడు. అహంకరిస్తూనే ఉంటాడు. ఇటువంటి దుష్ప్రవృత్తి తనలోనూ ఉందని ఎంతో బాధతో దానికద్దం పట్టాడు అన్నమయ్య.

"ఇట్టి నా వెట్టితనము లేమని చెప్పుకొందును

నెట్టన నిందుకు నగి నీవే దయం జూడవే

పాటించి నాలో నుండి పలికింతువు నీవు
మాటలాడ నేరుతునంటా మరి నేనహంకరింతును

నీటున లోకము లెల్లా నీవే యేలు చుండ గాను
గాటాన దొరనంటా గర్వింతు నేను
నెమ్మదిం బ్రజలనెల్లా నీవే పుట్టించెగాను
కమ్మి నేనే బిడ్డల గంటినంటా సంతసింతును

సమ్మతి నీవే సర్వసంపదలు నొసంగంగాను
యిమ్ముల గడించుకొంటినివి నేనంటా నెంతు
మన్నించి యిహపరాలు మరినీవే యియ్యంగాను
యెన్ను కొందు నాతపో మహిమ యిది యనుచును" **(2-304)**

అన్నమయ్య ఆత్మవిమర్శ ప్రభావం - అనంతర వాగ్గేయకారులలో కూడా గోచరిస్తూ ఉంది. ఆత్మవిమర్శ వారి ఔన్నత్యానికి అద్దం పడ్తూ ఉంది.

రామదాసు మానవ సహజమైన తన దుస్థితికి దురపిల్లాడు. దాన్ని అధిగమించలేక పోయాను కదా ! అనే అవేదనను అభివ్యక్తం చేశాడు.

"వదలక యౌవనమున పరభామల
వలల తగులనాయెగ ఓ రామా
ముదిమిని సంసారాంధకూపములో జిక్కి
మునికి తేలనాయెగా ఓ రామా

తను వస్థిరంబని తారక నామము
తలపోయ లేనైతిగా ఓ రామా
దిన దినము పొట్ట కొర్కై దీనుల వేడి వేడి
దీనత్వ మొందితిగా ఓ రామా

అనుదినమును గురు ఉపదేశయోగము
అభ్యసించనైతిగా ఓ రామా
ఎనసి నిముషమైన మీ పాదముల పైని
మనసు నిల్పగ నైతిగా ఓ రామా " - **(106)**

సారంగ పాణి తన దుష్కృత్యాలకు వగచాడు. వగలేని తన వగపును స్వామికి నివేదించాడు.

"పుట్టినది మొదలుగ భూ - పాలకుల గొలిచి -
పట్టెడన్నానికై - పరుగులైతి
పొట్ట నించున మతిలో - పొంగుచుంటిని గానీ -
పట్టుగ నొకనాడు - ప్రద్యుమ్న యననైతి

నరక హేతువులైన - దురితకృత్యములకు
మరిని కండ్ల - కావరముననను
పరకాంతుల మోము - లరసి భ్రమసితిగాని -
పురుషోత్తమ నీపై - బుద్ధి నిలుపనైతి

పరమ భాగవతుల - ప్రల్లదములు బల్కి -
గురువుల నిందించి - కుటలుడనై
అరయక తలిదండ్రు - లాజ్ఞ మీరితి గాని -
స్థిర చిత్తమున హరిని - స్మరణ సేయనైతి

అపకారములకు నే - నగ్రగణ్యుడనై -
యుపకృతి మాటంటె - నుగ్రుడనగుచు
అపకీర్తులకునే - నర్హుడైతిగానీ -
కపట వామన నీదు - కధ చెవుల విననైతి

యతుల దూషణ జేసి - మెదటి మేలోర్వక -
కృతులు మానవుల - కర్పితము జేసి
గత వానరములీ - గతి దాటించితి గానీ -
పతిత పావన స - ద్గతీ జూపు మననైతి". **(185)**

*త్యాగయ్య:* అపాత్రుడైన తనను కాపాడడం, రాముడికైనా సాధ్యమైనా అనే సంశయం ; త్యాగరాజుకు వచ్చింది. ఈ నేపధ్యంలో తన వ్యర్థ కార్యకలాపాలను రాముని దృష్టికి తెచ్చాడు.

"ఎటుల బ్రోతువో తెలియ ? ఏకాంత రామయ్య!
కట కట ! నాచరితము - కర్ణ కఠోరమయ్య
పట్టి గోడ్డు రీతి భక్షించి తిరిగితి ;

పుట్టు లోభులను పొట్టకై పొగడితి ;
దుష్టులతో గూడి దుష్కృత్యము సల్పి ;
రట్టు జేసిన త్యాగరాజుని దయతో " **(2-9)**

తనను, తనద్వారా ఇతరులను, ఇబ్బంది పెట్టే మానవుని అవగుణాలను అన్నమయ్య - తదితర వాగ్గేయకారులు అందంగా ఆవిష్కరించారు. ఇవి ఉంటే నిష్కృతి ఎక్కడిదని ఆవేదన పడ్డారు. వీటిని

పొగొట్టుకోవాలని ఆరాట పడ్డారు. విష్ణుదేవుని కృపకు పాత్రులైన వీరే ఇలా ఆరాట పడ్తుంటే ; సామాన్యులైన మన సంగతి ఏమిటి ?

ప్రతివారు ఆత్మవిమర్శ చేసుకొని, తమలో ఉండే లోపాలను దిద్దుకొని, ఉన్నత స్థితికి చేరుకోవద్దా ! పురోగమించి పులకిత గాత్రులు కవద్దా !

## అన్నమయ్య సంవాద గేయాలు

డా. పి. శ్రీనివాసులు
తెలుగు అధ్యయన శాఖ
శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం
తిరుపతి

మనం నిత్య జీవితంలో వాదం, సంవాదం అనే మాటలు వాడుతుంటాం. వాదమంటే తగవు, వాగ్వివాదం, రసవాదం అనే అర్థాలున్నాయి. వాదనం అంటే వీణాది వాద్యాల ధ్వనులని అభిప్రాయం. ఇక సంవాదమంటే సమాచారం అని అర్థం. అయితే ఒకరు ఒక అంశాన్ని ప్రస్తావిస్తే దానికి బదులుగా మరొకరు సాగించేటువంటి సంభాషణనే సంవాదమని అంటారు. వేదంలో యమ యమీ సంవాదం మొదలగునవి ఉన్నాయి. పురాణాల్లో, ఇతిహాసాల్లో లెక్కలేని సంవాదాలున్నాయి. నన్నెచోడుని కుమార సంభవంలో రతీ మన్మథ సంవాదం వుంది. భారతంలో వీర ప్రతివీరుల సంవాదాలు ఎన్నో ఉన్నాయి. పదకవితలో సంవాద గేయాలు కన్పిస్తాయి. ప్రత్యేకించి తాళ్ళపాక అన్నమయ్య సంకీర్తనల్లో సంవాద గేయాలు చాలా విశిష్టమైనవి. వాటిని స్థూలంగా చర్చించడం ఈ వ్యాస ప్రధానోద్దేశ్యం.

సంవాదాలు అనేక రకాలు. పురుషా పురుష సంవాదం, స్త్రీ పురుష సంవాదం అని ప్రధానంగా రెండు రకాలు. కేవలం దేవతల దైతే దేవతా సంవాదం. ఒకరు దేవతై మరొకరు భక్తుడైతే అది మానవ దేవతా సంవాదం. కుటుంబంలోని వ్యక్తులు పరస్పరం సంవాదిస్తే అది కుటుంబ సంబంధి సంవాదం. కులం బట్టి, జాతి బట్టి, ప్రవృత్తిని బట్టి సంవాదాల స్వరూపం మారవచ్చు. మరికొందరు బాంధవ్య సంవాద గేయాలు, బాంధవ్యేతర సంవాద గేయాలని కూడా వర్గీకరిస్తారు.

తాళ్ళపాక వారి పదాలలో వ్యక్తి పదాలు, గోష్ఠి గాన పదాలు, సంవాద పదాలు ఉన్నాయి. వీరి సంకీర్తన వాఙ్మయమంతా జీవాత్మ పరమాత్మల నడుమ సాగే సంవాద రూపం. అందువల్ల వీరి రచనల్లో సంవాద పదాలు ఎక్కువగా వున్నాయి.

*అత్తా కోడళ్ళ సంవాదం* :

భారత దేశంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థకు ప్రాధాన్యం వుంది. ఉమ్మడి కుటుంబంలో బాధలున్నాయి. సామూహిక పరిశ్రమకు ఫలితానికి అవకాశం వుంది. అయితే కొన్ని వేళల్లో ఈ వ్యవస్థలో పొరపొచ్చాలు రావడం సహజం. పురుషుల మధ్య కంటే కూడా స్త్రీ జనంలో విభేదాలు రావడం దురదృష్టం. పైగా కుటుంబ అశాంతి కి

దారి తీస్తుంది. లోకంలో సాధారణంగా అత్తా కోడళ్ళకు పొత్తు పొసగదు. చీటికీ మాటికీ కొట్లాడు కోవడం సహజం. ఈ కొట్లాట శృతి మించినపుడు తారతమ్యాలు వదిలి పెట్టి ఒకరినొకరు తిట్టుకోవడం కూడా సహజం.

శ్రీ మహాలక్ష్మి శ్రీమన్నారాయణుని ఇల్లాలు. బ్రహ్మకు తల్లి. సరస్వతికి అత్త. ఈ మౌలిక మయిన సత్యాన్ని దేవతలకు అన్వయించి చెప్పడం అన్నమయ్య ప్రత్యేకత.

రావే కోడల రట్టడి కోడల
పోవే పోవే అత్తయ్యా పొందులు నీతో జాలును ||

రంకెలు వేయుచు రాజు నెదుట నీవు
కొంకు గొసరు లేని కోడల
పంకజముఖి నీవు పలుదొడ్డ వారిండ్ల
అంకెల దిరిగేవు అత్తయ్యా ||

ఈ డాడ నలుగురు నే గురు మొగలతో
కూడి సిగ్గులేని కోడల
వాడకు బదుగురి వలపించుకొని నీవు
ఆ డాడ దిరిగేవు అత్తయ్యా ||

బొడ్డున పుట్టిన పూవనికె నిన్ను
గొడ్డేరు తెస్తిని కోడలా
గుట్టముపయినున్న కోనేటి రాయని
అడ్డగించుకొంటి వత్తయ్యా || **(3-379)**

*సఖీ జన సంవాదం :*

చెలిమి అంటే స్నేహం. చెలిమి కోసం జీవించే వారు చెలికత్తెలు. లోకంలో తీయనైనది స్నేహం మాత్రమే. ఈ స్నేహం కొన్ని వేళలల్లో సానుభూతిని కురిపిస్తుంది. దుఃఖంలో భాగం పంచుకుంటుంది. కలిమి లేముల్లో అండగా నిలుస్తుంది. కొన్ని వేళల్లో రహస్యం దాచడం వల్ల అసహనాన్ని కురిపిస్తుంది. మరి కొన్ని వేళల్లో పరిహాసానికి పునాదులు వేస్తుంది.

ఏమొకొ చిగురుటధరమున యెడనెడ గస్తురి నిండెను
భామిని విభునకు వ్రాసిన పత్రిక కాదుగదా ||

కలికి చకోరాక్షికి గడకన్నులు కెంపై తోచిన
చెలువం బిప్పుడిదేమో చింతింపరె చెలులు
నలువున ప్రాణేశ్వరుపై నాటి నయా కొన చూపులు
నిలువున బెరుక గ నంటిన నెత్తురు కాదు గదా

ముద్దియ చెక్కుల కెలకుఉల ముత్యపు జల్లుల చేర్పుల
వొద్దికలాగులివేమో వూహింపరె చెలులు
గద్దరి తిరువేంకటపతి కామిని వదనాంబుజమున
అద్దిన సురతపు జెమటల అందము కాదు గదా॥ **(12-82)**

నాయిక కేళికా మందిరము నుండి తలుపులు తీసుకొని బయటికి వచ్చింది. నాయిక కళ్ళలోని ఎర్రదనాన్ని చెలికత్తెలు పసికట్టారు. రాత్రంతా మేల్కొన్నట్టు ఊహించుకొన్నారు. నాయిక పెదవులపై కస్తూరిని చూశారు. నాయకుని కస్తూరీ తిలగం నాయిక అధరాల మీద వుండడం గ్రహించారు. తన విభునికి నాయిక రాసిన పత్రికగా ఊహించుకొని అడిగారు. ఇలాంటివే మరికొన్ని దృశ్యాలు కీర్తనల్లో వున్నాయి.

నాయిక ఇక్కడ మౌన ముద్ర వహించింది. చెప్పడం పరువు తీసినట్టు. చెప్పక పోవడం గాంభీర్యానికి గుర్తు. కాదనడం, ఔననడం వీలుకాని పరిస్థితి. ఈ కీర్తన సాళువ నరసింహరాయలుని మెప్పించింది. మురిపించింది. ముగ్ధని చేసింది. తనపై కూడా అలాంటి పాట పాడించుకోవాలని ఆశను రేపింది. యుక్తాయుక్తాలు మరచి సభలో అన్నమయ్యను ఆదేశించే దాక అధికార గర్వం ప్రదర్శించింది.

*గొల్ల - గొల్లెత సంవాదం :*

ఆర్యుల ప్రధాన వృత్తి పశుపోషణం. భారతదేశంలో పశు సంపద ఎక్కువ. పశువుల ఆలనా పాలనా చూసేవారు గొల్లలు. పైగా శ్రీ వేంకటేశ్వర స్వామి కథల్లో గొల్లలకు ప్రాధాన్యం కూడా వుంది. శ్రీ కృష్ణుని అర్చావతార రూపమే శ్రీనివాసుడు. అందువల్ల ఈ గొల్ల పదాలు వ్రాయడం సమంజసం కూడా. ఒక గొల్ల గొల్లెతతో తన వలపును ప్రదర్శించుకొనే పాట యిది.

వద్దే గొల్లెత వదలకువే - నీ
ముద్దు ముద్దు మాటలకు మొక్కేమయా॥

ఏలే యాలే యాలే గొల్లెత
నాలాగెఱగవా నన్ను నే చేవు
చాలు చాలు ని క జాలు నీరచనలు
పోలవు బొంకులు పోవయ్యా॥

కానీ కానీ కానీలే గొల్లెత
పోనీలే నీవెందు పోయినను
మాని మాని పలుమారు జెనుకు చుమా
తోనిటు సొలయక తోలవయ్యా॥

రావా రావా రావా గొల్లెత
శ్రీ వేంకటగిరి చెలువు డను
నీవె నీవె నను నించితి కౌగిట
కైవసమైతిని గదవయ్యా॥ **(12-61)**

## బావ మరదళ్ళ సంవాదం

అన్నమయ్య సంకీర్తనల్లో బావా మరదళ్ళ సంవాదగేయాలు కూడా వున్నాయి. జానపదులు మనస్తత్వాన్ని ఆధారంగా చేసుకొని భగవంతుని అన్వయిస్తూ వ్రాసిన సంవాద గేయమిది. ఈ సంవాదంలో మరదలి సౌందర్యం నాయకుని ఆకట్టుకోవడం, మరదలి నయగారి మాటలకు నాయకుడు బదులివ్వడం ప్రధానంగా కన్పింస్తుంది.

ఏలే యేలే మర దలా చాలు జాలు చాలును
చాలు నీతోడి సరసంబు బావా

గాటపు గుబ్బలు గదలగ గులికేవు
మాటల దేటల మర దలా
చీటికి మాటికి జెనకే వేపట్టి
బూటకాలు మానిపోవే బావ

చొక్కపు గిలిగింత చూపులనన్ను
మక్కువ సేసిన మరద లా
గక్కున నను వేంకటపతి కూడితి
దక్కించుకొంటివి తగులైతి బావ

### చెంచు - చెంచిత సంవాదం :

ప్రాచీన భారతదేశంలో నగరాల కంటే అరణ్య సీమలే ఎక్కువ. అడవుల్లో నివసించే వారే ఆదిమ జాతులు. వారిలో నిష్కల్మషత్వం వుంటుంది. కల్లా కపటాలు వుండవు. వారి అన్యోన్య అనురాగం ఆదర్శం కూడా. అన్నమయ్య వ్రాసిన చెంచు చెంచితల పాట యిలాంటిదే.

ఊర కుండేవో లేదో నోసి చెంచితా ! వోరి
కోరి నిన్ను నెంచుకొంటి గొల్లడవు గదరా ||

జమళి వీకిలి దండసరి నీకేలే
నెమలి చంగుల పాగా నీ కేలరా
అమరెనె సంకుగడె మందకు దోడు
భ్రమసి నీవేల గుల్ల పట్టుకున్నాడవు రా ||

పలు మెకాల వెంటను పోరే వేలే ! నీరు
యెలమి బులుగు నేల యెక్కితివిరా
పలచని పారెటాకు పయ్యదే టికి
ఆలమత్తేకు పానుపు అది నీకు నేలరా ||

కాకి పైడి బొట్టు నీకు గడు ప్రియమా
ఆకు దొలసి దండ నీ కదిబా తా
కైకొంటి శ్రీ వేంకటాద్రి ఘనుడ నిన్ను
నేకమైతి గదరా నీయిందిరా దేవిని || **(25-418)**

ఈ పాటల్లోని చెంచు సాక్ష్యాత్తు విష్ణువే. అందువల్ల విష్ణువుకు సంబంధించిన అనేకాంశాలు పరోక్షంగా ప్రస్తావితాలు. నెమలి చుంగు శ్రీ కృష్ణుని. సంకు శంఖాన్ని. పునుగు గరుత్మంతుని. తులసి భక్తి ప్రియత్వాన్ని స్పష్టం చేస్తాయి. పైగా మృగాల వెంబడి తిరగడం రామావతారాన్ని. గుల్ల పట్టుకోవడం కృష్ణావతారాన్ని సూచిస్తుంది.

శిష్ట సాహిత్యానికి, జానపద సాహిత్యానికి వారధి లాంటిది పదకవిత. అందువలన ఈ పదకవితలో జానపదగేయ వరసలుండడం సహజం. అలాంటి పాటలలో సంవాద గేయాలు ఒక భాగం. అన్నమయ్య పండితుల్ని మెప్పించే ప్రౌఢ కీర్తనలు వ్రాశాడు. పామరులు తల ఊచే పాటలు వ్రాశాడు. అలాంటి పండితుల్ని పామరుల్ని రంజింప చేసే పాటలు సంవాద గేయాలు.

## తాళ్ళపాక అన్నమయ్య -"తిరునామ" కవులు

*ఆచార్య కె. సర్వోత్తమరావు*

ఆంధ్రదేశంలో సంకీర్తనల ద్వారా వైష్ణవ మత వ్యాప్తి చేసిన వారిలో కృష్ణమాచార్యులు, తాళ్ళపాక కవులు, రామదాసు మొదలయిన వారు ప్రముఖులు. తెలంగాణా సీమలో వైష్ణవ వ్యాప్తికి కృషి చేసిన వారు 'తిరునామ' రచయితలు. తాళ్ళపాక కవులకు, తిరునామ కవులకు ఎన్నో సామ్యాలున్నాయి. వాటిలో కొన్నిటిని విశదీకరించడం ఈ వ్యాస ప్రధానాంశం.

తాళ్ళ పాకకవులు రాయలసీమ వాస్తవ్యులు. తిరునామకవులు తెలంగాణ కవులు - తాళ్ళ పాక కవులలో అన్నమయ్య, పెద తిరుమలయ్య, చిన తిరుమలయ్య, చిన్నన్న మొదలయిన వారు ప్రసిద్ధులు. తిరునామ కవులలో లక్ష్మణ దేశికులు ప్రసిద్ధులు. తాళ్ళ పాక కవుల రచనలు శ్రీనివాసుని ఆలయంలో ఒకచోట భద్రపరచడం వల్ల మనకు దొరికాయి. తిరునామాలు ఒకచోట కాకుండా అసూరి మరింగంట మణవాళాచార్యులు. బొప్పన రఘురామదాసు, తిరువదందం పోరెత్తి అప్పలాచార్యుల దగ్గర భద్రపరచడం వల్ల దొరికాయి. అన్నమయ్య సంకీర్తనలు **15** వ శతాబ్దం నాటివయితే తిరునామాలు **1650** నాటికే ప్రసిద్ధమయినవి.

అన్నమయ్య రచనల్ని పదాలు, సంకీర్తనలు, కృతులనడం పరిపాటి అయితే తెలంగాణాలో ప్రచారంలో ఉన్న సంకీర్తనల్ని తిరునామాలు అనడం వాడుక. తిరు అంటే శ్రీ నామం అనడం మహా విష్ణువు అనంత నామాలను సూచిస్తుంది. కుచిమంచి తిమ్మకవి 'నీ సదువు తిర్నామంబుల్' అన్నాడు. రామానుజుల వారు తమ భాష్యానికి శ్రీ భాష్యమని పేరు పెట్టారు. శ్రీ సాంప్రదాయక మైన భగవత్పరమైన గీతాలే తిరునామాలు. దేవుని కైంకర్యం చివరగాని, బాగవత సేవా కైంకర్యం చివరగాని, ఆచార్య సంబంధ ఉత్సవాల చివరగాని "వాళి తిరునామం' చెప్పడం సంప్రదాయం. ఈ తిరునామమే తెలంగాణాలోని తిరునామాలకు మూలం కావచ్చు.

అన్నమయ్య వైష్ణవుడు. ఆదివన్ శఠగోపయతుల దగ్గర 12 సంవత్సరాలు వైష్ణవం వైష్ణవ సంప్రదాయాలు నేర్చుకున్నారు. అన్నమయ్య తన సంకీర్తనలలో భగవద్రామానుజుల్ని, నమ్మాళ్వార్, తిరుమంగై ఆళ్వార్, పెరియాళ్వార్, ఆండాళ్‌లను స్తుతించారు. అలాగే తిరునామాలలో కూడా భగవద్రామానుజులు, నమ్మాళ్వార్, ఆండాళ్, కూరత్తాళ్వార్, మణవాళ మహాముని, ఆచార్య ప్రశంసలు కనిపిస్తాయి. అన్నమయ్య ఉభయ వేదాంతాలను సంకీర్తనలలో పొందుపరచినట్లే తిరునామ సంకీర్తన పరులు ద్రావిడ వేద ప్రశస్తిని, సనాతన వైష్ణవ వేదాంత సారాన్ని రంగరించి కీర్తించారు. వాటిలో కొన్నిటిని పరిశీలిద్దాం.

### రామానుజనుతి

వైష్ణవ సిద్ధాంతాన్ని స్థాపన చేసిన ధీమతి రామానుజులవారు. కృతయుగంలో అవంతులు, త్రేతాయుగంలో లక్ష్మణస్వామి, ద్వాపరంలో బలరాముడు, కలియుగంలో శ్రీ రామానుజులిని వైష్ణవుల నమ్మకం, తాళ్ళపాక అన్నమయ్య భగవద్రామానుజులవారిని

"ఈతని కరుణనేకా యిల వైష్ణవులమైతి
మీతని వల్లనే కటు మీ తిరుమణి
యీతరేకా వుపదేశమిచ్చె నష్టాక్షర మంత్ర
మితదే రామానుజులు యిహాపరదైవము" అన్నాడు.

స్తుతించాడు. తిరునామాలలో రామానుజ సంస్తుతి అతివేలం
"రామానుజ నిను వినుతింప మేమెంత వారమయ్యా
స్వామీ నీ కృప నేలుము సరసిజ సదనయో గోదానామ"
"యతి రాజా యతిరాజా ఓ యతిరాజా
నత జన కల్ప భూజా యతి రాజా"
"రామ సోదరా రక్షకార్త స్సోదరా"
రామానుజం కలయ్ గోదానామ రామానుజం కలయ్.

భగవద్రామానుజులకు 'తిరుప్పావైజీయ్యర్' అని పేరు. తిరుప్పావై రచయిత్రి గోదాదేవి. ఆ కారణం వల్ల తిరునామంలో గోదానామ అనే మాట చాల వరకు ఆవృతమయింది.

### నమ్మాళ్వారు

ఆళ్వారులలో నమ్మాళ్వారుది పెద్ద పీట. నమ్+ఆళ్వార్ మా ఆళ్వార్ అని ప్రస్తుతింపబడే ఆళ్వారు. అన్నమయ్య.

"కారిమారసుతుని చక్కని మాటలకు సొక్కి
చూరగా వేదాల గుట్టు చూచిన వాడు"

అని సంస్తుతించాడు. తిరునామాలలో రామానుజుల కీర్తన తరువాత
నమ్మళ్వారు సంకీర్తనలే ఎక్కువ.

కారిమార కుమార : మీ కంటె ఘనులెవరయ్యా
తెలన్న రంగం పొన్నది నన్నేలు కోవే
తెన్న రంగం పొన్నది నీకన్న దైవము లేదు నా యెద
పాహి పాహి శఠరిపు గురుపర మాం
భవ్యతర కృపాభరణ జనితర్

## గోదాదేవి

గోదాదేవిని తమిళంలో 'కోదై' అంటారు. చూడికొడుత్త నాచ్చియార్ అని మరోపేరు. తాను ధరించిన మాలలను రంగ నాథుడు ధరించేలా చేసిన భక్తురాలు. గోదాదేవి చరిత్రనే రాయలు 'ఆముక్త మాల్యద' లో కీర్తించారు. తాళ్ళపాక అన్నమయ్య పెరియాళు వారి బిడ్డ పిసికి వేసిన విరుల దండల మెడ వేసిన వాడు అని కీర్తించాడు.

చూడరమ్మ సతులార శోభాన పాతరమ్మ

కూడున్నది పతి చూడకుడుత నాచారి
శ్రీ మహాలక్ష్మియట సింగారాల కమరుడు
కాముని తల్లయట చక్కదనాల కమరుదు
సోముని తోబుట్టువట సొంపు కళ కమరుడు
కోమలాంగి యీ బూతికుడుతనాచారి

విష్ణువుకు సంబంధించింది వైష్ణవం. విష్ణువే సర్వ రక్షకుడని. అనంత కళ్యాణ గుణోపేతుడని భావించి శరణాగతి తత్త్వంతో ఆరాధించేవారు వైష్ణవులు. వైష్ణవులకు తాపం, పుండ్రం, నామం, మంత్రం, యాగం అనేవి పంచ సంస్కారాలు. అన్నమయ్య ఘన విష్ణువు దయతో వైష్ణవుడయ్యాడు. అన్నమయ్య తన సంకీర్తనలలో పంచ సంస్కారాలను ఈ విధంగా కీర్తించాడు.

మును నేమిగా తప్త ముద్రాం ధారయత్తని
వెనువెంట శ్రుతి యదె వెల్లి విరిసె
మొనసి శ్రీ వెంకటేశు ముద్ర ధారణకు
అనువుగ ప్రమాణముందే తెలయదో.

ఇదే అభిప్రాయం తిరునామాలలో కూడా కనిపిస్తుంది.

"ఇరుభుజముల ముద్రలతగా కలగంటి
తిరుమణి తీరు చూర్ణం దిద్ద కలగంటి
తిరుమంత్ర వైభవ మెరిగించగంటి
చరమ శ్లోకార్ధము సాయించగంటి"

కోరికలు విడనాడడం, వైరాగ్య భావం, సమత్వం, సర్వం విష్ణమయంగా భావించడం, నిత్య మైమిత్తిక కర్మలు దప్ప కామ్య కర్మలను ఆచరించ కుండడం అనేది వైష్ణవ ధర్మాలు. ఈ అంశాలను అన్నమయ్య

సహజ వైష్ణవాచార వర్తనుల
సహవాసమె మా సంధ్య
వంతునెక్క తిరుమంత్ర పఠనమ్
సంతతమును మా సంధ్య అని కీర్తించాడు

ఉపాయాంతరములొల్లక భక్తి చేపట్టి
ఎపుడూ తీర్థ ప్రసాదేచ్చతోడ
నిపుణత శ్రీ వేంకటేశ్వరుడె గతియని
పరిశుద్ధ నుందులు పరమ వైష్ణవము అని శ్లాఘించాడు.
తిరునామాలలో కూడా వైష్ణవ ధర్మాలు చెప్పబడ్డాయి.

దిన దిన మష్టాక్షరి మంత్రంబె దివ్యజపము మాకు
తిరుమంత్రద్వయ చరమార్థములే తెరదీయుట మాకు
అరుదుగ నాళ్వారాదుల చరితము లాగమములు మాకు

ఆరూఢిగ రామానుజమతమె ఆధారము మాకు

శ్రీ వైష్ణవులు ఈలాంటి వారని

'తల్లి మాకు శ్రీ ఇందిర కన్న తండ్రిగావలెను శ్రియఃపతి ఎల్ల భాగవతులు ఇంపైన బంధులు తిరునామాలలో కల్ల గాదు మా ఇల్లు పరమపదము' అనిప్రస్తావితం.

వైష్ణవంలో ఇతర భక్తి భేదాల కంటే దాస్య భక్తి ? మధుర భక్తికి ప్రాధాన్య మెక్కువ. ఈ దాస్యభక్తికి దారి చూపిన వాడు కులశేఖలాళ్వారు. ఈ పంథాలో నడిచిన అన్నమయ్య కందువ శ్రీ వేంకటేశ కడు నీ బంటు బంటుకు సందతి బంటు నవుటే చాలదా నాకు అన్నాడు పైగా నైవల్యమున కంటె కైంకర్యమెక్కడా ' అని భాగవత భక్తిని ఆకాశానికి ఎత్తేశాడు. ఈలాగే

తిరునామాలలో భగవదాజ్ఞ పాలించడం, తమ్మదాసులనుగా ప్రకటించుకోవడం చాలచోట్ల కనిపిస్తుంది.

"విరివిగ దాస్యమె పరమ భాగ్యమని"
"ఆచార్య భాగవతాచ్యుత దాస్యం బమరి యుండవలెను"
"కైంకర్యమే ముక్తి కారణమని మది శంకలేక చేయవే"

"దాసత్వమే మాకులము
దాసదాసకైంకర్యమె ధనము
ఈ స చరాచరమెల్ల తృణప్రాయము
వాసిగ శ్రీ వైష్ణవదాసులకు దాసులము"

సృష్టిలో భగవంతుడొకడు పురుషుడు. ఇతర జీవులందరు స్త్రీలు. భక్తుడు తన్ను స్త్రీగా భావించుకొని పరమ పురుషునిపై తలపు పెంచుకొని సంయోగం కోసం తపించడం మధుర భక్తి స్వరూపం. ఈ మధుర భక్తిలో 'విరహం' ఒక ప్రత్యేక అంశం. నమ్మాళ్వారు రచనలందు మధురభక్తి ఎల్లలు దాటింది. అన్నమయ్య శృంగార సంకీర్తనలన్నీ మధురభక్తికి ఉదాహరణాలే. తిరునామాలలో కూడా ఈలాంటివి కనిపిస్తాయి. అయితే ఈ విరహం స్వామి పట్ల ఉన్నట్లుగా ఆచార్యుల పట్ల కూడా ఉన్నట్టు కనిపించడం మరో ప్రత్యేకత.

"పాలుమాలి విరాళిచేతను తాళ జాలక స్రుక్కితినిన్"
"ఏమి సేయుదునమ్మా ఇహా ఎన్నడు సేవింతు గురుని"
"యతిపతి సతి నేను ఇప్పుడెన్న గూడునా శ్రీహరి"
"రాజముఖీ కందాళ శల్వగురురాయని కూర్పగదే
నన్నేలు వాధూలకుల గురుండేల రాకమానె"
"మకరకేతను బారికి తాళగలనా
అతివరో మా అప్పలార్యుల దెమ్మా"

పెరియాళ్వారు రచనలలో 'వాత్సల్యభక్తి' కనిపించినట్లు అన్నమయ్య రచనలలోనూ, తిరునామాలలోను వాత్సల్య సంకీర్తనలెన్నో వున్నాయి. శ్రీ పెరుంబూదూరులో రామానుజులు జన్మించిన నాడే జన్మించలేక పోయానని, వారి ఆలాపములు విని వారికి పాలు వెన్నెలర్పించి వారిని ఊయలలో ఊపి ఎత్తుకొని జోకొట్టి తరించే వాణ్ణి అని భావించడం ఈ లాంటిదే.

తాళ్ళపాక అన్నమయ్య జానపదగేయ ఫణితుల్ని ఆధారంగా చేసుకొని సంకీర్తనలు వ్రాశాడు. పామరుల బాణిలో వ్రాయడం వల్ల అవి బాగా వ్యాప్తిలోనికి వచ్చాయి. అలాగే తిరునామాలలో కూడా ఊయల పాటలు, ఏల పాటలు, చిలుక పాటలు, మనసా అని చివర ఉన్న పాటలు కనిపిస్తాయి.

చింత : చింత చిగురు గొనగదెర ఆళ్వారు
చింత చిగురు గొనగదరే

పెరుగు : పెరుగోయమ్మ పెరుగు
పెరిగిన దుర్గుణమరుగు

| | | |
|---|---|---|
| ఏల | : | వెలుగులేని త్రోవయాలా<br>మరుగులేని ఇల్లు యాలా<br>గురువు లేని వాని జన్మము యతి రామానుజ<br>మోక్షమెట్లు దొరకబోవును |
| చందమామ | : | టక్కరి మదనుడు తలయెత్త వెరచునె చందమామ చిలుక<br>పక్కెర జేజని పారదోలువాడె చందమామ |
| చిలుక | : | సత్యమే జయమనుచు సకల వేదములందు<br>చాటి చెప్పగ వినవె చిలుకా<br>అతియాసలేమైన ఆశించపనిలేదు<br>అది లెస్స తెలియము చిలకా |

తాళ్ళపాక అన్నమయ్య సంకీర్తనలలో వైరాగ్యపదాలున్నట్లే తిరునామాలలో కూడా వున్నాయి. కులనిరనాదులున్నాయి. 'కులము కారణమేమి గుణమే ప్రధానము కులములో నేమున్నది' అనే కీర్తనలో వ్యాస, పరాశర, నారద, జటాయువు, విదుర భక్తుల ప్రశంసలున్నాయి.

కులగోత్రములను గోతులలో బడి కూలనేలనే
చదువులు చదువగనేమి విప్రజాతిని పుట్టగనేమి
మదమత్సరములన్ని వదిలి దాసుల దాసిగా వలెను

తాళ్లపాక కవుల ప్రభావము తిరునామ వాగ్గేయకారులపై చాలినంత ఉందని స్పష్టపరచడానికే ఇన్ని ఉదాహరణలు.

# అన్నమయ్య - చిన్నన్నల - దశావతర వర్ణన

డా॥ జి.డి. నాయుడు
తెలుగు అధ్యయన శాఖ
యస్.వి. యూనివర్శిటి
తిరుపతి

## I. డార్విన్ సిద్ధాంతం :-

దశావతార తత్త్వానికీ, డార్విన్ జీవపరిణామ సిద్ధాంతానికి ఏదో కొంత సంబంధం ఉన్నట్లు నిశిత పరిశీలన వలన తోస్తుంది. అందుకే ఆధునిక శాస్త్రజ్ఞులు మత్స్యావతారం నుంచి రామావతారం వరకు కలిగిన జీవ పరిణామ క్రమాన్ని సహేతుకంగా పరామర్శించారు.

## I. 1. ప్రథమ సృష్టి :-

ప్రథమ సృష్టి జలం. ఈ వైదిక భావాన్ని మనువు ఇలా వివరించాడు.

''అప్పవససర్గాదౌతాసు బీజ మహస్సృజత్''

(మను - 1అ - 8శ్లో)

పరమేశ్వరుడు ప్రపంచాన్ని సృజించాలనే సంకల్పంతో, తొలుత జలాన్ని సృజించి, అందులో తన తేజాన్ని నిక్షిప్తం చేశాడనీ, అది సువర్ణాకారంలో వుందనీ, అందులో నుంచి బ్రహ్మ అవిర్భవించి, ఆత్మధ్యానం వల్ల దాన్ని రెండు ముక్కలుగా చేసి, వాటితో భూమిని, ఆకాశాన్ని నిర్మించి, తరువాత సమస్త సృష్టినీ చేశాడనీ వైదిక ప్రసిద్ధి.

ఈ విషయమే, కావ్య సాహిత్యంలోనూ ప్రసక్తమైంది.

''యదమోఘమపా మన్తరుప్తం బీజమజత్వయం!
అతశ్చరాచరం విశ్వం ప్రభవస్త స్యగీయసే!''

(కుమార సంభవం - బస - 5 శ్లో)

వ్యాఖ్యాత మల్లినాదుడు పై శ్లోకంలోని 'బీజ' శబ్దానికి 'వీర్యం' అన్న అర్థాన్ని చెప్తుతూ, 'శుక్రం తేజరేతసీచ బీజవీర్యేంద్రియాణిచ' అన్న అమరాన్ని ప్రమాణీకరించాడు.

పై అభిప్రాయాన్నే మాఘమహాకవి కూడా వివరించాడు.

''పూర్వమేషకిల సృష్టవానప,
స్తాసు వార్య మని వార్య మాదధే,
తచ్చ కారణ మభూద్ధిరణ్మయం,
బ్రహ్మణో సృజదసా విదం జగత్''

(శిశు - 14స - 67 శ్లో)

పై విషయాన్నే మనువు స్పష్టం చేశాడు.

''తదణ్డ మభిద్దైమం;
సహస్రాంశు సమప్రభమ్;
తస్మిన్ జిజ్ఞే స్వయం బ్రహ్మ;
సర్వలోక పితామహః!............

తస్మిన్నండే సభగవాను షిత్వా పరివత్సరమ్;

స్వయమే వాత్మనో ధ్యానాత్తదండ మకరోద్విధా'' ఇత్యాది.

పై పరిశీలన వల్ల ప్రథమ సృష్టి జలం అని తేలింది. జలం ఆధారంగా ఎన్నో జీవరాశులు ప్రవర్తిల్లుతున్నాయి.

## I. 2. పరిణామ క్రమం :-

జలచరాల్లో ప్రధానమైంది మీనం. క్రమంగా కొంత భూభాగం ఏర్పడటంతో అటు జలచరంగా, ఇటు భూచరంగా (ఉభయచరంగా) మనగలిగిన కూర్మం అవతరించింది. ఆపైన ఎక్కువగా భూమి మీద చరిస్తూ నీటిపై ఆసక్తిని పూర్తిగా వదలలేని వరాహం రూపు దాల్చింది.

అనంతరం భూభాగం మీద అరణ్యాలకు ప్రాధాన్యం కలిగింది. బహుమృగాకర్ణమైన అడవికి సింహం రాజైంది. దీన్ని జీవ పరిణామ క్రమంలో నరసింహావతారంగా భావించవచ్చు. మానవుడు మరుగుజ్జు రూపాన్ని పొందాడు. ఇదీ అసంపూర్ణ మానవాకృతే! పరిపూర్ణ మానవత్వం రామావతారంలోనే పరిణతి చెందింది. పరిపూర్ణాకృతి కలిగిన మానవుడు దివ్యత్వాన్ని పొందే దానికి ఈ కాలంలో ప్రయత్నించాడు. దీన్నే శ్రీకృష్ణావతారంగా పరిగణించవచ్చు. ఇలా జలచరం నుంచి దివ్య పురుషుడి దాకా సాగిన జీవ పరిణామ క్రమమే దశావతారాల్లోని పరమర్థంగా భావించవచ్చు.

## I. 3 మానవుడు - బుద్ధి జీవి :-

ధార్మిక జీవనాన్ని లక్ష్మించే వ్యక్తికి, అప్పుడప్పుడు ప్రకృతి పరంగా వైపరీత్యాలు కలుగుతూ వుంటాయి. కాన వాటిని ఎదిరించి ధర్మగ్లాని కలగకుండా శాంతి సౌఖ్యాలను చూరగొనాలని పొందగలిగే పరిశుద్ధ సత్ స్థితి కోసం ఆతడు తపిస్తాడు. తుట్టతుదకు అంతా శూన్యమనీ, అదే జీవితగమ్యమనీ, సమస్త వాంచలు విడనాడినప్పుడే పరమ గమ్యం సులువుగా లభ్యమవుతుందనీ తెలుసుకోగలుగుతాడు. మానవుడి బుద్ధి పరిపక్వతకు అదే చరమ సాక్ష్యం. అందుకే గీతలో అర్జునుడితో కృష్ణుడు 'బుద్ధేశరణ మన్విచ్ఛా' అని ఆదేశిస్తాడు. ఎవడు బుద్ధి మంతుడో వాడు అన్ని విధాలా యోగ్యతను సంతరించుకోగలుగుతాడు. అయోగ్యుడికి బుద్ధి వికసించదు అన్ని విధాల యోగ్యుడైన బుద్ధిమంతుడిలోని యోగ్యతయే పరిశుద్ధ భావనాబలంగా పరిణమిస్తుంది. అటువంటి భావనాబలం వల్లనే శాంతి సౌఖ్యాల్ని ఆతడు చూరగొన గలుగుతాడు. మానవుడు బుద్ధిజీవి అనడంలో మన పరమార్థమిదే. దీన్నే బుద్ధావతారానికి సమన్వయించవచ్చు. 'అహింసా పరమోధర్మః అనే సిద్ధాంతానికి బుద్ధుడు మారుపేరు. దార్మనికుల్లో బుద్ధుడు చేర్చబడనప్పటికి, ఆతడి సిద్ధాంతం అతణ్ణి ఒక అవతార పురుషుడిగా చేయగలిగింది. ఆధ్యాత్మికంగా మహోన్నత శిఖరాల్ని అందుకున్న ఆదిశంకరాచార్యుల్ని పలువురి ప్రచ్ఛన్న భౌద్ధుడిగానే పేర్కొంటారు. శంకరుడి మాయావాదం అంటే అద్వైత వాదం బుద్ధుడి శూన్యవాదానికి చాలా సన్నిహితమని అభిజ్ఞుల అభిప్రాయం. పశుప్రాయం నుంచి ఎంతో ఎదిగి మహోన్నత దివ్యపథాన్ని చేరగలిగే మానవ జీవితంలోని విభిన్న దశలు, ఈ దశవతార పరిణామక్రమంలో మనకు స్ఫురిస్తాయి.

## I. 4. ధీరుడి లక్ష్యం :-

ధర్మబద్ధమైన జీవితానికి వ్యతిక్రమం సంభవించినప్పుడు దాన్ని ప్రతిఘటించేందుకు ప్రయత్నించడం, ఉత్తమ మానవ కర్తవ్యం. మ్లేచ్ఛ సంపర్కంతో జాతి వినష్టమైన పోతున్న సమయంలో ధర్మక్షతి ఏర్పడకుండా ఎదిరించి నిలువ గలుగడం ధీరుడి లక్ష్యం. ఈ తత్వాన్నే దశావతారాల్లోని తుది అవతారం (కల్కి) మనల్ని హెచ్చరిస్తుంది.

## II. పదకవిత-దశావతార వర్ణన

సమస్త భాషాసాహిత్యాల్లో పదాలు, వచనాలు, సంకీర్తనలూ ప్రగాఢమైన ముఖ్యభక్తికి ప్రతికలుగా నిలిచాయి. అలాగే ప్రాచీనాంధ్ర సాహిత్యంలోనూ, ఎన్నో విధాలుగా పై ప్రక్రియలు జాలువారాయి నాటి వాగ్గేయకారుల, సంకీర్తనా చార్యుల పదకవుల, గాయకశిఖామణుల గళాల్లో ఆంధ్రగాన సరస్వతి పరవశంతో ఆలాపనల్ని సాగించింది.

పాడగలిగి, వ్రాయగలిగిన వారు వాగ్గేయకారులు. స్వయంగా పదల కూర్చి గాత్ర మాధుర్యంతో పాడుతూ, తిరుగుతూ, పరవశించేవారు వాగ్గేయకారులు.

## II 1. అన్నమయ్య :

ఆంధ్ర కవితా పితామహుడైన అల్లసాని పెద్దన వినూత్న ప్రబంధ నిర్మాణ చాతుర్యంతో కవి పండిత వర్గాల్ని రంజింపచేస్తే, పదకవితా పితామహుడైన తాళ్ళపాక అన్నమాచార్యులు ఆ బాలగోపాలాన్నీ తన సంకీర్తనామృత ధారాసారంలో ముంచెత్తాడు. సింహగిరి వచనాల వంటి సాహితీ ప్రక్రియల వల్ల జరిగిన భక్తి ప్రచారం కంటే అన్నమయ్య సంకీర్తనలవల్ల విస్తృతమైన వైష్ణవ భక్తి ప్రచారం, ముఖ్యంగా రాయలసీమ ప్రాంతాన్ని తన్మయభావంతో పునీతం చేసింది.

అన్నమయ్య అనన్య భక్తుడు భక్తిలో ఎన్ని భేదాలున్నాయో అన్నిటినీ తన మధురాతి మధుర కీర్తనల ద్వారా ప్రతిపాదించిన మహనీయుడు. అన్నమయ్య ఎంత కవియో అంత పండితుడు. భక్తి భావనా మహితమైన కవితాధార ఆయన కీర్తనల్లోని ప్రత్యేకత. ఆయన ఎంతటివాడైనా జానపదలకు అందుబాటులో వుండేటట్లుగానే తన కీర్తనల్ని వ్రాసి, పాడినాడు. కాగా, అన్నమయ్య పండిత పామరులకు అందరికీ ఆత్మీయుడు.

తరువాత అన్నమయ్య పదాల తత్వాన్ని, అందులో ఆయన వర్ణించిన దశావతార లీలల్ని చూడాలి.

'సర్వం విష్ణుమయం జగత్' అన్న తత్వాన్ని అన్నమయ్య అనుభవ పూర్వకంగా పొంది, ఎన్నో ప్రసిద్ధ క్షేత్రాల్ని దర్శించి, అక్కడక్కడా నెలకొని వున్న విభిన్న అర్చనామూర్తుల్ని తనివితీరా దర్శించి, వాటిలో వేంకటేశ్వరుణ్ణి కూడా చూచి నోరారా కీర్తించాడు. మనసారా తన మనవని విన్నవించుకొన్నాడు. ఉద్ధగిరి మొ ప్రసిద్ధ క్షేత్రాల్ని దర్శించిన మూర్తుల్లో నృసింహస్వామి ముఖ్యుడు. అయినా తన భక్తి పారవశ్యంతో వైష్ణవ సంప్రదాయంలో ప్రసిద్ధంగా వుండే దశావతారాల్ని ఆయన అనేక సందర్భాల్లో అభివర్ణించాడు. అన్నమయ్య సంకీర్తనల్లో రకరకాల గాన ప్రక్రియలు చోటుచేసుకొన్నాయి. అందులో జానపద ధోరణులు కూడా వుండడం మరో విశేషం.

పల్లీయులు పరమానందంగా గానం చేసుకొనేదానికి వీలుగా అన్నమయ్య గానం చేసుకొనేదానికి వీలుగా అన్నమయ్య తన సంకీర్తనల్ని జీవద్భాషలో వెలువరించాడు. ఆయన సంకీర్తనల్లో ఎన్నో సందర్భాల్లో దశావతారాల్ని అభివర్ణించాడు.

భగవంతుడిలో చోరత్వాన్ని కూడా ఆరోపించి భక్తులు వర్ణించడం పరిపాటి. అలాగే అన్నమయ్య కూడా వర్ణించాడు. ఈ క్రింది కీర్తనల్లో అన్నమయ్య వర్ణించిన దశావతారాల తీరు చూడవలసిందే!

''వీడివోయిదె వింత దొంగ
వేడిపాలు వెన్న వెరచిన దొంగ
వెలయ నీడ జొప్ప వేనేటి.దొంగ
తలంగాన నీక దాంగు దొంగ
తలకక నేలందవ్వేటి దొంగ
తెలిసి సందెకాడ దిరిగేటి దొంగ
తలకక నేల దవ్వేటి దొంగ

అడుగు కిందలోక మతి చేటి దొంగ
అడిగిన తల్లికి నైన నలుగు దొంగ
అడవిలో నెల్లవై యున్న దొంగ
తొడరి నీలి కాసెత్ నుండు దొంగ

మోసమింతుల జేయు మునిముచ్చుదొంగ
రాసి కెక్కిన గుబ్బుందు దొంగ
వేసాల కిటువచ్చి వేంకట గిరిమీద
మూసిన ముత్యమై ముద మందు దొంగ''

## II 2. ఎన్నన్న :-

తాళ్ళపాక అన్నమయ్య తరువాత, తాళ్ళపాక చిన్నన్న 'పరమయోగి విలాసం' లో వున్న దశావతార వర్ణనా సందర్భాన్ని పరిశీలించాలి.

శేషశాయి పవ్వళించిన కారణాన్ని అడుగుతూ, దాన్నే ఒక సాకుగా, కవి ఉత్ప్రేక్షామహితంగా, భక్తి భావనాత్మకంగా దశావతార ప్రసక్తిని కల్పించాడు. ''ఎన్నో ఘనకార్యాలు చేసి అలసి సొలసినావా!'' అనే భావం వచ్చేట్లు దీన్ని కవి భావించాడు. కేవలం దశావతారాలకు సంబంధించిన విషయాలే కాక, విష్ణువు సాధించిన ఇతర మహాకార్యాలు కూడా ఇందులో ప్రసక్తాలైనాయి. విష్ణువు పవ్వళించేదానికి, ఇలాంటి మనోహరాలు నాన్యతో దర్శనీయాలు ఆయన కారణాల కల్పన, మహాభక్తుడైన చిన్నన్నవంటి వానికే తోచుతుందేమో అసలు తాళ్ళపాక కవులు భావాలు, పోకడలే వేరు! చిన్నన్న వర్ణన ఉదాహరణీయం.

''ఘనతరంబైన చక్రముకేల బూని
చెనటి రక్కసుల ద్రుంచిన బడలికయొ!
జలరాశి జొచ్చి రాక్షసుల గీటణచి
చెలగి వేదములు దెచ్చిన బడలికయొ? మత్స్య.

''క్షీర సింధువు మధించి యుగ్రంగకుండ
జేరి మందరము మోచిన బడలికయొ? - కూర్మ.
ముఖదంతకోరకమున జగత్త్రయము
నిఖిల భారంబు నానిన బడిలికయొ? - వరాహ.
మైకొన్న యుక్కు కంబము గొనగొళ్ళ
జేకొని ప్రక్కలించిన బడలికయొ ? - నారసింహ.
జగము లీరెడును చక్కని మడుగు
చిగురుటాకున గొలిచిన బడలికయొ? - వామన.
గండ గొడ్డట రాజ కంఠనాళములు
చెండి చెండాడి వైచిన బడలికయొ? - పరుశురామ.
దండకా వనమున దనుజ వర్గంబు
జెండివైచుచు జరిపించిన బడలికయొ? - శ్రీరామ.
కౌరవాధిపునితో గనలి తత్పురము
సీరాగ్రమున బెకల్చిన బడలికయొ? - బలరామ.
యలవి మీరంగ గోపాంగనామణుల
చెలువంపు రతుల దేల్చిన బడలికయొ - శ్రీకృష్ణ
మేలిమి తురగంబు మీదట నెక్కి
లీల వయ్యాళి దోలిన బడలికయొ? - శ్రీకృష్ణ
మేలిమి తురగంబు మీదట నెక్కి
లీల వయ్యాళి దోచిన బడలికయొ? కల్కి
నాయెడ నాతోడ నింతయు దెలియ
మాయన్న యెఱిగింపుమా''-

సర్వాంతరాత్మకుడు, పరమాత్మ, పరమపురుషుడు అయిన ఆ శ్రీ మహావిష్ణువుకు బడలిక ఏమిటి? ఆయన అనంతుడు, స్థితికరుడు కాని, భక్తుడి దృష్టిలోక దృష్టి కన్నా భిన్నంగా వుంటుంది. భక్తుడికి, భగవంతుడు తనతోపాటే, అని అనుకొని తాదాత్మ్యం చెందుతాడు. ఈ తాదాత్మ్యస్థితే, భగవంతుడూ తనలాగే, అని భక్తుణ్ణి భావింపచేస్తుంది. అదే ఇక్కడ జరిగింది. అందుకే, లోకరీత్యా కార్యభార నిర్వహణ వల్ల కలిగిన బడలికను భక్తుడు చిన్నన్న 'శేషశాయి' పవ్వళింపుకు, కారణంగా ఊహించాడు.

ఇందులో మత్స్య, కూర్మ, వరాహ, నారసింహ, వామన, భృగురామ, రామ, బలరామ, కృష్ణ, కల్కి అవతారాలేగాని, బుద్ధ అవతారం ప్రసక్తికి రాలేదు.

వామనావతార వర్ణనలోని, ''అడుగుచిగురుటాకున గొలిచిన'' ప్రయోగ సౌకుమార్యం, భావనా సౌందర్యం, 'చిన్నన్న ద్విపద కెరుగును' - అన్న నానుడికి నిదర్శనం. అడుగు చిగురుటాకు' లోని నవ్యత, రుచిరార్థస్ఫూర్తి ప్రత్యేకం. స్వామి వామనమూర్తి కదా! అందుకే అడుగులు చిగురాకుల్లాగా వున్నాయి. చిగురాకుల్లోని, కోమలతా, అరుణతాగుణాలు ఇందులో సంభావితం. రుచిరభావనా ప్రధానమైన ఇలాంటి కవిత అరుదే! ''మాయన్న''- ప్రయోగం ఆత్మీయతా ద్యోతకం భగవంతుడికీ, భక్తుడికీ వున్న సంబంధాన్నీ సూచిస్తుంది.

## II. *3.* ముగింపు :-

పై కీర్తనలోని పదాల పొందికా, సంక్షిప్తతా, భావనా రామణీయకం, పదకవితా పితామహుడైన అన్నమయ్యకే తగుతుంది. అన్నమయ్య తన ఆధ్యాత్మిక సంకీర్తనల్లో ఎన్నో సందర్భాల్లో దశావతార సంసూచన చేశాడు. ఆయన అచ్చంగా భక్తుడు, కవి, గాయకుడు, వెరసి తెలుగు వాగ్గేయకారుడు. తెలుగు వారి పున్నెపు పంట - అన్నమయ్య.

# అన్నమయ్య పదాల్లోని దృష్టాంతాలంకారాలు

డా॥ కేసర్ల వాణి M.A.;Ph.D;

అన్నమాచార్య ప్రాజెక్ట్,

తిరుమల తిరుపతి దేవస్థానములు.

హరి నందకాంశ సంభూతుడైన శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యులు ఆంధ్రప్రదేశ్ కడపజిల్లా రాజంపేట తాలూకా తాళ్ళపాకలో నారాయణసూరి, లక్కమాంబదంపతులకు జన్మించాడు. ఇతని కాలం క్రీ.శ. 1408-1503. తిరుమల వాసుడైన శ్రీవేంకటేశ్వరునిపై 32,000 పదాలను రచించి పల్లవి, చరణాలతో కూడిన పదకవితలకు ఆంధ్రవాఙ్మయంలో సుస్థిరస్థానం కల్పించి 'పదకవితాపితామహుడ'ని కీర్తిగడించాడు.

తెలుగువాఙ్మయచరిత్రలో క్రీ.శ. 15 శతాబ్ది అష్టాదశవర్ణనలకు, రసాలంకారాది విశేషాలకు, కవితాచమత్కృతులకు ఆటపట్టయిన ప్రబంధాలు వెలువడుతున్న కాలం. ఆ సమయంలో వైష్ణవ మత పునరుజ్జీవనం కోసం అన్నమయ్య పద ప్రక్రియను చేపట్టి అధ్యాత్మ, శృంగార సంకీర్తనలను రచించాడు.

ప్రస్తుత వ్యాసాంశం: 'అన్నమయ్య పదాల్లోని దృష్టాంతాలంకారాలు'. అలంకార సారము సౌందర్యం. సౌందర్యం కావ్య శిల్పమూలకం. వర్ణ్యవస్తువును హృద్యంగా చేయడానికి పాటించు శిల్పమే అకంకారం. అలంకారాలు ఉక్తివైచిత్రిమూలకాలు. ఉక్తివైచిత్రి పలురకాలు కనుకనే1 అలంకారాలు అనేకాలు. అలంకారాలు ఆయా లాక్షణికుల కాలం వరకు వెలువడిన కావ్యాల్లోని కల్పనా వైవిధ్యం, లాక్షణికుల సూక్ష్మపరిశీలనా దృష్టివల్ల అనేకం అయ్యాయి. భరతుని నాట్యశాస్త్రంలోని 4 అలంకారాలు క్రీ.శ. 12 శతాబ్దానికి 100 అలంకారాలుగా విస్తృతి చెందాయి. ఆనందవర్ధనుడు ధ్వన్యాలోకంలో .

అనంతాహి వాగ్వి కల్పాః

తత్ప్రకారా పరచా అలంకారాః

అలంకారణామ్ ఆనంత్యాత్

హృదయాహ్లాదాన్ని కలిగించే అర్థాలు ఎన్నివున్నాయో అన్ని, అలంకకారాలున్నాయని అర్థం.

సామాన్యంగా పద్యకావ్యాల్లో అలంకారాలకున్నంత విస్తృతి పదకవితల్లో అలంకారాలకున్నంత విస్తృతి పదకవితల్లో కన్పించదు. కాని పదకవితల్లో కూడా అనేకానేక శబ్దార్థాలంకారాలు వాడి ఉత్తమకావ్యలక్షణోపేత రచనలుగా తీర్చి దిద్దిన ఘనత అన్నమయ్యది. సామాన్య జనులకు భక్తి తత్త్వాన్ని, ప్రబోధించుటకు అలంకారాలకు మూల ధర్మమైన సాదృశ్యధర్మాన్ని సరళము, సుందరమైన రీతిలో ప్రయోగించితన ప్రత్యేకతను చాటుకున్నాడు.

అలంకారాల్లో దృష్టాంతాన్ని ప్రస్తావించిన లాక్షణికులు ఉద్భటుడు, దండి, రుద్రటుడు, భోజుడు, మమ్మటుడు, హేమచంద్రుడు, రుయ్యకుడు, విద్యానాధుడు మొదలైనవారు.

''దృష్టాః అంతః నిశ్చియఃయత్ర ఇతి దృష్టాంతః'' అని దృష్టాంతం యొక్క వ్యుత్పత్తి.

ఇష్టాబస్యార్థస్య విస్పష్ట ప్రతిబింబ దర్శనమ్
యధేవాది పదైఃశూన్యం బుధైఃదృష్టాంత ఉచ్యతే

ప్రస్తుతా ప్రస్తుత వస్తువులకు ఉపమావాచ్య సహాయం లేకుండ కేవలం సదృశధర్మం గల రెండు వాక్యముల సంఘటన వలన ఔదమ్యం గమ్యమైనచో అది దృష్టాంతం.

అన్నమయ్య పదాల్లోని దృష్టాంతాల్ని పరిశీలిస్తే అన్నమయ్యకుగల పాండిత్య ప్రకర్ష, ప్రకృతి పరిశీలనాసక్తి, లౌకిక విషయావగాహన మనల్ని ఆశ్చర్యచకితుల్ని చేస్తాయి. అధ్యాత్మశృంగారతత్త్వ ప్రధానమైన వీరిపదాల్లో మానవప్రవృత్తి, జంతుప్రవృత్తి, అచేతన ప్రవృత్తి, ప్రకృత్యాత్మక, లోకన్యాయాలకు సంబంధించిన దృష్టాంతాలు కన్పిస్తాయి.

మానవ ప్రవృత్తి : తల్లి – శిశు సంబంధం :

భక్తునికి – భగవంతునికి వున్న సంబంధం తల్లి – శిశువుల సంబంధం వంటిదని, ప్రేమపూరితమైనదని అన్నమయ్య అనేక కీర్తనల్లో వెల్లడించాడు.

తల్లి – గర్భస్థ శిశువు :

సొమ్ముగలవాండు తన సొమ్ము చెదనిచ్చునా
కమ్మిపులోని శిశువు కన్నతల్లి దన్నితేను
బెడగు లెంచక కని పెంచినంటా
మెడమీక శ్రీ వెంకటేశ నీ కుక్షిలో నేను
తడవి తప్పు సేసినా దయంగావవే

గర్భస్థ శిశువు తల్లిని తన్నినా తప్పులెంచక కని పెంచుతుంది. ఈ దృష్టాంతంలే అన్నమయ్య ఇలా అంటున్నాడు. జీవి ఎన్ని తప్పులు చేసినా భగవంతుడు తల్లిలా కనికరించాలని పేర్కొన్నాడు.

బాల్య శిశువు – తల్లి :

దేవ నే నీయాధీనము దిక్కు దెగునాకు నీవే
సేవ సేయకుండినా రక్షించ నీకు భారము
ఆడివచ్చిన బిడ్డని నపరాధించేసి తల్లి
వోడక యన్నము పెట్టకుండ వచ్చునా

ఆటలాడుకొని వచ్చిన బిడ్డను తల్లి దండించి అన్నం పెట్టకుండుట సమంజసం కాదు. సమయమెరుగక ఆడుకొని వచ్చిన బాలుడిని తల్లి మంచి మాటలతో బుద్ధిలు నేర్పి అన్నం పెట్టి ఆదరించాలి. అలాగే జీవి లౌకిక వ్యవహారాలవల్ల భగవంతుడిని సేవించకపోయినా జీవి భారం భగవంతుడిదే అని ఈ దృష్టంతం సారాంశం.

సహవాస పరిచయం :

ఇంత కంటేందగు బంధు లింక నున్నారా
మెంత సేసినా నీకు నెదురాడేనా
అనే సంకీర్తనలో
కోపగించ చంకబిడ్డ గోరి తల్లి దించితేను
పైపైనే వుడుంగాక పాసి పొయ్యినా
చదివించే అయగారు జంకించి చూచితేను
వొదిగి చదువుంగాక వోపనీనా
చెక్కు మీటిపాలు పెంచిన దాది పోయంగాను
గక్కన మింగుట గాక కాదనీనా

అను సహవాస పరిచయలైన శిశువు – దాది, గురువు – శిష్యుడు, రాజు – బంట్ల దృష్టాంతాలతో భగవంతుని, జీవిని అనాదరించినా భగవత్సాన్నిద్యాన్ని వీడదని అంటాడు అన్నమయ్య.

వైవాహిక దృష్టాంతం :

హరి దాసులైనవారు శ్రీ హరిని తప్ప అన్యులను శరణు వేడరు ఈ భావాన్నే అన్నమయ్య

మగడు గల సతులు మంచి ముత్తైదువలై
యెగువ నితర మార్గాలెరంగనట్లు అనే దృష్టాంతంలో సమన్వయిస్తూ
నగుతా లక్ష్మీపతి నమ్మిన ప్రసన్నులెల్ల

పగటుం గర్మము మాని బ్రదుకంగ వలదా అని

పేర్కొంటాడు.

జంతుప్రవృత్తి : విషయాసక్తత జీవులకు సర్వసహజం. అందునా పురుషులకు అతిసహజం. స్త్రీసాంగత్యం కోసమై అలమటించే పురుషులను ఉద్దేశించి అన్నమయ్య

అసలముంబొడగంటే నంద నున్న మిడుతలు
పనిలేకున్నా నందు బడుకుందీనా
పానింగి చెలులంగంటే పురుషుల చూపులెల్లా
ననిశము నందు మీంద నంటంబారకుందీనా
అని దృష్టాంతపూర్వకంగా స్పష్టం చేశాడు.

మనస్సును విచ్చలవిడిగా వదలకూడదు. జీవి సాధనతో మనస్సును నిగ్రహించి సత్ప్రవర్తకుడై భగవంతునిపై ధ్యాస నిలపాలి. అందులకు అన్నమయ్య అనేక దృష్టాంతాలతో ఇలా అంటున్నాడు.

బట్టబయలుందోలితేను – బందెమేముంబసురము
వట్టి మేపితేను తన పనులు సేయు,
ఇట్టి వదలి నేను – మెందైనాంనారు మనసు
కట్టక నేమస్తుండైతే – కైవసమై ముందును

పశువును బట్టబయలులో వదిలితే పైరు వేసి బందెలకు వెళ్తుంది. కట్టివేసి మేపితే యజమానికి అవసరమైన పనులు చేస్తుంది. అలాగే చిత్తాన్ని వదలిపెడితే ఎక్కడికైనా వెళ్తుంది. కాని నిగ్రహంతో, నియమంతో మెలిగితే మనస్సు స్వాధీనమవుతుంది. ఇలాంటిదే మరొక దృష్టాంతం.

చేవదలితే పెంచిన – చిలుకైనా మేడలెక్కు
రావించి గూంటంబెట్టితే – రామాయనును
భావించ కుండితే యిట్టె – పారు నెందైనా మనసు
శ్రీ వెంకటేశుంగొల్చితే – చేతంజిక్కి వుండును

## ప్రకృత్యాత్మక దృష్టాంతాలు :

ప్రకృతికి సమస్త జీవరాశుల పట్ల సమదృష్టి. సర్వసముడైన దేవదేవుని, తనగుణదోషము లెంచక రక్షింపుమని వేడుకొనుటకు అన్నమయ్య ప్రకృతిని దృష్టాంతాలుగా పేర్కొంటున్నాడు.

పూవులపైంగాసీం – బొరి ముండ్లపైంగాసీని
ఆవల వెన్నెల కేమి – హాని వచ్చినా
పావనుల నటుగాచి – పాపపుంజమైన నన్ను
గావంగా నీ కృపకును – గడమయ్యీనా
గోవుమీంద విసరీం – గుక్కమీంద విసరీని
పావనపు గాలికిని – పాపమంటేనా
దేవతల రక్షించి – దీనుండనైనా నాకు
దోవ చూపి రక్షించితే – దోసమయ్యీనా
కులజాని యింటనుండీ – కులహీనుని యింటనుండీ
యిలలో నెండకు నేమి – హీన మయ్యీనా
వలసి శ్రీ వేంకటాద్రి – వరములు యిచ్చి నాలో

నిలిచి వరములిచ్చి - నేండు గావవే

వెన్నెల పూలపై కాయుచున్నది. అలాగే ముళ్లపై కూడా కాయుచున్నది. ముండ్లపై ప్రసరించి నందువలన వెన్నెలకేమిహాని కలుగలేదు. అలాగే దేవా ! పుణ్యాత్ములను రక్షించిన నీవు పాపరాశినైన నన్ను కాపాడినంతనే నీ దయకు లోటుండదని అని భావం.

పావనమైన గాలి గోవుపై, కుక్కపై వీయుచున్నది. కాని గాలికి ఏ పాపమంటలేదు. అలాగే దేవతల రక్షిచిన నీవు దీనుడైన నన్ను రక్షించిన దోషముంటదు కదా !

ఎండ ఉత్తమకులస్థుని ఇంట, హీనకులమని ఇంట కాయుచున్నది. అందువల్ల ఎందుకు ఏ హీనత్వం కలుగలేదు. అలాగే శ్రీ వెంకటాద్రి నుండి భక్తులకు వరములిచ్చిన నీవు నాకు వరము లిచ్చి రక్షించవే !

## వృత్త్యాత్మక దృష్టాంతాలు :

అన్నమయ్య పదాల్లో వ్యవసాయం, కుమ్మరి, వర్తకం గొల్ల మె లుగా వివిధ వృత్తులకు సంబంధించిన దృష్టాంతాలు అనేకం కన్పిస్తాయి. మచ్చునకు కొన్ని.

## వ్యవసాయం :

మితిలేని విత్తులెన్ని మేదినిపైంజల్లినాను
తతితో విత్తినలే తగంబందును
అనే దృష్టాంతంతో
ధరణి నెందరెన్ని తపములు చేసినారు
హరి కృపగలవాండే నన్నిటాంబూజ్యాందు
అని వివరిస్తాడు.
కుమ్మర వృత్తి : కుమ్మరవాండు లేకే కుండ దాంబుట్టునా
నెమ్మి నీవు పుట్టించుక నేనే పుట్టితినా

సర్వప్రాణులు సృష్టికి కారకుడు భగవంతుడని ఈ దృష్టాంత భావం.

## గొల్లవృత్తి :

పనివడి గొల్లవాండు పచ్చిక పట్టునంబసుల
తనియంగ నిల్పినిల్పి తానే మేపినట్లు
అందరి రక్షించేదేవుండా దరించే జీవులను
పొందుగా మీ మే తిరిలో పొగడర లోకులు

## శృంగార సంకీర్తనల్లోని దృష్టాంతాలు :

''పుమాన్ విష్ణురితి ఖ్యాతః స్త్రీ ప్రాయమితరం జగత్'' అని వైష్ణవం. నాయికా-నాయక, సపత్నీ, సఖీ, అష్టవిధ, చతుర్విధ నాయికా భేదాలతో, దక్షిణ నాయకత్వాన్ని వెల్లడించే మధురభక్తి సంకీర్తనలు ఈ వాఙ్మయరాశిలో కోకొల్లలు.

## దక్షిణనాయకుని గూర్చి

పెక్కు వనితల మీంది ప్రియము గలవారికి
యెక్కడిది మోహము నీవేమీ చెప్పవే
వొక్కమాంటె సారెసారె నొట్టుకొని చలిగొంటే
మొక్కలానంబంచదార మొగచాటు గాదా

పంచదార ఇష్టమని (ఎక్కువగా) తరుచూ తింటే ఎలా వెగటు కలుగుతుందో అలాగే మంది స్త్రీలతోడ వెగటు కలిగిస్తుందని దృష్టాంత

సారాంశం.

శ్రీవేంకటేశ్వరుని అనురాగాన్ని, అనుగ్రహాన్ని పొందాలని నాయిక తపన. కాని నాయిక మనసెరిగి నాయకుడు అనుగ్రహంచేతేకాని అనుచితంగా నాయకుని వెంటపడకూడదు. అది సమంజసము కాదు. ఫలితం వుండదు. ఈ విషయాన్ని అన్నమయ్య

*మనసు నచ్చితే నీవే మన్నించేవుగాక మమ్ము*
*వినలేక కొసరంగా నేమి వచ్చిని*
*అనే నాయిక భావాన్ని*
*వనముల తీగెలు వసంతకాలము నాండు*
*ఘనమై పూచిన పాటే కాచీంగాక*
*అనుదృష్టాంతో సమన్వయించాడు.*
*నాయిక గుణవతి, అనుకూలవతిగా వుండాలి. ఈ విషయాన్ని అన్నమయ్య దృష్టాంతపూర్వకంగా*
*చిత్తానంబెట్టుకోవయ్యా సేసిన నా విన్నపము*
*సత్తుగ నన్నెలితెవి జాణవు నీ కాదువు*
*యెంతంత చక్కందనాన నెక్కనుగా మెరసిన*
*కాంత గుణవంతురాలు గావలెను*
*వంతుకుంజూచితే నువ్వువడిందెల్లనై యుండితే*
*సంతతము కప్పురము సాటి వచ్చినా*
*నిగిది మగువ యెంత నేరువరి మైనాను*
*మగని మగువ యెంత నేరువరి మైనాను*
*మగని కిచ్చకురాలై మనవలెను*
*పొగరు గలుగు తుమ్మి పువ్వులెన్ని ముడిచినా*
*తగిన జాజులవలె తావి యంటీనా*

అని పేర్కొన్నారు.

## లోకన్యాయాలు :

సాంఘిక జీవనానికి సంబంధించిన కొన్ని లోకన్యాయాలను దృష్టాంతాలుగా తీసుకొని అన్నమయ్య నిత్యసత్యాలను వివరించాడు.

ఉదా : 1. విత్తొకటి వెట్టంగాను వేరొకటి మొలచీనా

*హత్తిదేహగుణములు ఆతుదుకయ్యినా*
*2. గోనేలె కొత్తలు కోడె తెప్పటివి*
*నానిన లోహము నయమయ్యీనా*
*3. పొసంగ దేవుండిచ్చినా పూజారి వరమీండు*
*విసిగినే విడిచినా విదువరు లోకులు*
*4. మేలిక గల బంటుకు యేవిచారము లేదు*
*వోలి మగంతు గలాలికి వొప్పమి లేదు*
*5. చెరువు ముయ్య మూకుడడిగేటి మూఢులు గలరుగా*
*6. యితరై మెక్కిన వారికేనుగ గుజ్జన్నమాట*
*7. పున్నమచంద్రు వెన్నెల భూమి కెల్లాం గాదా*

# విశాఖపట్నం మురికివాడల అభివృద్ధి పథకము

ఓ.డి.ఎ. బ్రిటిషు ప్రభుత్వము వారి ఆర్థిక సహాయముతో

నగరపాలక సంస్థ, విశాఖపట్నం

## ప్రజాసేవలో పునరంకితం - నగరాభివృద్ధే దేశాభివృద్ధి

నగరపాలక సంస్థ పరిధిలోని 198 మురికివాడలు మరియు చినగదిలి

ప్రాంత పునరావాస ప్రాంతీయులందరికి సమీకృత అభివృద్ధి పథకము

# గుర్తించిన మురికివాడల వాసులందరికొరకు

| విద్యాకార్యక్రమాలు | ఆరోగ్య కార్యక్రమాలు | ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలు | సమాజాభివృద్ధి కార్యక్రమాలు |
|---|---|---|---|
| బాల్వాడీ కేంద్రాలు<br>వయోజన విద్యా కేంద్రాలు<br>అనియత విద్యాకేంద్రాలు<br>గ్రంధాలయాలు<br>సమాజ టి.వి. సెట్లు | ఆరోగ్యకేంద్రాలు<br>ప్రసూతి సేవా కార్యక్రమాలు<br>కుటుంబ సంక్షేమం<br>వ్యాధి నిరోధక టీకాలు<br>వికలాంగ బలల పునరావాసం<br>ఆరోగ్య విద్యా ప్రచారం | కుట్టు శిక్షణా కేంద్రాలు<br>వృత్తి విద్యల్లో శిక్షణ<br>నెహ్రూ రోజ్‌గార్ యోజన<br>పొదుపు మరియు<br>పరపతి సేవా కార్యక్రమాలు | నాయకత్వ శిక్షణ<br>విజ్ఞాన యాత్రలు<br>యాజమాన్యంలో<br>భాగస్వామ్యం |

## పౌర సదుపాయాలు

రోడ్లు
కాలువలు
వీధి దీపాలు
నీటి కొళాయిలు
గొట్టపు బావులు
మరుగుదొడ్లు
సమాజ భవనాలు
వ్యాపార సదుపాయాలు

జి. క్రిష్ణయ్య
ప్రాజెక్టు డైరెక్టరు

ఎం. ప్రసాదరావు, ఐ.ఎ.ఎస్
కమీషనరు
నగరపాలక సంస్థ, విశాఖపట్నం

With Best Compliments From

AUTOMOTIVE MANUFACTURERS LTD

Maddilapalem
Visakhapatnam

# HINDUSTAN SHIPYARD LIMITED

(A Govt. of India Undertaking)

Visakhapatnam - 530 005

**Striving For Global Presence As Shipbuilders and Ship repairs par excellence**


| | | | | | |
|---|---|---|---|---|---|
| Gram | : | Shipyard | Fax | : | 0891 - 577502 |
| Telex | : | 0495 - 224/227 | Tel. | : | 0891 - 577437<br>577404 |

# DREDGING CORPORATION OF INDIA LIMITED

(A Govt.. of India Undertaking)

Visakhapatnam

*Premier Dredging Company Offering Following Services :*

- Capital Dredging
- Maintenance Dredging
- Land Reclamation
- Shore Nourishment
- Desiltation
- Hydrographic Survey
- Dredging Consultancy
- Ocean Towage.



*Regd. Office*
212, Kanishka Shopping Plaza,
19, Ashoka Road,
New Delhi - 110 001.
Telephone No : 3711379

*Corporate Office*
'Dredge House'
Port Area,
Visakhapatnam - 530 035

| | | |
|---|---|---|
| **Telephone No** | : | **64866 - 20 lines** |
| **Telex** | : | **0495-234/398 DCI IN** |
| **GRAMS** | : | **DREDGINDIA** |
| **Fax** | : | **560581** |
| | | **565920** |


*Dredging For Development*

# Vuda in Building the City of Destiny



The Visakhapatnam Urban Development Authority has prepared and obtained the sanction of Master Plan for Visakhapatnam Metro Politan Region for planned and orderly development. Within the frame work of Master Plan Vuda has prepared the Zonal development plans for all the Municipal Towns in VMR viz., Visakhapatnam City, Gajuwaka, Anakapalli, Bheemunipatnam and Vizianagaram.

VUDA has taken up various developmental projects and so far invested Rs. 110.00 Crores on the Projects.

| | |
|---|---|
| ★ Housing Schemes | 40 Nos., 10,345 units : Cost Rs. 60.54 crores |
| ★ Sites & Services | 33 Nos., 9,834 plots : Cost Rs. 28.75 crores |
| ★ Development of Commercial | 32 Nos., 615 shops<br>Cost Rs. 4.50 crores<br>(Office accommodation 1.59 lakhs sft) |


★★Vuda has also taken up Non-remunerative Schemes for the benefit of the public in general. An expenditure of about Rs. 18 Crores has been incurred by Vuda.

★ Parks development : 7 Nos., : Cost Rs. 2.88 crores (Spl. features : Scating Rink, Swimming poll, childrens' play pen, Fountain Plaza, Visakha Kala Vedika etc.,

★ Recreational, Sports & Cultural dev. schemes : 10 Projects with an expenditure of Rs. : 4.55 crores (including Children theater at Gurajada Kalakshetram)

★ Transportation : 50 Nos. - 111.52 kms. : Cost Rs. 5.94 crores Schemes.

**K.V. SATYANARAYANA** I.A.S.
Vice - Chairman - VUDA
Visakhapatnam - 530 003



**5.** ''అన్నమయ్య సామాజిక స్పృహ ''
విదేశీయులతో చర్చ




**6. 581** అన్నమయ్య జయంతి సందర్భంగా
శ్రీ బాలమురళీకృష్ణగారి సన్మాన మహోత్సవం.



**7.** శ్రీమతి. వాణీజయరాం
అన్నమయ్య భక్తిలహరి




**8.** అన్నమయ్య నృత్యాభినయంలో
వర్థమాన కళాకారులు అనురాధ, రాధిక



**9.** శ్రీమతి రమాదేవి, శ్రీశ్రీనివాస్
అన్నమయ్య కీర్తన ప్రచారయజ్ఞంలో



**10.** శ్రీమతి శోభారాజుచే
అన్నమాచార్య సంకీర్తనలు



**1.** అన్నమాచార్య విగ్రహప్రతిష్ఠాపన
శ్రీ పి.వి.ఆర్.కె.ప్రసాద్, శ్రీగోపాలకృష్ణారెడ్డి, శ్రీ పార్వతికుమార్.



**2.** డా. పద్మాసుబ్రహ్మణ్యం.
అన్నమయ్య అభినయం.




**3.** అన్నమయ్య శ్రీనివాస కళ్యాణం
అకాడమి శిష్యులచే



**4.** శ్రీ బాలకృష్ణ ప్రసాద్
అన్నమయ్యగానలహరి

# ISO FINALLY CATCHES UP WITH US.



**RASHTRIYA ISPAT NIGAM LIMITED (VISAKHAPATNAM STEEL PLANT)** has been awarded the ISO 9002 for its Wire Rod Mill. The most sophisticated of its kind in Asia, the Wire Rod Mill is designed to roll plain round bars (5.5mm to 12.7mm) and ribbed reinforcing bars (6mm to 12mm) using the state-of-the-art STELMOR and TEMPCORE process technology

VIZAG STEEL

SETTING STANDARDS IN LEADERSHIP.